

ఆంధ్రస వారపత్రిక
మన విదుషీశ్రీ కాం
23-3-60
25 న.పై.
ANDHRA SACHITRAVARA PATIKA



ఏడుకొండలవాడి గుడిగోపురం

—ఫోటో: పి. యస్. గోపాల్, మద్రాసు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 28

23-3-60
బుధవారం

వికారి ఫాల్గుణ బహుళ ఏకాదశి

★

విడిప్రతి వెల 25 న. పై.

సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం:

శ్రీ సారథి స్టూడియోస్ వారి
"కులదైవం" లో
అంజలీదేవి

ఉత్తరాలు

ఎలా అభినందించాలి?

'మీ పత్రిక బాగుంది! బాగుంది! బాగుంది!' అని యిన్నిమార్లు పాఠకలోకం చెవిలో యిల్లుకట్టుకొని పోరుతుంటే వినరేమండీ! చిన్నలకు బాలసాహితి, పెద్దలకు భక్తి ప్రధానమైన హరివంశము, వనయువతీ యువకులకు చక్కటి రసాత్మకమైన కథలు, యింకేగాక తెలుగు వెలుగులు, రాజధాని కబుర్లు, స్వాతిల్లి లేఖ, వనితాలోకం వ్యాసాలు, ఎప్పుడూ యింతే, సరళ సలహా, కథ కాని కథ, పెండలకు తిరికలు, మెదడుకు మేతనిచ్చే పదకట్టు, కార్టూనుపోటీ, వ్యాసరచన పోటీ ఇన్ని అంశములను ఏర్పాటుచేసి, ప్రతివారం సాంఘికంగా, రాజకీయంగా, నైతికంగా, వినోదకంగా పాఠకులకు ఆనంద భరితుల చేసి వారి ఆనందాన్ని ఉత్తరాలద్వారా వ్యక్తపరచుటకు వీలు కల్పించిన మిమ్మల్ని ఎలా అభినందించాలి?

ఎద్దనపూడి సామ్రాజ్యలక్ష్మి,
తళ్ళపట్టు.

* * *

మీ పత్రిక గత రెండు వారాలనుంచి తగులడి పోతోంది. ముఖ్యముగా రాజకీయాల్ని, సినిమాల్ని, వనితాలోక వ్యాసాల్ని త్యజించి ఎక్కువ కథలు, ఎక్కువ కార్టూనులు ప్రకటిస్తే ఎంతో బాగుంటుందని నా సలహా!

అన్నట్టు మఱచిపోయాను. శ్రీ యస్. ప్రవీణ్ గారి కబుర్లు చాలా బాగుంటున్నాయి. ఆ కబుర్ల రచయితకు, ప్రకటిస్తున్న మీ కార్యాలయానికి నా హృదయపూర్వకాభినందనములు—

మిస్టర్ ఎక్స్ (?)

* * *


మీ (మా) ఆంధ్రపత్రిక దినదినాభివృద్ధి పొందుతూ ఎంతో ఆకర్షణీయంగా తయారవుతోంది. ఈ మధ్య ప్రశ్నావళి సరళ సలహాలు, కథ కాని కథలు ప్రచురించడంతో మరీమరీ బాగుండి పోతోంది. మీరు పోయిన సారి ప్రచురించిన "అల్లరి పిల్లలు కూడా కాదా?" అన్నదానికి నేను ఎంతో ముచ్చటపడ్డాను.

నిజం చెప్పొద్దూ! నాకే దాని ఫలితాలను చూడాలని పించి నేను రహస్యంగా గదిలో కూచుని నా చిన్నతనంలో చేసిన పనులు జ్ఞప్తికి తెచ్చుకుని జవాబులు వ్రాస్తే నేను అల్లరిపిల్లననే ఋజువయింది. అది వాస్తవమే.

వి. యిందిరాదేవి,
విజయవాడ-3.

* * *

నా అభిమాన ఆంధ్ర సచిత్ర వారపత్రికను— శనివారం, స్కూలు వదలిన (53-వ పేజీ చూడండి)



రాజధాని కబుర్లు

ప్రవీణ్

వెళ్ళిపోతున్న పాసెంజర్ బండి

వెళ్ళిపోతున్న పాసెంజర్ బండి

ఉత్తరభారతంలో రైళ్లు బొగ్గుకి మొహం వాచిపోతున్నాయని హఠాత్తుగా వార్త వచ్చింది ఇవాళ. ఇవాళ అంటే మీరు ఇది చదివేనరికి 'క్రిందటివారం' ఆంధ్రదేశంలో ఇంకా రైళ్ళు బొగ్గుకి మొహం వాచిపోటంలేదు. ప్రయాణీకులే రైళ్ళకోసం మొహం వాచిపోతున్నారు.

సాధారణంగా రైలువాళ్ళదగ్గర పది పన్నెండు రోజులకు సరిపడ్డ బొగ్గు ఉంటుందట. ఇప్పుడు ఒకటి రెండు రోజులకు సరిపడే బొగ్గుమాత్రమే ఉందట. పరిస్థితి వెంటనే బాగుపడకపోతే, కొన్ని పాసింజరు బండ్లు, కొన్ని గూడ్సుబండ్లు ఆపివేయవలసి వస్తుందని రైల్వే రవాణాసంస్థ బొగ్గు అదుపుదారుగారికీ, ఉక్కు—ఖనిజాలు—ఇంధనాలు మంత్రివర్గంవారికీ తంతులు పంపించిందట.

సాధారణంగా ఒకవారంలో వచ్చిన టెలిగ్రాములన్నీ కట్టకట్టి, పోస్టుల బండిలో పడేసి పంపడం తంతి తపాలాశాఖ అలవాటని తెలిసినవారంటారు. టెలిగ్రాము చేరితేగాని బొగ్గురాదు; బొగ్గు లేకపోతే బండి నడవదు; బండి నడిస్తేగాని టెలిగ్రామ్ పోదుగనుక, బొగ్గురాదు గనుక, బండిపోదు గనుక.....

ఈ పైరెండు పేరాల్లోనూ రాసిందంతా నిజం అతిశయోక్తి కొన్నందేకాంగా. మీరేగనక నమ్మరు కాని మీరు నమ్మగలిగిన, నేను మీచే నమ్మింపచేయగలిగిన, విషయం ఒకటి. అది రైల్వే రవాణాసంస్థ ప్రత్యేకంగా తయారుచేయించిన మూడు బుట్టల సంగతి. ఇందులో ఒకటి ఢిల్లీలో, రెండోది బొంబాయిలో, మూడోది మదరాసులో ఉంటాయి. రైల్వేలకు సంబంధించినంతవరకు ఆంధ్రుల అవసరాలను గురించి ఏ మహజర్లు పంపినా ఈ బుట్టలకు దాఖలా ఔతాయి.

ఆంధ్రకు రైల్వే జోన్ ప్రత్యేకంగా ఉండాలని ఒక ప్రతిపాదన. 'అది ఆ బుట్లో పడేయండి' అన్నారు ప్రపంచంలో బ్రతకడం నేర్చిన శ్రీ జగజీవన్‌రామ్. శ్రీకాకుళం జిల్లావారు హైదరాబాదు చేరాలంటే రెండు రైళ్ళుమారాలి, మూడుగ్గడు కావాలి. ఈ విషయం చెబితే 'గడ్డు కానకుండా ఉంటే సరి' అంటారు రాష్ట్రమంత్రులు!

కాకినాడ-కోటిపల్లి రైలుమార్గం ఎత్తేసి ఇరవై రెండు సంవత్సరాలైంది. రాజమండ్రి నుంచి వాలేరుకుపోయే రైలుమార్గం కాకినాడ వంటేటట్టు చేయాలనే ప్రతిపాదన వచ్చిన తర్వాత దశాబ్దాలు గడిచాయి. అర్థదశాబ్దం ముక్కోటి బెజవాడ-బందరు రైలుమార్గం బ్రాడుగేజిగా మార్చాలనే సూచనవచ్చి. గూడూరు-కాటేపేట రైలు వేసే ధోరణే కనపడదు. గుంటూరు, విశాఖపట్నం-మెయిన్ లైన్‌కి ఇంకా నోచుకోలేదు. కరీంనగర్, నల్గొండ, సంగారెడ్డి పిటివాసే రైలు చూడదు. ఆశావాదులు ఆంధ్రులు ఎన్నో ప్రతిపాదనలు చేస్తారు; ఇవన్నీ రవాణా సంస్థ ప్రత్యేకం తయారుచేయించిన బుట్టల్లో దాఖలా ఔతాయి.

మదరాసుకి దక్షిణంగా రైళ్ళకొని-రైళ్లలో ప్రయాణీకులుంటారు. మదరాసుకి ఈ తరాన ప్రయాణీకులకు కొరతలేదు. రైళ్ళకుగాని బెజవాడకి నచ్చునంగా పాసెంజరు బండ్లు కనబడితే పలకరిస్తారని అనలిస్తూ రోజులు నిరుచుకు నీ బడేలు. సిగ్నల్స్ గరిచిడినుంచి మాంగనీస్ తీసుకెళ్ళడానికి వేగన్లు లేక, గనులు మూతపడతాయి. తాడేపల్లిగూడెం నుంచి బియ్యం, హైదరాబాదు నుంచి కలకండ కొనిపోడానికి వేగన్ల కొరతలేదు.

ప్రశ్నించడానికి మన ప్రభుత్వానికి ఓపిక లేదు; మనగోడు వినడానికి కేంద్రానికి తీరిక లేదు. ప్రస్తుతం ఎవరూ ఏదీ చేసేది లేదు.

పూరీ 'లాస్ట్' పాసెంజర్

ఈ మార్చి 31వ తేదీ రాత్రి విహారంగా పరుగెడుతుంది జగన్నాథుడి సాన్నిధ్యానికి హైదరాబాదు నుంచి ఒక రైలు. అది ఒక లంకణాల బండి; మరి యిక తిరిగి రాదు. దానికి ప్రతిగా మదరాసునుండి మరో బండి ఆవిరి ఊపిరి విడుస్తూ ఏప్రిల్ 2న హైదరాబాదు వస్తుంది.

రైళ్ళలోకంలో రాజకీయాలలో ఎక్కువ అనుభవమున్న రైల్వే అధికారులు ఏప్రిల్ ఒకటినుంచి మదరాసు హైదరాబాదు నగరాల మధ్య ఎక్స్‌ప్రెస్ బండి ఒకటి పరుగెడుతుంది—అన్నారు. పాత పద్ధతి రైల్వే సిగ్నల్‌లా తలవంచి కృతజ్ఞతలు చెప్పుకున్నాం; అపోహనం వలికాం. ఇప్పుడు తెలిసింది. హైదరాబాదు పూరీ ఫాస్ట్ [=లంఖణాల] పాసెంజరును పాతమార్చి, మదరాసు హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌ను చేస్తున్నారట!

ఈ వారం రాష్ట్ర శాసనసభలో శ్రీమతి తోడగం అమృతన్నరాజా (కాం) ఈ ప్రశ్న తెచ్చి, పూరీ పాసెంజరుని తీసేస్తే, ప్రజలకు జరిగే అన్యాయాలు తెలిపారు. తాము రైల్వే వినియోగదారుల సలహా సంఘంలో సభ్యురాలే అయినా, సభ్యురాలొక్కర్తే మాత్రం ఉండడంవల్ల, తమ అభిప్రాయాలను వినిపించలేకుండా పోతూంవస్తున్నారు. శాసనసభలో చేయబడిన ఈ ప్రకటన చాలా ప్రాధాన్యపూర్వకమైన ప్రకటన. రైల్వే అధికారులు ఇది ఆంధ్రులకు సంబంధించిన విషయం అన్నది ఒకసారి గుర్తించి, శ్రద్ధ తీసుకోవాలి.

శాసనసభ్యులు పలువురు పూరీ పాసెంజరు రద్దు విషయంలో ఒక మహజరు పెట్టుకున్నారని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వెల్లడించారు. అది కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వెడుతుందని సభాపతి శ్రీ కాశీశ్వరరావు తెలిపారు. మదరాసు దక్షిణ రైల్వే కేంద్ర కార్యాలయంలో కూచొని నిర్ణయాలు తీసుకొనే గుమాస్తాగారు—ఈ మహజరుపై ఏం తీసుకుంటారో చూడాలి.

'హిందాంగ్లంగ తెలుగు తారడు!'

పట్టురాల గొట్టించుకోవాలనే కోరిక

★ రాజధాని కబుర్లు ★

ఉన్నవాడే. మగవాడి దగ్గరకో ఆడుదాని దగ్గరకో వెళ్ళి 'నువ్వు మగాడివో, ఆడదానివో, కాని నీకో నమస్కారం" అనగల్గు కాని పళ్ళురాలగొట్టేది అరడజను సంవత్సరాల వయస్సు గల జీవం జనప్పుడు- అదీ సరదాయే!

జెరోమ్ కె జెరోమ్ అతడు (త్రిమన్) బోట్లో ఓసారి గోల పెట్టాడు: మిత్రుల ఇంటికి వెళ్ళినప్పుడు, పిల్లల్ని ఎత్తుకున్నప్పుడు వేషాన్ని బట్టి మగపిల్లాడో ఆడపిల్లో తెలిసేది కాదట. 'హి' అనడానికి వీలేక 'షి' అనడానికి వీల్లేక 'ఇట్' అనేవాడట. ముద్దు ముద్దుగా ముద్దుముద్దుగా 'చుక్-చిక్-చుప్' వంటి శబ్దాలు చేసేవాడట ఈ ప్రాంత విశ్వవ్యాపం. మా వాళ్ళు 'బుజ్జి బుజ్జిగాడు', 'బుజ్జాయ్' అనో, 'కొడుకా' 'శ్రీవారు' అనో తప్పించుకుంటారు.

ఈ కాలంలో పెద్దవాళ్ళని కూడా వీళ్ళు స్త్రీలు, వీళ్లు పురుషులు అని వేషాన్ని బట్టి గుర్తించడం కష్టం అయిపోతూంది. మగవాళ్ళు బొమ్మల జాకెట్లు వేసుకుంటూంటే ఆడవాళ్ళు పేంట్లు, షర్టులు వేసుకుంటున్నారు, కొంతకాలానికి మగవాళ్ళంతా ఈ వేషాలు, ఆడవాళ్ళంతా ఆ వేషాలు వేసుకోవడం ప్రారంభించవచ్చు. అప్పటివారు కొందర్ని చూసి, 'వీరు వీరవా? లేక కొంత తీసివారా?' అని బాధపడక తప్పదు.

ఇదంతా ఎందుకంటే— ఈమధ్య ఒక బాలిక కనిపించాడు. వయస్సు ఓ అరడజను సంవత్సరాలు-ఓ అరడజన్ అటూ ఇటూగా! శ్రీ సారథీ స్టూడియోలో చేతో ఒక కర్ర పట్టుకు ఎళ్ళు రాలకొట్టడానికి జడతోంది. పరిచయం చేయబడారు 'అబ్బాయో' 'అమ్మాయో' ఏదో ఒకటీ, నీకో నమస్కారం' అన్నాను. పదహారుపళ్ళు చూపించి పకపకా నవ్వింది.

పేరు డెయిజీ ఈరానీ-ట! ఆమె వయస్సులో సంవత్సరాలకంటే, నటించిన చిత్రాలు ఎక్కువట! ప్రస్తుతం శ్రీ సారథి వారి 'ఏక్-హీ-రాస్తా' తెలుగు చిత్రంలో నటిస్తున్నది (-న్నాడు!) ఇంగ్లీషులిపిలో రాసిన తెలుగు గడగడా చదివేస్తుందిట (-న్నాడట!)

శ్రీ సారథివారి 'మలదినం' శ్రీవ్యాఖ్య చూపించారీమధ్య పాత్రికేయులకి. ఆ సమయంలో స్టూడియోలో 'ఏక్-హీ-రాస్తా' చిత్రం షూటింగు జరుగుతుంది. వేషధారులు సాధి, బాలన్య కనబడి, చేతులు ముడిచాగా పాత్రికేయులతో కలిసి అంతా ఫోటో దిగారు. ఫోటోలో ఉండే ఫోటోలు ఎలా వచ్చాయో శ్రీ తాపీ చాణక్య డైరక్టు చేశారు.

అనర్థలేఖావళి :

స్వామి అనర్థానందస్వామి ఇలా వ్రాస్తున్నారు

"మొన్నటివారం ఒకపరి అబీగుడాపునుంచి బషీర్‌బాగ్ కూడలివైపు పోవు బాటపై కాలినడక పోవుట తటస్థించినది. సమయము తొమ్మిదిన్నర గంటలు మించినది. రాత్రి పూట నిశాగత ప్రాణులు కాంతలు విడిచివారో నిజాం కళాశాల ప్రాంతమున బాటపై నెమ్మ పక్కనొక రిక్షా నిలిచియున్నది. రిక్షాయందొక వనాధిని కూరుచొని యున్నది. అతనింగితో బాటసారులకు వినబడు ధోరణిలో రిక్షాను సంభాషించుచున్నాడు."


"మేము సన్యాసులము గదా? మాది ప్రవరాఖ్య సంతతి. మాకు స్త్రీపురుష భేదము లేదు. వినుడు-పరస్త్రీ జోలికేని మేము కన్నెత్తిగాని, కన్నెత్తక గాని చూడలేదు కాని- ఇలలు బోడులైన తలపులు బోడులా? రిక్షా కూడిక్యా సృష్టి నాకర్షించినది. కర్ణములు అదుపుదప్ప రిక్షానుండి వచ్చు సంభాషణము నాలకింప సమగట్టనవి సన్యాసుల నాకర్షించుటచే రిక్షాగత ప్రాణి మాటలవలన తెలియవచ్చినది"

"భగవన్మైదానము ప్రక్కనుండి వచ్చు బాట, ఈ బాటతో చేరు కూడలిలో గల పెనువృక్షము క్రిందగల వేదికపై పడతులు పురుషులు కూరుచుండుటయు, రిక్షాలలో కలహాలు లగడించుటయు సాధారణమట- మా శిష్యులు వివరించిరి. ఇదియేమి యన్యాయము? నగరమున నిటువంటి దురాచారములు గలవని రక్షకభటాధికారులు గమనింపలేదా? గమనించియు, బహుజన లాభకారణముని యూరకుండిరా?"

నల్లకుంట నగరంలో స్నానం చేసి, నల్లకట్టాడం పైన తపస్సు చేసి కొనే స్వామీ అనర్థానందస్వామి, నగరంలో అంతంలేని, అర్థంకాని విషయాలను గురించి రాసే లేఖల్లో ఇది మాడోగా స్వామీజీకంటె కాదు, చెవుల—పడినది ఒక ఉదాహరణ మాత్రమే! రాత్రి తొమ్మిదిన్నర తర్వాత తిరిగే సన్నాసుల చాలమంది చూస్తూంటారిటువంటి విషయాలు. 'బహుశః పోలీసు వారు గ్రహించుకోడానికి చట్టం అడ్డువస్తుందేమో!

నృసింహాజన్మస్థానం చెప్పిన కథ :

"ప్రవీణ్ గారు చోటు చాలదంటున్నారు. ఎలా అంటారో చూస్తాను ఈ కథ విను



మస్కా కొట్టిన తస్కరుడు

ఈ వారం" అని ఉరిమింది ఉగ్రనరసింహామూర్తిలా నృ. జ. స్థా. శ్రీకృష్ణ జన్మస్థానం ఏమనాలో తెలియక, కటకట లాడిపోయింది నృ జ స్థా చెప్పడం ప్రారంభించింది:

"ఎడేళ్ళ క్రితంనుంచి పని చేస్తున్నాడు గుమాస్తాగా ఓ సుబ్బయ్య కర్నూలు యొగుర వెంకటపేట అండ్ సన్స్ వారి షాపులో. కరిగించిన బంగారం తీసుకెళ్ళి అమ్ముకురావడం, వెండి బంగారం అని కొనుక్కురావడం అతనికి అలవాటే. ఫిబ్రవరి 2న కర్నూలులో 65 తులాల బరువైన రెండు బంగారపు డీలు, రెండు వేల నూడునందల రూపాయల నగలు తీసుకొని హైదరాబాదు బయలుదేరాడు సుబ్బయ్య. బంగారం అమ్మేస్తే రు 8 600 వస్తుంది. ఈ రు 10 800 లతో వెండి కొనుక్కురమ్మని పంపాడు యజమాని.

"తెల్లారేసరికి సికిందరాబాదులో దిగాడు. అల్పాహారం హోటల్ ప్రక్కనుంచి నడిచేడు ముగ్గురు మనుష్యులు అతన్ని పలకరించారు. హఠాత్తుగా ఒక జేబురుమాలు ఒకటి మొహం మీద వేశారు అతను స్పృహతప్పి పడిపోయాడు, ఏడెనిమిది గంటల తర్వాత అతనికి స్పృహవచ్చి చూసేసరికి, నడుంచుట్టూ కట్టుకున్న డబ్బు సంచీ పోయింది. దుర్మార్గులు రేజర్ బ్లేడుతో కత్తిరించి పారేశారు ఆ సంచీని.

"ఆరోజు సదరు సుబ్బయ్య సికిందరాబాదు మార్కెట్ పోలీస్ స్టేషన్‌కి వచ్చి చెప్పిన కథ అది. కథే అది. అసిస్టెంటు కమీషనర్ శ్రీ జి. హనుమంత్ నాయుడు స్వయముగా వచ్చి విచారణ ప్రారంభించారు. బ్లేడుతో ఒకటి నిలువుగా ఒకటి అడ్డంగా

(65-వ పేజీ చూడండి)



న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

అలీఘర్ విశ్వవిద్యాలయం అవకతవకలు

ఢిల్లీలో వాసంత రథచక్రాల నడిచింది సవ్వడి వినిపిస్తోంది. ఇక్కడ శిశిర కాలం చాలా ముగ్ధకరంగా ఉంటుంది. పొగమంచు ఎంత కప్పుకొంటున్నా కాని మధ్యాహ్నం భానుని వాడి కిరణాలు సేదదీర్చును. ఈ ఏడు ఋతుకాలపు వర్షాలు తగినన్ని లేవు. అంటే న్యూఢిల్లీలో తోటలకు శీత భాగం లభించలేదన్నమాట. అందుకే ఇటీవల జరిగిన పుష్ప ప్రదర్శనం దర్శనీయంగా లేదు.

* * *

ఒక నాగరాలుగా మిసెస్ ఫల్బ్ అనే అమెరికన్ మహిళ ఇక్కడ ఉన్నారు. అంగం ఆభరణదోషం తెలిపినేటు ప్రారంభ ముఖతావుగా అంటారు. ముఖం చాలా అందంగా ఉండి మెడ ఖాళీగా ఉండటం సాధారణం కాదన్నారని మిసెస్ ఫుల్బ్రైట్ అది ధరించగా ఆమెకు తెలిపినేటు తగిన అందంగా ఉంది.

న్యూఢిల్లీకి అలంకారప్రాయమైన అశోక హోటల్లో అదీ జరిగింది. ఆమె గంగం పక్కన తగవుకొంటూ ఏర్పాటు చేసిన కెటు వాలా రోజులా పారిపోయింది. దాన్ని గాలించటానికి ఆమె చేసిన ప్రయత్నాలు వ్యర్థ అయ్యాయి. తనే గాలించదామని వెయిటరును పిలిచి గ్రౌండ్ ఫ్లోర్ తెస్తుందని అడిగింది. అది కూడా నిరాకరించబడింది. చివరికి గొలుసు తిరిగి దొరుకుతుందని కాని రహస్యం విచ్చివిచ్చి, కనిక్కడ పరిచేయవలసి వచ్చింది. ఇసంత వెయిటర్ చూస్తూ ఉన్నాడు. అప్పుడు కాగానే అతడు ఆ పక్కన ముగ్గురు మూడుగుల్లో కూడా ఇలా లెక్కలు పాడైపోయాయని "దయచేసి అది కూడా వెతకనిస్తారా?" అని అడిగాడు. ఒక సెక్యూరిటీ యాజమాన్యం నడుపుతున్న అశోక హోటల్ ఎంత పరువంగా నడుస్తుందో ఈ ఉదంతం వల్ల తెలుస్తుంది. కూడిన పత్రికలో కోటీశ్వరాయాలు కేటాయించిన టూరిస్ట్ హోటళ్లు ఎలా ఉన్నాయో, ఉంటాయో దీని వల్ల గ్రహించవచ్చు.

* * *

లోక్ సభలో అలీఘర్ విశ్వవిద్యాలయం వ్యవహారాలు చర్చకు వచ్చాయి. ఈ సంస్థ వ్యవహారాల తీరు వెనక భాగోతం అర్థం చేసుకోవాలంటే, 80 ఏళ్ళ వెనక్కు వెళ్ళాలి. దాని వ్యవహారాలను విచారించటానికి ఇర్విన్ ప్రభువు సర్ ఇబ్రహీం రహీంతులా అధ్యక్షతన ఒక సంఘం నియమించారు. సర్ ఇబ్రహీం దరిమిలాను కేంద్ర శాసనసభకు అధ్యక్షులయ్యారు. ఆ సంఘం నివేదిక వెలువడిన తరవాతనే అప్పటి వైస్ చాన్సలర్ సర్ జియా ఉద్దీన్ అహ్మద్ ఇంగ్లీషువాళ్ల హైదరాబాదు శ్రీ జయాది రాజీనామా ఇవ్వవలసి వచ్చింది. తరవాత ఒక్క రెండేళ్ళ సర్ జియా ఉద్దీన్ తిరిగి పదవిలోకి వచ్చారు. శ్రీ జయాదీ రాంపూర్ సంస్థానోద్యోగంలో చేరారు. తరవాత దానికి ముఖ్యమంత్రి కూడా అయ్యారు. ఆయనకు పాకిస్తాన్లోని బుఖారీ కుటుంబానికి చుట్టరికం కూడా ఉంది. రెండేళ్ళ కిందట ఆయన్ని అలీఘర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ గా నియమించారు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కె. జి. సయిదీన్ విద్యామంత్రి ఇష్టానికి వ్యతిరేకంగా ఆదేశాలకు విరుద్ధంగా ఆయన ఉద్యోగపరిమితి మరో రెండేళ్లకు పొడిగించారు. ఇతర శాఖల్లో మంత్రులు తమ కార్యదర్శులను ఎంచుకునే వీలుంది. విద్యాశాఖలో మటుకు మంత్రి పాత కార్యదర్శిని రద్దారు.

ఈ శాఖ మాజీ కార్యదర్శి శ్రీ హుమాయూన్ కబీర్ ఇప్పుడు శ్రీ నెహ్రూ సహామంత్రి, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి.

కులమత వాగలనే పెరికి వేస్తుందో అని నిత్యమూ భయపడే కాంగ్రెస్ వాదులు కూడా అలీఘర్ విశ్వవిద్యాలయ వ్యవహారాలపై గుసగుసలాడుతున్నారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి ఇటీవల లోక్ సభలో ఈ సమస్యను పట్టుకుని ఝాడించి వదిలిపెట్టారు.

డా|| శ్రీమాలి సమాధానంగా రాజస్థాన్ విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్సలర్ శ్రీ జి. సి. చటర్జీ అధ్యక్షతన ఉన్న కమిటీ ఈ ఆరోపణలపైన, విశ్వవిద్యాలయం సవ్యంగా నిర్వహింపబడటానికి అవసరమైన సంస్కరణలపైన నివేదిక సమర్పించే దాకా తను ఏమీ వ్యాఖ్యానం చేయలేనని వెల్లడించారు.

గడచిన కొలది సంవత్సరాలలో ఆడిటర్ జనరల్ చెప్పిన అభ్యంతరాలను ఇతర ఆరోపణలను కూర్చి విచారణ చేయటానికి కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయం చేత రెండు కమిటీలను ఏర్పాటు చేయించిందని, అయితే ఆ కమిటీలు ఏవో అజ్ఞాత కారణాలవల్ల పని చేయలేదని మంత్రి చెప్పినప్పుడు అందరికీ ఆశ్చర్యం కలిగింది. విశ్వవిద్యాలయ దైనందిన పరిపాలనలో కలగజేసుకోవటం ఇష్టంలేక ప్రభుత్వం ఆ కమిటీలు పనిచేసేటు నిర్బంధించలేదని, అయితే ఆడిట్ అభ్యంతరాలను తొలగించలేదని తెలియగానే ఇప్పటి కమిటీని నియమించాలని సలహా ఇచ్చిందని మంత్రి వెల్లడించారు.

వైస్ చాన్సలర్ విశ్వవిద్యాలయం నిబంధనావళి ప్రకారం చటర్జీ కమిటీలో సభ్యుడుగా ఉండవచ్చునని, కాని వైస్ చాన్సలర్ మీద కూడా ఆరోపణలున్నాయి కనక ఆయన కమిటీలో సభ్యుడుగా ఉండరనే భావిస్తున్నానని మంత్రి చెప్పారు.

ఈ సమాధానంతో శ్రీ శాస్త్రి ఇతరులు తృప్తిపడినట్లు కనిపించలేదు. అప్పుడు డా|| శ్రీమాలి విశ్వవిద్యాలయంలో అవినీతి జరగకూడదని, నేరస్థులను శిక్షించాలని ప్రభుత్వం పట్టుదలగా ఉందని, అందుచే విశ్వవిద్యాలయం "విజిటర్" అయిన రాష్ట్రపతి ఎప్పుడు పడితే అప్పుడొక కమిటీని వేసి విచారణ చేయించవచ్చునని చెప్పారు.

"ప్రస్తుతపు కమిటీ నివేదిక ఎప్పుడు దాఖలు చేస్తుంది?" అని డిప్యూటీ స్పీకరు శ్రీ హుకంసింగ్ అడిగారు. "కమిటీ క్షుణ్ణంగా దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. నా మటుకు నేను వీలైనంత త్వరగా దాఖలు అయ్యేట్లు ప్రయత్నిస్తాను," అని డా|| శ్రీమాలి అన్నారు.

చర్చ ప్రారంభించిన శ్రీ శాస్త్రి గతంలో గర్హనీయమైన సంఘటనల జాబితా ఇస్తూ, కేంద్ర విద్యాశాఖ కార్యదర్శిని కూడా పేరుపెట్టి ఇరికించారు. పాకిస్తాన్కు వెళ్ళిపోయిన వ్యక్తులకు వేలకొలది రూ|| ఋణం ఇచ్చిన సందర్భాలను ఆయన పేర్కొన్నారు.

న్యూఢిల్లీ లేఖ

కాలికట్‌లో వైస్ చాన్సలర్ స్నేహితుడొకరినుంచి రూ. 70,000 పెట్టి విశ్వవిద్యాలయాధికారులు ఒక భవనం కొన్నారని, ఈ భవనాన్ని దేశ వ్యతిరేక చర్యలకు ఉపయోగిస్తున్నారని కూడా స్వతంత్ర పార్టీ సభ్యుడు లోక్‌సభ దృష్టికి తెచ్చారు.

శ్రీ శాస్త్రి తగిన ఆధారాలు చూపించకుండా, తీవ్రమైన ఆరోపణలు చేశారని కొందరు సభ్యులు అన్నారు. కాని విశ్వవిద్యాలయం ఒకవిచారణ సంఘాన్ని నియమించటం చూస్తే, అక్కడేదో లొసుగు ఉన్నట్లు వెల్లడి అవుతోందని స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారు ప్రకటించారు. గడచిన 8 నెలలో అలీఘుర్ విశ్వవిద్యాలయం మీద శ్రీ శాస్త్రి తదితరులు చాలా ప్రశ్నలు సమర్పించారు. అన్నిటినీ తాను త్రోసివేశానని, కాని ఒక కమిటీని నియమించారని తెలిసినాక "నిజం తెలుసుకోవాలనే ఉద్దేశంతో" ఒక ప్రశ్నకు మాత్రం తాను అనుమతించానని స్పీకరు అన్నారు.

అప్పటినుంచి శ్రీ జయాదీ పలు సార్లు ఢిల్లీ వచ్చి పార్లమెంటు సెంట్రల్ హాలులో సమావేశం జరిగింది. ఆయన ఢిల్లీ పత్రికల సంపాదకులను కూడా తరుచు కలుసుకుంటున్నారని తెలుస్తోంది. అలీఘుర్ విశ్వవిద్యాలయానికి ఒక "లాబీ" తయారు చెయ్యాలని ఆయన భావం కావచ్చు. ఆయన చేతిలోని పెద్దఆయుధం "మతవాదం". కాంగ్రెసు వాదులు ఎన్నికలకోసమే కుల మత వాదాలను ఉపయోగించుకుంటున్నారు గాని, ఎవరైనా వారిని కులమత వాదులని అంటే మటుకు భయపడిపోతారు. మత తత్వవాదాన్ని రైల్వేమంత్రి ఎలా ఉపయోగించుకుంటున్నారో పార్లమెంటులో చర్చింపబడటే గాక, మద్రాసు హైకోర్టు ఇచ్చిన ఒకానొక తీర్పునుబట్టి కూడా గ్రహించవచ్చు.

కాశ్మీర్ జపంతోనూ శ్రీ జయాదీ పార్లమెంటులో తనకొక "మత వర్గ" లాబీని తేలికగా సృష్టించుకోగలరు.

అసలిది కొత్త సమస్య కానేకాదు. విశ్వవిద్యాలయం మీద ఆడిట్ అభ్యంతరాలున్నాయి. ఆడిటర్ జనరల్‌కు తృప్తికరంగా వీటికింతవరకు సమాధానం చెప్పలేదు.

ఆరోపణలు చేస్తున్నవారు తగిన సరైన ఆధారాలు చూపటం లేదనే కారణంచేత ప్రధానమంత్రి అవినీతి ఆరోపణలు విచారణ చేసే ట్రిబ్యునల్‌ను నియమించటానికి సుముఖంగా లేరు. శ్రీ శాస్త్రి విశ్వవిద్యాలయం మీద, విద్యాశాఖ కార్యదర్శి మీద ప్రత్యేక నిదర్శనాలు పేర్కొంటూ ఆరోపణలు చేశారు. ఇప్పుడు వాటిని నిష్పాక్షికంగా విచారణ చేయించటం, చేయించకపోవటం ప్రధాని బాధ్యత.

ఇలాంటిదే ఇంకొక విషయం. ఒక బొంబాయి వార్తాపత్రిక జనరల్ కౌల్ మీద కొన్ని నిర్దిష్ట ఆరోపణలు చేసింది. జనరల్ కౌల్‌ను ప్రధానమంత్రి ముఖ్య పత్రికా విలేఖరుల సమావేశంలో సమర్థించారు. కాని ఆ పత్రికపై పరువు నష్టం దావా వెయ్యటానికి జనరల్ కౌల్‌ను ఆయన అనుమతించలేదు. అసలు ప్రభుత్వమే చేయవచ్చుగా! అందుకే తనదగ్గరున్న సమాచారం నిష్పాక్షికుడైన న్యాయాధికారికి గాని వెల్లడించనని శ్రీ దేశ్‌ముఖ్ అనటం సమంజసమే అనిపిస్తోంది. ★



'ఒకరిని నడిపరు ఒకరితో నడవరు' లేక పోతే 'ఒకరిని నడపలేరు. ఒకరితో నడవలేరు.' అనిపిస్తుంది శ్రీ తెన్నేటి విశ్వనాథంగారిని చూస్తే.

స్వయంప్రకాశం కాకుండా ప్రకాశం గారు ప్రసరించిన కాంతిలో ప్రకాశించారు. ప్రకాశంగారు ఆంధ్రకేసరి అయితే వీరు ఆంధ్ర విశ్వనాథంగారు ఆకేసరి కిశోరమై తామూ చిన్న చిన్నగా గర్జిస్తూ వుండేవారు.

ప్రకాశంగారి ముఖ్యమంత్రిత్వం పోగానే విశ్వనాథంగారు ప్రకాశించటం మానేశారు. భారతప్రభుత్వం ఉద్యోగంలో చేరారు. ఇప్పుడు అజ్ఞాతవాసం. 'త్వరలోనే రంగంలోకి వస్తాను' అని మధ్య మధ్య అంటూవుంటారు. అయితే యీ అజ్ఞాతవాసం ఎన్నాళ్ళో చెప్పరు. ఎప్పుడు వస్తారో చెప్పరు. వస్తే ఏ వాహనం మీద వస్తారో చెప్పరు. ఎలా గాలాలో వారికే అంతుచిక్కటం లేదేమో! అసలు వారు ఈ "మహా" ప్రస్థానం ఎందుకు చేసినట్టు?

ఆంధ్రలో ప్రజాపార్టీ అంటే ప్రకాశం పార్టీ. ప్రకాశంగారు కాంగ్రెసువారితో రాజీపడగానే ఆ పార్టీ నడుం విరిగింది. ప్రకాశంగారు గతించటంతో అది గతించింది. విశ్వనాథంగారికి కాంగ్రెసులో చేరటానికి అవకాశం అడ్డువచ్చింది. వారి "మహా" ప్రస్థానానికి కారణం అదే.

కాంగ్రెసు అన్నా, కాంగ్రెసువారన్నా వారు చేసిన హేళన, చూపిన నిరసన మరెవరూ చేయలేదు; చూపలేదు. కాంగ్రెసు పేరే వారికి చేదుగా ఉండేది. ఈ భావనా వీరిమంచి చాలా కాలం దాకా బయట పడలేకపోయారు.

కాని ఇప్పుడూ (కాంగ్రెసులో చేరక) కాంగ్రెసు బలపరుస్తే రాజ్యసభకు నిలబడటానికి సిద్ధం. అంటే తాము కాంగ్రెసు వారికన్నా మిన్న అని వారు గుర్తించి పిలిచి పట్టంకట్టాలి. కాని కాంగ్రెసువారు అలా ఎందుకు చేయాలో చెప్పరు.

1945 సంవత్సరం నుండి మాత్రమే విశ్వనాథంగారు ప్రకాశంగారికి దగ్గరయ్యారు. అంతకుపూర్వం పట్టాభిగారికి సన్నిహితులు. ప్రకాశంగారు డబ్బు సరిగా లెక్క చెప్పలేదని విశ్వనాథంగారు అనంతపురంలో జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆరోపించారంటే ఇప్పుడెవరైనా నమ్మగలరా? ఆ తరువాత కొద్దికాలానికి ప్రకాశంగారి ప్రక్కన చేరారు. పట్టాభి, కళా వెంకటరావుగారు వారిని కేంద్ర శాసనసభకు వంపాలనుకోటమే ఈ పక్షికి కారణమైనది. అప్పుడే కనుక విశ్వనాథంగారు కేంద్ర శాసనసభకు వెళ్లి ఉంటే కేంద్రప్రభుత్వంలో మంత్రిగా ప్రకాశిస్తూ ఉండేవారు.

ప్రకాశంగారు తాము మద్రాసులో ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా విశ్వనాథంగారిని మంత్రిగా తీసుకోలేదు. 1953 సం॥లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడుగాని విశ్వనాథంగారికి మంత్రిపదవి రాలేదు. ఆ మంత్రిపదవి కూడా కాంగ్రెసు వారిచ్చినది. ముఖ్యమంత్రి కావటానికి కాంగ్రెస్ ప్రమాణపత్రంమీద ప్రకాశం గారు సంతకంచేయవలసి వచ్చింది. కాంగ్రెసుతో ప్రకాశంగారైనా రాజీపడ్డారుగాని విశ్వనాథంగారు రాజీపడలేకపోయారు.


తెలివి తేటలే కనుక తేలమైతే, తెన్నేటి విశ్వనాథంగారు ఇప్పటిలాగ మధ్యమధ్య మెరుస్తూండక, ఎడతెగని తెలుగు వెలుగుగా నక్షత్రంలాగ ఉండేవారు. సత్యభామకున్న అలుక, కినుక ఉన్నాయి. బుజ్జగిస్తే ప్రసన్నులవుతారు. చక్కగా చదువుకున్నవారు. చక్కగా మాట్లాడగలవారు. తియ్యని కంఠస్వరంగల వారు. వాదగల వాదనా పటిమ గలవారు. ఏ విషయాన్నైనా విప్పిచెప్పగలరు. వారి వలె చమత్కార సంభాషణప్రియులు. ఇనుమంత కవికూడాను వాటికి తోడు మనిషి కూడా ఇంపు, సొంపు, రంగు కలవారు. తెల్లని పొందూరు ఖద్దరు బట్టల మడతలలో మెరిగిపాటు నిలిచిన కోణార్క శిల్పంలా ఉంటారు. చాలకాలం విశాఖపట్టణంలో బండివాడికి సత్యరాజ్యం పంతులుగారిల్లు అంటే తప్ప విశ్వనాథంగారిల్లు అంటే తెలిసేదికాదు.

ఇంత పేరూ ప్రతిష్ఠ ప్రతిభ ఉండి పైకి రాలేకపోగా అసలు రంగంనుంచే జారిపోయి పోవలసి వచ్చిందంటే ఎక్కడో ఏదో లోపం ఉండాలి.

"విశ్వనాథం చాల తెలివిగలవాడు. అందరూ అనుకుంటారు. అయనా అను కుంటారు. అయితే ఇతరులందరూ వట్టి దద్దమ్మలనుకుంటాడు. అలా అనుకొని ఊరు కుంటే పేచీలేదు అలా అందరి ముఖంమీదా చెపుతాడు అప్పుడే పేచీ వస్తుంది." అన్నాడు వారిని బాగా సన్నిహితంగా ఎరిగిన ఒక మిత్రుడు.

ఈ బలహీనతకు తోడు ఇంకోటి కూడా ఉన్నది. అది నీతిబోధలు చేయటం. ఇతరులు నొచ్చుకునే రీతిగా ఎడతెగని ధర్మపన్నాలు చెప్పటం. కూడని సర్వజ్ఞత్వభావం కూడా కొంత ఉన్నది. ఈ రెండింటివల్ల వారు ఇతరులకు దూరమయినారు. ఇతరులు వారికి దూరంగా ఉంటున్నారు.

అయన "కొకన్ తపం బందని గంధఫలి", చెట్టు దిగలేని పటపత్రికాయి. ★



"రావుగారూ!" పిలుస్తూ ఆగిపోయారు ఎం. ఎ. హిస్టరీ క్లాసునుండి బయట పడిన రావు. తెలుగు పిలుపు విని మనసు ఉప్పొంగింది. అదే, కొంత ఆశ్చర్యం లేకుండా ఓపిగ్గా పరిశీలించాడు. అన్నీ పాత ముఖాలే! భ్రమగాని తెలుగు విన అదృష్టం కూడానా. కళ్ళు కలిగాయి నిరాశతో నీరసించి.

"రావుగారూ!" క్లాసు మేటు కమల సమీపించింది.

ఏమిటా అన్నట్లు సంజ్ఞ చేశాడు.

'ఆ! ఆ! మిమ్మల్నే, ప్రిన్సిపాల్ గారు నిన్న మీ వ్యాసం చూసి బావుందన్నారు కదూ! పైగా పరీక్షల్లో ఆ ప్రశ్న వస్తుందని నా నమ్మకం. కాపీ తీసుకుని రెండు రోజుల్లో తిరిగి ఇస్తా...'

దారి సత్యంగా లేదేమో, చిన్న మెరుపుకు చోటు లేదీమాటలు. కళ్ళు తెరచే ఉన్నాయి కాని కమల నిష్క్రమణ తెలియలేదు

"హలో! మిస్టర్ రావ్!" సురేష్ భుజం తట్టాడు. వాసంలు చేపు బయల్దేరారా, కంగని నిద్రలేచి పడుతున్నట్టుంది రావుకి. రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ఎవర్ని ప్రత్యేకం వాళ్ళతో కూడా తెలుసుకోలేకపోయినందుకు సిగ్గుపడ్డాడు. కమలకు ఇక్కడి స్త్రీలకు తేడా కన్పించదు. రీతి రివాజులూ, వేష భాషలూ ఉత్తరభారతదేశానివి. చాల కాలం క్రిందట వచ్చి వున్నారేమో, అన్నీ అలవాటయి ఉంటాయని సరిపుచ్చు కున్నాడు.

మర్నాడు కాలేజీలో కమల కన్పించి "తీసుకొచ్చారా?" అనేంతవరకు ఏమడి గిందో గుర్తు లేదు.

'రేపైనా మర్చిపోకండి.'

మీకెందుకు కావాలన్నారని అందామని 'అలాగే' నన్నాడు

కాలం జరుగుతోంది. రావు మనసు మరో లోకంలో ఉంది. రోజూ ఏవేవో ప్రశ్నలు వేసే రావు మౌనంగా ఉంటే ప్రొఫెసర్ అడిగాడు 'అనుమానాలు లేవా అర్థమయిందా పాఠం?' అని. తల మాత్రం ఊపి ఊరుకున్నాడు అర్థమయిందన్నట్లు.

'పరధ్యానంలో ఉన్నట్లున్నారే' కమల పలకరించింది లైబ్రరీలో పుస్తకం ముం దుంచుకుని ఎటో చూస్తున్న రావును.

తెప్పరిల్లి "ఓ! మీరా కూర్చోండి." ఎదుటి సీటు చూపించాడు. ప్రక్కన ఉన్న వారు తలెత్తి చూస్తున్నా గాని వీరి కానేమిటోనని: "కమలాదేవి గారూ! మిమ్మల్నో విషయం అడగాలనుంది."

"ఉష్ష్. మెల్లగా మాట్లాడండి ఇది చదువుకునే ప్రదేశం" ఓ పుస్తకం తెచ్చు కుంటానని కదిలింది.

రావుకు ఎందుకనో చిన్నబోయింది. అభి మానం దెబ్బతిన్నది. అఖిల మనో తెలు

కులాసాగా సరదాగా మాట్లాడదామంటే ఇంత అహంభావమా! అసలు స్త్రీల స్వభావమే అంత. పొంగే జుట్టు, తెలివి తక్కువ. సమయానుకూలంగా తెలివిగా మాట్లాడే విధానం తమ జన్మహక్కని గర్వం. ఎగుడి దిగుడు చేసినా ఎటూరా పరిభ్రమింపజేసుకోవాలని పిచ్చికోరిక. కల్మషరహితంగా మాట్లాడినా ఏవో అర్థాలు తీసుకుని మహా జ్ఞానుల్లా బోధించబోతారు. భరింపరాని దూషణలను సహితం, సహనంతో శాంతంగా చెప్పి సభ్యపురుషుల్లాగా తమ శీలా భ్యాసాలను... వాళ్ళంటే సప్తసముద్రాలల్లోని నీరు తమ కళ్ళల్లోకి ఎరువు తెచ్చుకుంటారు. అంతా నటన! పచ్చిమోసం! తేనెపూసిన కత్తులు... నా పుస్తకం మూసి దరాదరా బయటకు వచ్చాను. సైకిలు తాళం తీస్తుంటే చల్లని చేయి ఆపివేసింది. తలెత్తి చూశాను. కమల!

'క్షమించండి. అలా బాధపడతారనుకోలేదు' అంది, మీదింత తెలివి తక్కువ యామా అన్న జాలితో.

ఇదొక ఎత్తు. తప్పిపట్టానగం. స్వాంతం వినక సాగరాలా పొంగుతోంది కోపం. రవి అస్తమించే వేళయినా రక్తం ఉడుకెత్తింది. సైకిలు స్టాండు తీశాడు జవాబు తిరాజాగా.

"ఇంత చిన్న విషయానికి హృదయాన్ని గాయపరచుకుంటారనుకోలేదు!" క్రొత్తమైన నేరారోపణ ఇది. చిన్న విషయమా! గాయం తను చేసుకున్నాడా!

"ముందు మీ మనసు గాయపడినట్టుంది" శాంతంగా చెప్పసాగినా కోపం దాగలా.

"పక్కన వాళ్ళు డిస్టర్బ్ అవుతారని అలాగన్నాను"

"మీరు పలకరించినపుడో!" క్రొత్త పరీక్ష.

"అప్పంతా జాగ్రత్తనిపిస్తుంటా. క్షమించండి" మరో నిమిషంలో సముద్రం పొంగేందుకు సిద్ధం అన్న సూచన.

వాతావరణం క్రమతమించేట్లున్నదని తాను 'టాపిక్' మార్చాను.

"మీ దగ్గర జేబురుమాలుందా?"

కమలకు అర్థంకాక "ఊ" అంది ఎర్రగా కన్నట్లు చూసింది.

"కాంతం మీరు కప్పుకోండి. అంతసేపు మన దగ్గరున్న రెండు రుమాళ్ళు నావేనా!"

కమల బుగ్గలు మరింత ఎరుపెక్కాయి. స్త్రీలంటే పళ్ళికిలించి బలహీనమైన అభిప్రాయము కుంటూ

"మర్చిపోయా! మీరేదో కావాలన్నారు గదూ" తనదయానున్నంచీ వెతుకుతున్న ప్రశ్న వేశాడు

"మీరు మొన్న ప్రిన్సిపాలుకు చూపించిన వ్యాసం"

"రేపు తీసుకొస్తాలెండి" వెళ్ళబోయాడు.

"కాదు ఇవ్వాళ గంటలో పట్టుకురావాలి" ఆజ్ఞ. అయ్యో! ఏమని జవాబివ్వాలో అంతరాత్మ, హృదయాలమధ్య సంధికుదరటం లేదు.

"ఇంకో అరగంటలో మిలిటరీ ఆఫీసు లేదూ! అంగాంగా కమక్కండి మా బంగళాకు తీసుకువస్తారు మిస్టర్. మరో విషయం. భోజనం చేసి రండి..." ఆహ్వానించటమేగాని, అనుమతి పొందనవసరం లేద

రాఘవ-కమల

న్నట్లు వెళ్ళిపోయింది కమల.

ఎలాగూ ఈరోజు చదవాలని "మూడ్" లేదు షికారుకు వెళ్ళివచ్చినట్లూ ఉంటుంది గదా అని, ఆహ్వానాన్ని మన్నించమని హృదయానికి సిఫార్సు చేశాడు.

ఎంత త్వరపడినా గంటన్నరకుగాని టాయిలెట్ ప్రెస్సింగూ కాలా. సైకిలెక్కితే గంటన్నర శ్రమా వృధా అని రిక్షా మీద బయల్దేరాడు.

ఆఫీసుముందు నిలబడున్న ముసలిజవాను "మీకోసం గంటనుంచి ఎదురుచూస్తున్నా. వెళ్ళొండి" హిందీలో మొదలెట్టాడు.

"మీదీ దొరగారి స్నేహమేనా? వారికి బంధువులా?... అధికంగా విపులీకరించి చెపితే హిందీభాషా పరిజ్ఞానం దెబ్బతింటుందని "అవును" "కాదు" మాటలలో జవాబులిస్తున్నాడు.

కాలింగు బెలు మ్రోగిన రెండునిమిషాలలో తలుపుతీసి చిరునవ్వుతో ఆహ్వానించింది కమల ముఖంమీది బిందువులను తువ్వాలతో అద్దుకుంటూ.

"మాటవరసకంటే నే భోజనానికి తయారయారేమిటా అని ఖంగారు పడుతున్నారా?"

"ఎవరైనా వస్తే మీకలాఅనుభవం అవుతుంగా?"

"జేబులో విటమిన్లు లేకపోతే ముఖం, తడవకపోయినా హృదయం నీరుకార్చది!"

"ఇక్కడ అన్నీ ఉన్నాయి గాబట్టి నాకా అనుభూతి కలగలేదు వంటవాడికి సెలవిచ్చి ఆ డ్యూటీ నేను తీసుకున్నా. అందువల్ల ఈస్థితి..."

"అదృష్టవంతుణి..."

కోపంతెచ్చిపెట్టుకుంది కమల. "జాలైనా లేదు మీకు కెవిలా కష్టపడుతున్నందుకు"

"జాలిలేకపోతే రెండు సంవత్సరాల నుండి..."

"నుంచు నేమాట్లాడుతున్నా రేఖిలేవారు. ఆ గదిలో కూర్చోండి. అయిదునిమిషాల్లో డ్రెస్సుమార్చుకొస్తా" నంటూ లోనికివెళ్ళింది కమల.

రావు కమల రీడింగురూములోకెళ్ళాడు. చాల ముచ్చటగా ఉంది. సైజుల వారీగా పుస్తకాలమర్చబడి ఉన్నాయి. టేబిల్ లైటు, ఫానూ, ఇంకా టేబిల్ మీద ఉండవల్సిన సామగ్రంతా ఉంది అయినా అంతః కలహాలు లేకుండా క్రొత్తగాజేరిన బడిపిల్లల్లాగ నిశ్శబ్దంగా ఉన్నాయి. రేడియో కుశలప్రశ్నలు వేయమన్నట్లు చూస్తోంది. మాటకు జవాబీయదేమోనని చేయివేశాడు. చలాకీతనం చూపమని 'సిలోన్' పరుగెత్తింది క్రొత్తిగి మీద చేయివేస్తే పరుగెత్తినట్లు. "ఓ! తేరా క్యాకహనా..." రేడియో కంఠం ఎత్తింది "లోపలికి రావచ్చా?" వర్రో గానంలా వినిపించింది.

ప్రక్కకు తిరిగి చూశాడు కమలే! ఆ చీర, ఒంటిజడ, జడమీద పూలముద్ద, నుదుటి మీద తిలకం...వంపనయ్యాపైపల ఆంధ్ర స్త్రీ మూర్తి. రావు కనురెప్పలార్పకుండా చూసుండిపోయాడు మొహమాటం లేకుండా.

కమలముఖం గంభీరంగా పెట్టింది "నిప్పులార్పేశాను. ఎక్కడ కంగారుపడకుండా చెప్పండి."

"ఏమిటీ!" కలలో జవాబిచ్చినట్లుంది.

"దృష్టితగిలితే అరటిపండు మిరపకాయల్ని ఆహుతి చేయాలి"

"దృష్టి తగలవద్దనుకుంటే రెండుజడలూ, పంజాబీ డ్రెస్సూ..."

"మీ సలహాలు తర్వాత. ముందు భోజనానికిపదండి."

రావు మెల్లగా ఆమె ననుసరించాడు విజృంభిస్తున్న ఊహలకు సంకెళ్ళు వేస్తూ. కర్మకాలి రోజులెలే తినాలేమోనని సంశయిస్తున్న రావుకు అన్నంచూడగానే కళ్ళు మెరిశాయి. మిగిలిన వస్తువులమీదకు చూపులు దొర్లటంతో లాలాజల కోంచలమూలునుండి భాక్రానంగల్ ద్వారా వచ్చినట్టిప్రవహిస్తున్నట్లయింది. ఆకలేసి తొంగి చూస్తోంది. ఆలసిస్తే అకలే నిరాహారదీక్ష పూనుతుందేమో! తినంతటతానే కొంచెనీవని పేటులో వేసుకుంటున్నాడు. "మీ కాళ్ళముందుకి కూర్చోండి..." కమలవడ్డించబోయింది.

"ఇంకేమీ అవసరం లేదు"

"మరి కోపమా?"

"ఛ లేదు, మాటలతో పంపించేట్లున్నారు. ముందుతిననీయండి"

"అచ్చా! మీ యిష్టం"

రావు తింటూంటే కమల ఆశ్చర్యపోయి చూస్తున్నది. 'మాయాబజారు' సినిమాలో ఘటోత్కచుడు గుర్తుకొచ్చాడు. ఆంధ్ర

వంటకాలకు ఎంత ముఖం వాచిపోతే ఇలా నిప్పంకోడింగా తింటాడుకి! కమలకు జాలి వేసింది.

"హోటల్ భోజనం బావుంటుంది లేదా..." వాళ్ళ కొడుకు వండింది అప్పుడే పూర్తి చేసిన రావు అన్నాడు "ఫర్వాలేదు. ఇక మాట్లాడండి... అరె మీరు భోజనం చేయ లేదే! ఇంకా కూచునే ఉన్నారు కూర్చోండి..."

"నేను తర్వాత..."

"కాదు. మీరు భోంచేస్తూండండి. నేను కబుర్లు చెబుతూంటా" అంటూ రావు, మధ్య మధ్య కమల ప్రశ్నలు వేస్తూంటే చెప్పుకుపోతున్నాడు.

"మాది బెజవాడ. నాన్న గారు వ్యాపారం చేస్తూంటారు. తల్లి లోపంతప్ప మిగతావి భంతుంగా ఉన్నాయి. ఎంత ఆప్యాయంగా ఉన్నా నాన్నగారంటే అదో విధమైన భయం. నా ఉద్దేశ్యం తెలుసుకోకుండా వారు తను చెప్పినట్లు చేయమంటారు. మొదట్లో అర్థం కాకపోయినా కొంతకాలం పోయాక తెలిసింది అన్నీ నా మంచికేనని.

రావు-కమల

కాని..." ఆగిపోయాడు.

వింటూన్న కమల ఒక క్షణం ఆగి అంది "కాని అని ఆగిపోయారే! చెప్పండి"

"నాకు బెనారసులో చదవాలని అభిలాషగా ఉండేది. ఆ విషయం ఆయనకూ తెలుసు. అయినా ఇక్కడికి పంపించారు. రోజులో గండంగా ఉంటున్నది మద్రాసు హోటలయినా లేదు. సంవత్సరానికొక్క తెలుగు సినిమా అయినా రాదు. అసలెలా తెస్తారు ఈ పట్టణమంతా వదిలేసి ఏ శరవై ఉంటుంటారో ఆంధ్రులు ఇలాంటి ప్రదేశానికి ఆయన నన్నెందుకు పంపారో తెలియదు..."

"మీ నాన్నగారిమీద మంచి విశ్వాసం ఉందిగదా ఏది చేసినా మీ మంచికోరి చేస్తారని?" కళ్లు కడుక్కుంటూ అంది కమల.

"ఇంతవరకు ఆ మంచేమిటో తెలుసుకోలేకపోయా"

"నిరాశ చెందక మరికొంతకాలం ఓపిక పట్టండి తెలుస్తుందేమో" అంటూ యాపిల్సు ప్లేటు ఇవ్వబోయింది రావుకు.

"వద్దండి ఇంకో తిన్నానంటే 'అంబులెన్సు' తెప్పించాల్సిన శ్రమ కలుగుతుంది మీకు. చెప్పటం మర్చిపోయా. మీ వంట నైపుణ్యం మాత్రం సాటిలేదు..." ఇంటి ముందు కారు హారన్ అడ్డొచ్చింది రావు ఇవ్వబోయే బిరుదు ప్రదానానికి.

"నాన్నగారొచ్చినట్లున్నారు. పరిచయం చేస్తానండి" గది బయటకొస్తే ప్రవేశించిన ఎదురయి అన్నాడు "అమ్మగారూ! మిమ్మల్ని వెంటనే పదమని చెప్పారు దొరగారు 'క్యాంపు'కు వెళ్లాలట"

"అయితే, నే సెలవు తీసుకుంటాను. ఎస్సే టేబిల మీద పెడతాను. గుడ్ నైట్" రావు బయల్దేరాడు.

రెండు రోజుల తర్వాత ఎస్సే తిరిగి ఇస్తూ కమల అంది. 'అవకాశం ఉన్నపుడు వస్తూండండి పరాయి ఇల్లనుకోక."

"పరీక్షలు దగ్గరపడుతున్నాయి గదండీ. ఇంటికి వెళ్ళిపోయేముందు ఓ మారొస్తా" అన్నాడు రోజూ వస్తే బాగుండుననే మనసు గోల పెడుతున్నా

ఆఖరి పరీక్ష రోజున బయటికొస్తుంటే కమల పిల్చింది. "రావుగారూ! రేపు సాయంత్రం బయల్దేరుతారు గదూ ఇంటికి! సెలవులో కలుసుకుంటా" నంటూ వెళ్ళిపోయింది. తెలబోయి చూస్తున్న రావుతో మళ్ళీ అన్నది "మీరు వెళ్ళేవిషయం నాకెలా తెలిసిందనుకుంటున్నారా! ఇప్పటికే బుర్ర వేడెక్కి ఉంటుంది. పరీక్షల్రాసి అనవసరమైన ఆలోచనలు చేయకండి. నాన్నగారు వారంరోజుల క్రితమే బెజవాడ వెళ్లారు ఆయన మిత్రులు రమ్మంటే. టిక్కెట్లు రిజర్వు చేయించారు మనిద్దరికీ..."

రావుకో అనుమానం తట్టింది. తనే చెప్పి ఉంటాడు పరీక్షలయిన మరునాడే వెళ్తానని ఆ మాత్రానికి పరిశోధించి తెలుసుకున్నట్లు చెబుతుందీ అమ్మాయి. అయినా సాంతం రోజులాగి వాళ్ల నాన్న తీసుకుంటే ఎంత బాగుండేది! 'చక్కని అవకాశం వస్తే ఇలా బాధపడతావెందుకు సంతోషించక?' మనసు సమాధానమిచ్చింది.

మరునాడు రావు స్టేషనుకు చేరేప్పటికి కమల తన కోసం ఎదురుచూస్తోంది. "ఇంత లస్యం చేశారేం పది హేను నిమిషాలే ఉంది. టిక్కెట్లు తీసుకున్నా పదండి మన క్లాసుమేట్సు వచ్చారు." రేడీ రూం న్యూసందిచ్చింది.

"మిస్టర్ రావ్! పెళ్లి చేసుకోబోతూ టీపార్టీ ఇవ్వకపోయినా మాటవరసకైనా చెప్పలేదేం!" సురేష్ ప్రశ్నించాడు.

తన పెళ్ళి నిశ్చయం తనకు తెలియకుండానే వీళ్ళకెలా చెప్పింది!

'టీపార్టీకేం గాని..."

"ఆపని పూర్తిచేసిందిలే మీ కమలాదేవి" శారద అందుకొన్నది. తన కమలా! వీళ్ళకు మతి గాని పోలేదుగదా. కమ లేమనుకుంటుందో. ప్రక్కనుతిరిగాడు. ఆమె నవ్వుతోంది. అర్థం ఏమిటి? మిస్టర్ రావ్! ఆమె ప్రక్కన మంచో ఫోటో తీసుకుంటాం, జ్ఞాపక చిహ్నంగా" అంటూనే నవీన్, రావును కమల ప్రక్కకు తీసుకొచ్చాడు. సురేష్ ఫోటో తీశాడు.

రావుహృదయం దడదడ లాడింది ఈ విపరీతానికి. కమలమాత్రం నిబ్బరంగా ఉంది. రావు పరిస్థితికి ముగింపు నవ్వు తెప్పిస్తుంది. బండి కూత వేసింది. ఇద్దరూ ఎక్కారు. గుడ్ బైలు, సేయోనరాలు జరుగుతూనే ఉన్నాయి. బండి ప్లాట్ ఫారం దాటింది. పూచికున్న బెంచిలమీదకుపోయి కూర్చున్నారు తన నెత్తిలో నవ్వ 'గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ' ఇచ్చింది కమల, రావుకు.

తీసుకుంటూనే అన్నాడు: "ఇపుడే స్టేషనులో కొన్నారా."

"కొనలేదు..."

"మరి —"

"మాదండి ముందుపేజీ."

రావు చూశాడు. తానిద్దరికీ మిత్రులిచ్చిన బహుమతి కాని ఒకే పుస్తకాన్ని ఇద్దరిలా పంచుకోవటం?

"మీరే తీసుకోండి పుస్తకాన్ని" రావివ్వబోయాడు.

'అసమంటే మనిద్దరికీ ఇస్తే — మీరూ..."

"కానిదెలా సాధ్యం?'

"అసాధ్యం అని మీరెలా అనగలరు?"

కమల రావుచూపుల్లో చూపు కలిపింది అర్థమయిందన్నట్లు.

రావుమనసు ఒక్కసారిగా ఉప్పొంగింది. బరువెక్కిన హృదయం తేలికయింది. వాళ్లింతా అన్నమాటలు, చేసినపనులు

యిష్టమయే వప్పుతూ తోరుతుందన్న మాట... ఎప్పుడు నిదుర పట్టిందో! ఎన్ని కలలు కన్నాడో! కళ్ళు తెరచిచూస్తే తెల తెల వారుతోంది. కమల ఇంకా లేవనే లేదు. ప్రశాంతంగా నిదురపోతోంది. నిజంగా కమల తనదైతే ఎంత అదృష్టవంతుడు! కాని నాన్న వ్యతిరేకిస్తే? ఏమైనాసరే, నాన్నను ఒప్పించాలి. బ్రతిమాలుకోవాలి. లేకపోతే.. ...

మేల్కొన్న కమల ప్రశ్నించింది: "...లేవటంతోటే అలా దివల్లో పడి కొట్టుకుంటున్నారే? లేవండి ముఖాలు కడుక్కుంటే, వచ్చే స్టేషన్లో టీ త్రాగొచ్చు."

మధ్యాహ్నం భోజనం, సాయంకాలం పండ్లు, రాత్రిభోజనం అన్నీ సవ్యంగానే జరిగాయి. కమలతో మాట్లాడుతూనే ఉన్నాడు. అయినా మనసు ఆలోచిస్తూనే ఉంది ఏ పథకం వేస్తే తన అభిలాష నెరవేరుతుందోనని. తెల వారితే బెజవాడ వస్తుంది ఒక వేళ నాన్న గారు స్టేషనుకు వస్తే! కమలను పరిచయం చేయటమా, మానటమా!...నిద్రలోకూడా మనసు పని చేస్తూనే ఉంది. నాలుగు గంటలకు రావును మేల్కొల్పింది కమల మరో గంటలో విజయవాడ వస్తోందని.... బెడ్డింగులు చుట్టి, పెట్టెలు వగైరాలు బెంచిమీద పెట్టికూర్చున్నారు.

రావు మనసు త్రొక్కిసలాడుతోంది చాలా మాటాడాలి. తెలుసుకోవాలి

"కమలా!.."

"ఊ!..."

'పదినిమిషాల్లో జేరిపోతాం. మనసదోలా లేదూ?"

"ఎందుకు?"

"భలే! ఆపుస్తకం సుందర దగ్గరా ఉండాలంటే ఓ ప్లాను వేయునదూ..." నవ్వి ఊరుకుంది. రావుకి ఉత్సాహం వచ్చింది. తనొక్కడూ ప్రయత్నించేస్తే చాలదూ! కమల ఉంటే నెలరోజుల్లో నాన్నను ఒప్పించలేదూ. కమల వాళ్ళ నాన్నతో తన కోరికను చెప్పకూడదూ. తనకు సహాంబాధ తప్పుతుంది. ఆడవాళ్ళంతా ఇంతే. ఒట్టి స్వార్థపరులు కపటులుండానే తన కోర్కెను ...తీర్చుకుంటారం...

బెజవాడ స్టేషనులో ఆగింది బండి. కూలీలను సామాను దింపమని రావు క్రిందకు దిగాడు. తమయింట్లో పని చేసే రాజయ్య దగ్గరకు వస్తూనే 'చినబాబుగారూ! నాన్నగారి పోయారండీ" అటూ ఇటూ చూసి అడిగాడు "చిన్నమ్మగారు లేరండీ?"

"చిన్నమ్మగారెవ్వరా" త్రాగి మాటాడుతున్నాడేమోనని అనుమానం కలిగింది రావుకు.

"కమలమ్మగారండి మీతోటి సారు డేలా! ఆవిడ గారండీ" పూర్వకం పూని చెప్తున్నాడేమోననిపించింది.

రాజయ్య ఇళ్ళి అందుకున్నాడు "పెద్దయ్యగారూ కమలమ్మ నాతో కూడా చెప్పారండీ మీరుకూడా మిత్రుని వస్తున్నారని.

రావు ఉక్కిరి బిక్కిరయాడు. కమల నాన్న, తననాన్న మిత్రులన్నమాట. కమలకు తెలిసే ఈ నాటకమంతా? అంత దూరం తనను పంపటంలో నాన్న ఉద్దేశం.. తలెత్తి చూశాడు కిటికీలోంచి కమల కిలకిలా నవ్వుతోంది. ఎంత టక్కరి! ఒక్కమాటైనా చెప్పింది ఈ విషయం! ఇంత అతి నిగ్రహాలకి మొగవాళ్ళకే కవక ఉంటే?

"ఏమిటాలోచిస్తున్నారు? ఇంకా మీ నాన్నగారేమైనా అంటారనా!"

'కాదు ఇంత టక్కరిపిల్లతో జీవితంలో ఎన్నిసార్లు ఓడిపోవాలోనని." ఒకరొకరిని చూసుకున్నారు నిర్భయంగా తృప్తిగా. ★

ఆంధ్రప్రదేశ్ లో విద్యుచ్ఛక్తి కేంద్రాలు

భారతదేశపు విశాల రాష్ట్రాలలో మన ఆంధ్రప్రదేశ్ ఒకటి. నూట ఆరువేల చదరపుమైళ్ళ విస్తీర్ణము కలిగి, ముక్కోటి ప్రజానీకం కలిగినది. రెండు మహానదులు కృష్ణ, గోదావరులు ఈ రాష్ట్రంగుండా ప్రవహిస్తున్నాయి. ఎనలేని ప్రకృతిసంపద. కావలసినంత ఖనిజసంపద, ఇనుము, సున్నపురాయి, గ్రాఫైట్, బొగ్గు, మొదలైనవి, రాయలసీమ ప్రాంతంలో బెరైటీస్, కాల్షియమ్. రాగి, ఉత్తరభాగం మొదలైనవి లభ్యమవుతాయి. విద్యుచ్ఛక్తిని గనుక సరఫరా చేసినట్లయితే గూడూరువద్దనున్న మైకాగనులు ఆధునిక పద్ధతులలో విస్తృతము చేసి ఆర్థికాభ్యున్నతిని సాధించవచ్చు. పారిశ్రామికాభివృద్ధికి ముఖ్యంగా కావలసిన చక్కని రవాణా సౌకర్యాలు—రోడ్డు, రైలు, కాలువ రవాణా సౌకర్యాలున్నాయి. విశాఖపట్టణంవద్ద ఒకటోరకమైన హార్బరు, కాకినాడ, బందరు మొదలైనచోట్ల చిన్న చిన్న రేవులున్నాయి. ఇన్ని చక్కటి సౌకర్యాలుండీ, మనము చెప్పుకో తగినంత ఉన్నత స్థితిలో లేము. పారిశ్రామికంగా కొన్ని ఇతర రాష్ట్రాలకన్న చాలా వెనుకబడివున్నాము. దీనికి ముఖ్య కారణం తగినంత విద్యుచ్ఛక్తి సరఫరా లేకపోవటమే!

మనకున్న ఖనిజ సంపదతో పారిశ్రామికాభ్యుదయాన్ని సాధించాలంటే మన నదీజలాలను ప్రాజెక్టులద్వారా ఫలప్రదం చేసుకుని విద్యుచ్ఛక్తిని సాధించాలి. అలాంటి భారీ ప్రాజెక్టులను నిర్మించేటప్పుడు రెండురకాలైన ఉపయోగాలు చూడవలసివుంటుంది— ఒకటి నీటిపారుదల సౌకర్యాలు; రెండు విద్యుచ్ఛక్తి అవసరాలు. అయితే యిలాటి సందర్భాల్లో నీటిపారుదల అవసరాలకు రిజర్వాయరు తెరిచినప్పుడు ఎక్కువగాను, మూసివేసినప్పుడు తక్కువగాను విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతూవుంటుంది ఈ విద్యుచ్ఛక్తి. జల విద్యుచ్ఛక్తిలోని యీలాటి భేదాలను ఒక సమానస్థాయికి చేర్చాలంటే "థర్మల్ పవర్" అవసరమవుతుంది. ప్రస్తుతము ఆంధ్రాలో విశాఖపట్టణం, విజయవాడ, నెల్లూరులలోను, తెలంగాణా ప్రాంతంలో హైదరాబాదు, రామగుండములలోను యిలాటి థర్మల్ పవర్ స్టేషనులున్నాయి.

జలవిద్యుత్ కేంద్రాలు


(1) మాచ్‌ఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషన్


ఇది విశాఖపట్టణానికి 125 మైళ్ళ దూరంలో నిర్మింపబడింది. దీనికి ఆగస్టు 1955 లో రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు. అప్పట్లో ఉమ్మడి మద్రాసు, ఒరిస్సా రాష్ట్రాలు దీని నిర్మాణానికి పూనుకున్నాయి. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడటంతో, ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలచే ఉమ్మడిగా నిర్మింపబడింది. దీని నిర్మాణానికయ్యే ఖర్చు ఆయా రాష్ట్రప్రభుత్వాలు 70:30 నిష్పత్తిలో భరిస్తాయి. అదేవిధంగా దీనివల్ల లభ్యమయ్యే విద్యుచ్ఛక్తిలో డెబ్బైపాళ్లు ఆంధ్రప్రదేశ్‌కి, ముప్పైపాళ్లు ఒరిస్సాకు లభిస్తుందన్నమాట. మనరాష్ట్రంలో ప్రప్రథమంగా నిర్మింపబడిన హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషన్ యిదే. 850 అడుగుల ఎత్తుగల దుముకా జలపాతంవలన ఉత్పన్నమయ్యే శక్తి యీ మాచ్‌ఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషన్‌కు ఆధారము. గోదావరికి ఉపనదియైన మాచ్‌ఖండ్ నదీజలాలు దీనికి ఆధారం. ఇచట మొదటి నిర్మాణదశలో ఒక్కొక్కటి 17 000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే మూడు ఉత్పాదక యంత్రాలు (Generators) నిర్మింపబడ్డాయి. తరువాత రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఒక్కొక్కటి 21,250 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే మరో మూడు ఉత్పాదక యంత్రాలు నిర్మింపబడ్డాయి. అంటే దీని మొత్తం ఉత్పాదనశక్తి 1,14 750 కిలోవాట్లన్నమాట. ఇచ్చట ఉత్పత్తియైన యీ విద్యుచ్ఛక్తి 450 మైళ్ళ దూరంగల నెల్లూరు జిల్లావరకు ఫాబ్రికేటెడ్ ఉక్కు టవర్లతో నిర్మితమై, 132 కిలోవోల్ట్ లైనుద్వారా ప్రసారితం చెయ్యబడుతోంది. దీనివలన శ్రీకాకుళము, విశాఖపట్టణం, తూర్పు, పశ్చిమ గోదావరులు, కృష్ణ, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు కావలసిన విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది. దీని నిర్మాణానికి కావలసిన యంత్రసామగ్రి చాలభాగము బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకోవలసి వచ్చింది. ఏవో కొన్ని భాగాలు మాత్రమే మనదేశములో తయారైనవి ఉపయోగించబడ్డాయి.

(2) నిజాంసాగర్ హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషను:

తెలంగాణాలో పూర్తి అయిన ప్రాజెక్టులలో నిజాంసాగర్ ముఖ్యమైనది. గోదావరికి ఉపనదియైన 'మంజీర' నదిజలాలను సద్వినియోగపరచడానికి, నిర్మింపబడిన 'నిజాంసాగర్ రిజర్వాయర్' క్రింద నిర్మింపబడింది యీ హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషను నీటిపారుదల అవసరాలనుబట్టి 3000 నుంచి 8000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంటుంది. దీనిని 'హుస్సేన్ సాగర్' థర్మల్ స్టేషనుతో కలపటం జరిగింది.

శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మించే స్థలం: పాతాళగంగ దృశ్యం.





నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్థలం.

(3) తుంగభద్ర హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషన్ :

ఇదికూడ ఆంధ్ర మైసూరు రాష్ట్రాలచే ఉమ్మడిగా నిర్మించబడుతోంది. దీనికయ్యే ఖర్చు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు 80; 20 నిష్పత్తిలో భరిస్తాయి. అలాగే యిచట ఉత్పత్తి అయిన విద్యుచ్ఛక్తిలో ఎనభైవంతులు ఆంధ్రప్రదేశ్‌కు, ఇరవై వంతులు మైసూరు రాష్ట్రానికి సరఫరా అవుతుంది. డామ్‌వద్ద వున్న పవర్ హౌసులో ఒక్కొక్కటి 9000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి వుత్పత్తిచేసే రెండు యంత్రాలు, యిలాటివే మరో రెండు హంపీ పవర్ హౌసులోను నిర్మించబడ్డాయి. ఇలాటివే మరో రెండు యంత్రాలచొప్పున డామ్ పవర్ హౌసులోను, హంపీ పవర్ హౌసులోను 60-61 సంవత్సరకాలంలో నిర్మింపబడతాయి. అంటే దీని మొత్తం ఉత్పాదనశక్తి 79 000 కిలోవాట్ లన్నమాట. అదేకాలంలో హంపీ పవర్ హౌస్ నుంచి బళ్లారి సబ్ స్టేషన్‌కు 66 కిలోవోల్ట్‌ల లైను నిర్మింపబడుతుంది.

ఈ తుంగభద్ర హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషను వల్ల అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలకు విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది. తుంగభద్ర డాము బళ్లారి జిల్లాలోని హోస్పేటకు 3 మైళ్ళ దూరంలో నిర్మింపబడింది.

ధర్మల్ పవర్ స్టేషన్లు:—

(1) హుస్సేన్‌సాగర్ ధర్మల్ స్టేషను

ధర్మల్ పవర్ స్టేషన్లలోకల్లా యిది అతి పురాతనమైనది. ఇది హైదరాబాదులో నిర్మింపబడింది. దీనినుంచి వుత్పత్తయిన విద్యుచ్ఛక్తి హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలకు వుపయుక్తమవుతోంది. నిర్మించినప్పుడు దీనిశక్తి 25,000 కిలోవాట్లు. ఇందలి యంత్రాలు అతి పురాతనమైనందువల్ల దీనిశక్తి 15000 కిలోవాట్లుగా తీసుకోవచ్చు.

(2) విజయవాడ ధర్మల్ స్టేషను:-

1955 లో మాచ్‌ఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషన్ నిర్మించేవరకు ఆంధ్ర దేశానికి యిదే ముఖ్యాధారంగా వుండేది. మాచ్‌ఖండ్ నిర్మాణం పూర్తయిన తరువాత ఈ విజయవాడ ధర్మల్ స్టేషను దానికి 'స్టాండ్ బై' స్టేషనుగా వుంటోంది. అంటే అత్యవసర పరిస్థితులలో సహాయకారిగా వుంటుందన్నమాట. దీనిశక్తి 12000 కిలోవాట్లు.

(3) విశాఖపట్టణం ధర్మల్ స్టేషను:-


ఇది విశాఖపట్నం హార్బరులో నిర్మింపబడింది. దీనిశక్తి 6,750 కిలోవాట్లు. మాచ్‌ఖండ్ ఎలక్ట్రిక్ స్టేషన్ రావటంతో విజయవాడ ధర్మల్ స్టేషన్‌లాగే యిదికూడ కోస్తా జిల్లాలకు 'స్టాండ్ బై' స్టేషనుగా వుంటోంది.

(4) నెల్లూరు ధర్మల్ స్టేషను:-

ఇది 1950 లో నెల్లూరుజిల్లా వుపయోగార్థము నిర్మింపబడింది. ఇచ్చట ఒక్కొక్కటి 2,500 కిలోవాట్లు వుత్పత్తిగల రెండు యంత్రాలు నిర్మింపబడ్డాయి. మాచ్‌ఖండ్ నుంచి నెల్లూరువరకు విద్యుచ్ఛక్తి సరఫరా కావటంతో యిదికూడ ఆ ప్రాంతానికి స్టాండ్ బై స్టేషనుగా వుంటోంది.

(5) రామగుండం ధర్మల్ స్టేషను:-

ఇది తెలంగాణాలోని కరీంనగర్



రామగుండం విద్యుత్ కేంద్రం.

★ విద్యుచ్ఛక్తి కేంద్రాలు ★

జిల్లాలో వుంది. ఇక్కడ ఒక్కొక్కటి 12,500 కిలోవాట్ల వుత్పత్తిగల మూడు యంత్రాలు నిర్మింపబడ్డాయి. పురోభివృద్ధి చెందుతున్న హైదరాబాదు నగరానికి, తెలంగాణాలోని కరీంనగర్, వరంగల్, నల్గొండ, మెదక్ జిల్లాలకు యిచటినుంచి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది. సిర్‌పూర్ సమీపంలోవున్న యంత్రాగారాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకుగాను రామగుండం స్టేషన్‌నుంచి సిర్‌పూరుకు 66 కిలో వోల్ట్ లైను నిర్మింపబడటానికి నిర్ణయించబడింది. దీని నిర్మాణానికయ్యే ఖర్చు 192 లక్షలని అంచనా వేశారు. ఇది రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో పూర్తిచేయబడుతుంది.

నిర్మాణదశలో వున్నవి:

(1) ఎగువసీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము:-

ఈ ఎగువసీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ నిర్మాణానికి, గుంతవాడ ఆనకట్ట, మాచ్‌ఖండ్ ఎగువ జలాలను వుపయుక్తం చేసుకోవలసి యుంటుంది. 6 కోట్ల ఖర్చుతో, ఒక్కొక్కటి 60 000 కిలోవాట్లు వుత్పత్తిచేసే రెండు యంత్రాలు నిర్మింపబడతాయి. ఈ స్కీము యొక్క మొత్తం వుత్పత్తి 800 మిలియన్ వాట్స్ అని అంచనా వెయ్యబడింది. ఇచట నిర్మింపబడే యంత్రాల నిర్మాణశక్తి 11 కిలోవోల్టులు.

(2) నెల్లూరు థర్మల్ స్టేషను -

తుంగభద్ర ప్రాజెక్టు ముఖ్యంగా నీటిపారుదల ప్రాజక్టు కావటంవల్ల, జలావసరాలకు నీటిని వదిలే కాలంలో ఉత్పత్తి అయ్యే 68 మిలియన్ వాట్ల విద్యుచ్ఛక్తి, అదిలో మూసివేసిన కాలంలో 32 మిలియన్ వాట్లకు తగ్గిపోతుంది. ఇటువంటి తేడాను భర్తీ చేయుటానికిగాను, రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఒక్కొక్కటి 15 000 కిలోవాట్ల వుత్పత్తిగల మరో రెండు యంత్రాలు నెల్లూరు థర్మల్ స్టేషనువద్ద నిర్మించటానికి నిర్ణయించబడింది.

భవిష్యత్తులో వున్న స్కీములు:

(1) సిద్ధేశ్వరం స్కీము:-

ఇది ముఖ్యంగా నీటిపారుదల అవసరాలకు వుద్దేశింపబడింది. ఈ పథకం క్రింద కృష్ణానదిపై డామ్ నిర్మించటం ద్వారా రమారమి 1,50 000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభించవచ్చునని అంచనా వేయబడింది.

(2) శ్రీశైలము స్కీము:-

దీనికి సిద్ధేశ్వరం ప్రాజక్టు దిగువభాగంలో శ్రీశైలంవద్ద కృష్ణానదిపై డామ్ నిర్మించవలసి వుంటుంది. దీనివల్ల 2,70,00 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభించవచ్చు. ఇది బహుశా రెండవ ప్రణాళికా కాలంలో చేర్చబడవచ్చు.

(3) నాగార్జున సాగర్ స్కీము:-

ఇప్పుడు నిర్మాణంలో వున్న యీ నాగార్జునసాగర్ ప్రాజక్టు వివిధ రకాలైన వుపయోగాలకు ఆధారమైంది. ఈ పథకం క్రింద కృష్ణానదిపై నిర్మింపబడే నాగార్జున డామ్ యొక్క 310 అడుగుల ఎత్తువల్ల లభించే నీటి మట్టంతో విద్యుచ్ఛక్తిని వుత్పత్తి చేయటానికి సాధ్యమవుతుంది. దీని నిర్మాణం పూర్తి అయ్యేసరికి 800,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభించవచ్చునని ఊహించబడుతోంది.

(4) పులిచింతల స్కీము:-

ఇది ముఖ్యంగా నీటిపారుదల అవసరాలకు వుద్దేశింపబడింది. నాగార్జునసాగర్ డామ్ దిగువభాగంలో కృష్ణానదిపై ఆనకట్ట ద్వారా 20 000 ల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి వుత్పత్తి అవవచ్చునని అంచనా వేయబడింది.

5 ఇచ్చంపల్లి స్కీము:

ఈ పథకం క్రింద గోదావరి నదిపై ఆనకట్ట కట్టటం ద్వారా 500,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభించవచ్చునని తలంచబడుతోంది.

(6) సింగరెడ్డి స్కీము:

ఇచ్చంపల్లి రిజర్వాయర్ దిగువ భాగంలో దీన్ని నిర్మించటం ద్వారా 1,45 000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి వుత్పత్తి చేయవచ్చునని భావించబడుతోంది.

ఇదే విధంగా లక్ష్మీపురం స్కీముకూడ. ఇచ్చంపల్లి, సింగరెడ్డి స్కీముల క్రింద లభ్యమయ్యే గోదావరి నదిజలాల ద్వారా 810 000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వెయ్యబడింది.

(7) కొత్తగూడెం థర్మల్ స్టేషను:

ఇది ఇచట వున్న గనుల దగ్గరగా నిర్మించబడుతుంది. దీనికయ్యే ఖర్చు 10 కోట్ల రూ. ఈ కేంద్రం ద్వారా 90 000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి వుత్పత్తి అవవచ్చు. ఈ పథకం మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో అమలులోకి రావచ్చునని భావింపబడుతోంది.

విద్యుచ్ఛక్తి ద్వారా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలు ఇవి:

గరివిడివద్దనున్న ఫెర్రో మాంగనీస్ ఫ్యాక్టరీ, విశాఖపట్నం వద్దనున్న కాల్టెక్స్ ఆయిల్ రిఫైనరీ, కొత్తగూడెం బెల్లంపల్లి వద్దనున్న బొగ్గుగనులు. విజయవాడ, తాడేపల్లి. మాచర్ల వద్దనున్న సిమెంటు ఫ్యాక్టరీలు, పంచదార, రంగు పరిశ్రమలు, రాయలసీమలోని ఆయిల్ మిల్లులు వగైరా ★

హరివంశము

బృందావన విహారపర్వము 4

మునివరదత్తార్ఘ్యముల కుశాక్షతములు
తెట్టువల్ గట్టిన తీరములును
కుండలి కన్యకా కుచకుంభ కుంకుమ
క్షాళన గెంపారు సలిలములును
సిద్ధ సంయమి సమర్చిత సైకతాలింగ
భూషితాగ్రములగు పులినములును
శబర కుటుంబినీ కబరికావన మాల్య
కలితంబులైన శైవాలములును
సవత నచట నొప్పార ప్రౌఢాబ్జముఖియు
భ్రమ మీనేక్షణయు రథాంగ స్తనియును
హంసరుచిరానులాపయు నగుచు గ్రాలు
యమున చూచుచు నానందమందె విభుడు

—హరివంశము

అంతలో మేఘస్థగితాంబరంగా ప్రావృట్కాలం సర్వకామిజన మనఃప్రమోదకారణం అవుతూ అనుప్రాప్తమైంది. శక్ర చాపాంకితోదరాలైన మేఘాలు మనోహరంగా వర్షాలు కురిసాయి. బృందావనానికి, బృందావన సమీప గిరి కాననకోణాలకు అవర్షం ఆహ్లాదకారి అవుతున్నది. గాలులతో వచ్చిన వానలతో భూమి శష్పాంకురితతలమై యౌవనస్థయైన స్త్రీమూర్తివలె అవభాసించింది. శాంతదావాగ్ని ధూమాలై వనాలు ప్రకాశించాయి. నెమలికోడెగాండ్రు పురులు విప్పి ఆడి, మదనరక్తమైన ప్రవృత్తిని ప్రదర్శిస్తూ మయూరాంగనలకు సంప్రయోగమాధుర్యాన్ని చూరలిచ్చారు. కదంబవృక్షాలు కొంతలతో ఒక్కతీరుగా క్రొత్త సొగసులు పొంగించుకొని అవర్షావేళలలో నూతనమైన పొక్కిళ్లు పోయినాయి. వనాలలో కుటజాలు కోరకవ్యాజంతో నవ్వులకు పడినాయి. కదంబాలు పుష్పించి బృందావనాన్ని సువాసనలతో ముంచెత్తాయి. నవమేఘ సమాపాదిత శైత్యస్ఫూర్తితో భూమి చల్లబడి సంతోషంతో ప్రకాశించింది. సూర్యుని కిరణాలచేత సంతప్తాలు, దావాగ్నులచేత అభితప్తాలు అయిన పర్వతాలు మేఘాలు వచ్చి ఇంతవర్షము కురియగా, అమ్మయ్య—అని నిట్టూర్చాయి. ఆకాశం అంతా మహారాజ పట్టణంలాగా క్రొత్తఅందాలతో చందానింపుకున్నది. మేఘాలు ప్రాసాదాలై, మహావాతలు పతాకాలై, రాచనగరులాగే ఆకాశం ఆకర్షణీయమై కన్పించింది. కదంబహాసాఢ్యము, శిలీంధ్రాభరణశోభితము అయి యమునాతీరం యావత్తూ సంక్రందీప్త ప్రణయిజనంలాగా అందాన్ని, ఆనందాన్ని భజించింది. ఇంద్రుడు పయస్సులు కురిసాడు. భూమి తనలో నిక్షిప్తమై వున్న గుణాన్ని గంధవ్యాజంతో బయటికి పొక్కింది. వాయువులు దాన్ని సంక్షుభితమానసమైన లోకానికి అందించి ప్రాణతర్పణకారులైనాయి.

ఆ వర్షాకాలం దృప్తసారంగనాదమై, దర్దురవ్యాహారసంబాధమై, నవమయూర విక్రుష్ట పరికీర్ణమై శబ్దబహూత్తరంగా పరిఢవిల్లింది. వర్షాలు పడగా నదులు విస్తారాలైనాయి. భ్రమితూర్ణ మహావర్తాలు, వర్షప్రాప్తమహారయాలు అయినాయి. సంతతాసారధారలచేత, పతత్రిలోకం, వ్యాకులశిఖాగ్రాగాలంబనంతో, నిరక్ష



హరివంశం

త్నమై, క్లిన్నయత్నోన్నతరచ్ఛదమై, క్లేశాన్ని పొందింది. మేఘాలు ఉదకాలచేత గంభీరాలు, నిబిడాలు, విస్తృతాలు కాగా, వాటి ఉదరాలలో సూర్యునికి నిత్యస్నానం అయిపోయింది. ఆయన ఇప్పుడు పూర్వంలాగా కన్పించడంలేదు. భూమిమీద తృణజాలం కూడా కన్పించడంలేదు. ఇంద్రగోపపు పుర్వులు, గారుడనీలంగా వున్న భూమిని, మారకతాలైన, లోహితవర్ణకాలైన ఆభరణముల చేత అలంకరిస్తున్నట్లు విజృంభణం చూపిస్తున్నాయి. బృందావనంలో గోపకులు, గోపబాలకులు ఈ విచిత్రాన్ని చూచి సంతోషిస్తున్నారు. రాత్రి, పగలు, ఒక్కటేవర్షం అవడంచేత, మేఘాలు ఎప్పుడూ ఒక్కటే రీతిగా మెరుస్తూ సంచరిస్తూ ఉండటంచేత, గోపకులు పనులలోనికిపోక, ముద్దియలనుబాయక పరిరంభాయత భోగరుచులలో చొక్కుతున్నారు. ఆ వానలలో రామకృష్ణులు తోటి గోపాలబాలక వ్రజంతో కలిసి ఆటలకు పడ్డారు. పిల్లలకు జలుబు చేస్తుందేమోనని భయపడిపోయింది యశోద. నందునితో చెప్పింది. రోహిణితో మొరపెట్టుకుంది. వారు ఆమెను చూచి నవ్వారు. రామకృష్ణులకు ఈ వర్షావేళ మహాపర్వంగావుంది. పాటలు పాడుకుంటూ, గంతులు వేసుకుంటూ, వాళ్లు, ఆ వానల్లో వనాలన్నీ తిరుగుతున్నారు. ఒకచోట కదంబవృక్షాలు కన్పించగా అక్కడ ఆ చెట్లపూలు కోసి దండలు కట్టుకొని మెడలో వేసుకున్నారు. తలలలో పెట్టుకున్నారు. ఇంకోచోట నెమళ్ళు కన్పించగా, పురులుచూచి, కన్నులుకోసి, శిరస్సులను అలంకరించుకున్నారు. కొండచరియలమీదనుండి నానావర్ణకాలైన ధాతువులు వాననీళ్ళలో జారి వస్తున్నవి. ఆ నీళ్ళతో తమ శరీరాలకు చందన చర్చలు చేసుకున్నారు. అంగరంగభోగాలు పొందారు. ఆటలలో తమకము సన్నగిల్లగా, ఏ చెట్టుచాటునో నిలబడి, ఎక్కడనో పర్ణశయ్యలు నిర్మించుకొని, అలుపుతీర్చుకున్నారు. నిద్రలుపోయినారు. లేచి మళ్ళీ అల్లరులుచేశారు. మేఘాలు గర్జిస్తే, తామూ గర్జించారు. మేఘాల ఒరవడితో లయకలిపి, వర్షధారాపతనం తానంగా పాటలు కొట్టిపోశారు. నాట్యాలు పట్టి ఆడారు. మయూరకేకానుగతికంగా వేణురవాలతో రోదసిని నింపారు. ఆ ఆటలు వారికి తుష్టిని కల్గిస్తున్నాయి. బృందావనంలో అందరికి సంతుష్టిని కల్గిస్తున్నాయి.

కాలం ముదురుతున్న కొద్దీ వర్షాలుగూడా ముదురుతున్నాయి. ఒకొక్క రోజున ఏ దిక్కూ కన్పించనంతటి తీవ్రంగా వానలు పడుతున్నాయి. బృందావనం అంతా పెద్ద సముద్రం లాగా వుంది. కొత్తగా లభించిన లక్ష్మితో దుర్వినీతుని నీతి మార్గాలు ఆచ్ఛాదితాలైపోయినట్లు భూమియావత్తూ జలంచేత ఆచ్ఛాదితమైపోయింది. మూర్ఖుల ప్రగల్భవాదాల ముందు పండితుల సద్వాదాలు దూరుపడుతున్నట్లు మలినములైన మేఘాలు క్రమ్ముకోగా ఆకాశంలో సూర్యచంద్రులు నిస్తేజస్కులవుతున్నారు. సూర్యుడు కన్పించడంలేదు. మార్గాలు అస్పష్టాలైనాయి. తృణములచేత, విరిగిపడిన చెట్లచేత కప్పపడిపోయినాయి. బాలోన్మత్తపిశాచాద్యుక్తులవలె సందిగ్ధాలైనాయి. నిరంత నిళ్ళల సహధికులయిన రోగుల మాటం పోల్కి అర్ధాంతరరమ్యాలయినాయి. నల్లని మేఘాలలో తెల్లని బలాకలు బారులు తీరగా, మూర్ఖులలో బుద్ధిమంతులు ప్రకాశించినట్లు ఆకాశం ప్రశస్తి వహించింది. గగనపదంలో శక్రచాపాలు తోచాయి. అవి నిర్గుణాలు. నిర్గుణుడైన రాజు సింహాసనం ఎక్కినట్లు, ఆకాశాన్ని మవి వర్ణకల్లోలంలో ముంచి ఎత్తాయి. అతి వృష్టివల్ల భ్రాంతాలైన అత్తమాతంగాల పోల్కిని మేఘాలు ఆకాశంలో సంభ్రమించాయి.

ఇటి వర్షర్తువును చూసెగా రామకృష్ణులకు ఎంతో ఉల్లాసంగా వుంది. బలరాముడు కృష్ణుణ్ణిచూచి "కృష్ణా! ఈ ఋతువు అచ్చు నీకు మల్లే వున్న" దన్నాడు. కృష్ణునికి నవ్వొచ్చింది. "ఏది చెప్పు చూద్దాం ఎట్లా వున్నదో!" అన్నాడు కృష్ణుడు. బలరాముడు చెప్పినాడు.

"కృష్ణా! ఈ ఆకాశం నీశరీర వర్ణాన్ని దొంగిలించి నీకన్నా నీలంగా వున్నా ననుకుంటున్నది. కాలం నీ నిద్రను పోలివుంది. నీవు ఇక్కడ అజ్ఞాతవాసం చేస్తున్నట్లు, సూర్య చంద్రులు ఆకాశంలో అజ్ఞాతవాసం చేస్తున్నారు. నీవు కట్టుకున్న పచ్చనిపట్టు మన్నుగచ్చుల క్రొమ్మెరగై చలిస్తోంది. నీతలమీద బర్హదామం సమిద్ధ మహేంద్రశరాసనం లాగా వుంది. నీ వేణు వాద్య రవమిశ్రిత గీతము గర్జలాగా వుంది. వనజాతు! వనకుసుమాలచేత అలంకరించబడిన నీ శరీరం నవ విటపి నిమర్దనలగ్న లతాంతమైన వనవారణ విభుని ఉదగ్రమైన వపువును పోలివుంది. నీవు సింహనాదం చేస్తున్నట్లు మేఘాలు గర్జిస్తున్నాయి"

కృష్ణుడు — అట్లాగా అన్నాడు. ఇద్దరు నవ్వుకున్నారు. బృందావనాన్ని వారిద్దరు తిలకించారు. అది చైత్రరథంలాగా వుంది. గోవర్ధనపర్వతాన్ని తిలకించారు. జలోదగ్రమై, నల్ల మేఘములచేత ఉద్గ్రథితమై, గోవర్ధనం ఎంత రమ్యంగా వుంటుందో గోవర్ధనగిరి అంత రమ్యంగా వుంది. కృష్ణునకు ఆవర్షర్తుశోభను బృందావనం అంతా తిరిగి ఆనందించాలన్న బుద్ధి పొడమింది. బృందావనానికి రావడం అయితే జరిగింది గాని అక్కడ తాను చూడవలసినవన్నీ ఇంకా చూడలేదు. యమున వుంది. దాన్ని సరిగ్గా చూడలేదు. భాండీర వటవృక్షం వుంది. దాన్ని పరిశీలించలేదు. కాళింది మడుగువుంది. దాని సంగతి పట్టించుకోలేదు. ఈ వర్షావేళలో ఇవి అన్నీ శోభాయమానంగా వుంటాయి. వాటిని చూడాలన్న కుతూహలం కృష్ణుడికి కల్గింది.

"రామా! నీవు పశువులను చూస్తూవుండు. నేను అట్లా వెళ్ళి వస్తాను" అన్నాడు. బలరాముడు తోడు లేక శ్రీకృష్ణుడు ఇంత వరకు ఏపనిచేయలేదు. ఇది ఏమా!—అనుకున్నాడు బలరాముడు. శ్రీకృష్ణుని ముఖంలోకి చూపులు పోనిచ్చాడు. "సరే, కృష్ణా! వెళ్ళిరా!" అన్నాడు.

కృష్ణుడు రమ్యమైన బృందావనంలో విహారం మొదలు పెట్టాడు. కామరూపి; వరాననుడు; కాకపక్షధరుడు; శ్రీమంతుడు; శ్యామలవర్ణుడు; పద్మదళేక్షణుడు; ఉరమునందుగల శ్రీవత్సంతో శశాంకలక్ష్మయుక్తుడైన చంద్రునిలాగా చల్లనైనవాడు; సాంగదాలైన అగ్రహస్తాలుకలవాడు; పంకజోద్భిన్న వర్చసుడు; శ్రీకృష్ణుడు సుకుమారములు, తామ్రములు అయినపాదములతో బృందావన విహారకేళికి ఉపక్రమించినాడు. పచ్చని పీతాంబరాలొంచి, అతని శరీరవర్ణపు నీలపు మిసిమి, ఆ వనంలోని పసిమికి అందాన్ని చేకూరుస్తున్నది. అందంలో అతని ముఖానికి పుండరీకంతో సాదృశ్యం; గంధానికి కమలంతో సాదృశ్యం; రుచిరోష్ఠపుటం పండిన దొండపండు లాగా ఎఱ్ఱనై ప్రకాశిస్తున్నది. నెమ్మి పురి విప్పినట్లు అతని ముఖపంకజం బహువర్ణకిర్మీరితమై శోభాయమానంగా వుంది. శిరస్సులో పూలు, మెడలో పూలమాలలు — ఆకాశంలో నక్షత్రాల్లాగావున్నాయి. అప్పుడు శ్రీకృష్ణుడు వర్షర్తుశోభ అంతా మూర్తిగొన్నట్లు వున్నాడు. వనం చూచుకుంటూ వన గజకలభంలాగా సంచరిస్తున్నాడు. ఏదో పాడుకుంటూ, ఏదో ఆడుకుంటూ తిరుగుతున్నాడు. ఒకసారి వేణువు ఊత్తాడు. ఇంకో సారి శ్రుతిసుభగంగా పర్ణవాద్యం వాయిస్తాడు. దారి తప్పి అడవిలోపలకువచ్చిన గోవులు కొన్ని ఆ వేణువు విని, ఆ వాద్యం విని, ప్రహ్లాదభావాన్ని పొందుతున్నాయి. దారి తెలిసి మళ్లుతున్నాయి.

అంతలో భాండీరం కృష్ణుని దర్శనాధ్వంలో ఒదిగింది. అది విపులమై, ఉదగ్రమైవుంది. చెట్టు అంటే అదే చెట్టు. దళమైన దళసంచయంతో నిబిడమై, భూమిమీద స్థితిని పొందిన మహామేఘంలాగ వుంది భాండీరం. నీలచిత్రాంగవర్ణకాలైన ఖగాలు ఎన్నో దాన్ని సేవించివున్నాయి. ఎఱ్ఱనిపళ్లతో దాని

కొమ్మలు ఎంగ్రుగిని ధనస్సుల్లాగా వున్నాయి. కాండరం ధవళాకార విటపమై, తాళ్రపు మనుండితమై, విశాలమూలా వనతమై, సర్వవృక్షాలకు రాజా అన్నట్లు కృష్ణునికి ఆనందాన్ని అందించింది. ఆ చెట్టుదగ్గర ఆడుకోడానికి బాగా వుంది. పశువులకు మేతమేసి విశ్రాంతి తీసుకోడానికి వీలుగా వుంది. అటువంటి చెట్టు అక్కడ తప్ప మరియొక్కడా లేదు.

కృష్ణుడు ఆ చెట్టును చూస్తూ, యమునాతీరం చేరుకున్నాడు. యమున తరంగాపాంగ కుటిలంగా అతనికి కన్పించింది. దానిమీదనుండి గాలులు చల్లగావచ్చి వల్లని అతని శరీరాన్ని అల్లగా, మెల్లగా సోకుతున్నాయి. యమున అప్పుడు అతనికి యమునగా కన్పించలేదు. నవోఢఅయిన పెళ్లికూతురులాగా కన్పించింది. తరంగాలతో, ఉత్పలాలతో శరీరాన్ని అలంకరించుకుంది



★ హరివంశం ★

యమున. జలజములచేత కీర్ణమై, జలజములచేత భూషితయై, జలజములవంటి గుణములు కలిగి, ఒడ్డులు ఒరసుకుంటూ, జలజలా, గలగలా ప్రవహిస్తూవుంటే, యమున, సాగరసంగమార్థంపోతున్న వరాభిసారికలాగా గోచరించింది. పులినం ఆమె శ్రోణిమండలం; తరంగాలు ఆమెనాభి; పద్మాలు రోమరాజి; ఆమె తరంగోచ్ఛ్వాసోదర; అట్టి ఆమె ఫేనప్రవహ్యాప్తవదనమై, హంసహాసినియై ప్రసన్నమై తోచింది. జలకేశ్వనరయై రుచిరోత్పల రక్తాక్షియై ప్రకాశించింది. తీరపార్శ్వ ఆయతమైన అంగంతో, చక్రవాక స్తన తటులతో, దీర్ఘగ్రాహ భుజాభోగంతో, తటజాభరణ శోభితయై, మీన నిర్మల మేఖలయై, సారసారావనూపురమై యౌవనంలో వున్న మత్తగమనవలె. ఉపశోభనంగా వుంటే, కృష్ణుడు, ఆ యమునను చూచి భక్తితో నమ్రుడైనాడు. ఆనందంతో తుందిలుడైనాడు.

యమునలోనే కాళింది వుంది. అది మడుగు. దాని పొడుగు ఒక యోజనం; విస్తీర్ణం అధికం; గంభీరం అతిమాత్రం; దాన్ని అధిగమించడం దేవదానవులకు గూడా దుస్సాధ్యం అవుతున్నది. నిరంతరాంతర్గత భుజంగముగరళజ్వాలాజాజ్వల్యములు జటాలమ్ములై, అందులో కల్లోలాలు పుట్టిస్తూ వున్నాయి. బడబాగ్నికీలాకులమైన అంబురాశినిపోలి అది భయంకరంగావుంది. జలములచేత అగాధమై, మేఘపూర్ణమైనఆకాశంలాగా వుంది ఆ మడుగు. లోపలవున్న విషమువల్ల జనించిన అగ్నులు; అగ్నులు రేపిన పొగలు; వీటితో అది పశువులకు అభోగ్యము, జలార్థులకు అపేయము అవుతున్నది. బృందావనం అందంగా వుంది. యమున అందంగా వుంది. అందులో ఈ మడుగు ఇట్లా వున్నదేమి? అనుకున్నాడు కృష్ణుడు. ఆ మడుగు సమీపంలో ఒక్క ప్రాణి కన్పించడంలేదు. తీరంలోని చెట్లన్నీ అందులోంచి వస్తున్న విషాగ్ని జ్వాలల్లో మాడి ప్రోడులైనాయి. మడుగులోంచి అవిరళంగా భుజంగము భూత్కారాలు వినవస్తున్నాయి. లోభాతురుడైనవాని విభవంలాగా ఆ మడుగు ప్రాణిజాతానికి ఉపభోగయోగ్యం కాకుండాపోతూవుండటం చూడగా, కృష్ణునికి విచారమూ కల్గింది; క్రోధమూ పుట్టుకువచ్చింది. పైన ఏమున్నా పక్షి ఆడుతోందేమోనని కృష్ణుడు తల పైకి ఎత్తిచూచాడు. ఆకాశం పరమ శూన్యంగావుంది. ఒక్క పిట్టకూడా అక్కడ ఆడటంలేదు. ఆ మడుగు యోజనం పొడుగునా, సర్వప్రాణి దురాసదంగా, విషానలంలో ఘోరంగా కాలిపోతున్న చెట్లు కల్గి, ఆ ప్రాంతాన్ని పరమ వికారమయంగా, నిష్ప్రద్వరంగా చేసివేస్తున్నది.

దాన్ని చూచి కృష్ణుడు ఇట్లా చింత చేశాడు: ఈ హ్రదాన్ని చూస్తే, సంతోషం కలుగుతోంది. ఇది ఇట్లా వున్నదని దుఃఖం కల్గుతోంది. లోలకల్లోలశాలిని, ఇది ఇట్లా కుంపటిలాగా మండిపోతూవుండటం చూడగా, కోపం వస్తోంది. ఇక అనుమానంలేదు. కాళీయుడు ఇందులోనే వున్నాడు. వాడికి గరుత్మంతుడంటే భయం. ఆ భయంతో వాడు ఇందులో దాక్కున్నాడు. అందువల్లనే ఇది ఇట్లా పాడైపోయింది. మృత్యువక్త్రంలాగా భయంకరమైపోయింది. ఇప్పుడు ఈ కాళీయుణ్ణి, దండించి, ఇక్కడినుంచి వెడలవడపాలి. అప్పుడుగాని బృందావనానికి క్షేమంలేదు. గోధనం నిశ్చింతగా సంచరించలేదు. తృషార్తులకు తృప్తి కల్గదు. అప్పుడుగాని వ్రజవాసులు నిస్త్రప్రులై సుఖంగా చరించలేరు."

కృష్ణునికి వెంటనే తను ఏమి చేయవలసింది నిశ్చయం అయిపోయింది. రాహువు పట్టిన ఉడురాజు శరీరంలాగా కాళీయుడు పట్టగా ఈ మడుగు జలవైభవం లేనిదైపోయింది. ఇప్పుడు తాను ఎటువంటి సంకోచమూ పెట్టుకోకుండా, ఈ హ్రదంలో చొచ్చి, కాళీయుని మదం అణగార్చి, వెలార్చి, హ్రదాన్ని గోగణ యోగ్యమై వెలయగా చెయ్యాలి. ఈ ఆలోచనలతో కృష్ణుడు ఒక నిశ్చయానికి వచ్చేశాడు. కృష్ణుడు ఇంకా రాలేదేమా? అని బలరామప్రభృతి గోపాలకులు బృందావనం అంతా వెతుక్కుంటూ అక్కడికి వస్తున్నారు. అప్పటికే కృష్ణుడు కాళింది ఒడ్డున వున్న కదంబవృక్షాన్ని ఎక్కడం, మడుగులో దూకడానికి ఉద్యుక్తుడౌతూ వుండటం జరిగిపోతున్నది. ఆ వచ్చిన బలరామాదులు యింకా దూరంగా ఉన్నారు. అక్కడినుంచే బలరాముడు, కృష్ణుణ్ణి వారించబోయినాడుగాని లాభంలేకపోయింది. కృష్ణుడు హ్రదంలో దూకినాడు. మడుగు ఒడ్డుకువచ్చి చూడగా ఎవ్వరూ సాహసించలేకపోయినారు. బలరాముడు ఒక్కడు ముందుకు వచ్చాడు. కదంబవృక్షం సమీపంలో కృష్ణుడు తన దగ్గరవున్న తొడుగులూ, వలువలూ, త్రాళ్ళు అన్నీ వదలేశాడు. ఎప్పుడూ అతనిచేతిలో వుండే ఢక్క అక్కడ పడివుంది. వేణువును ఎప్పుడు కృష్ణుడు చంకలోగాని ఉంచుకోడు. ఇప్పుడు దాన్ని మడుగు ఒడ్డున పడవేశాడు. పింఛపు దండను తీసి ఆ కదంబవృక్షం కొమ్మకు తగిలించాడు. చెప్పులు చెట్టు మొదట్లో వదిలిపెట్టాడు. చెట్టుఎక్కి కృష్ణుడు హ్రదంలో దూకడం, బలరాముడు, తక్కినవారూ చూచిన విషయమే. ఇన్ని చూచి ఆ బలరాముడు విచారించలేదు. కానీ గోపాలబాలకులు అతిదీనంగా రోదనం చేస్తున్నారు. "ఓ! కృష్ణా! ఏమైపోయినావు?' అంటూ విలపిస్తున్నారు. "బలరామా! కృష్ణుణ్ణి చూడవయ్యా!" అని మొర పెడుతున్నారు. కొందరు ఘోషానికి పరుగు పెట్టారు.

"నందగోపుని కూర్మినందనుడు ఆ అడవిలో మాతో కూడి ఆడి ఆడి. ఎవ్వరితోను చెప్పకుండా, మన యేటిలో పెనుపాము లుండే పెద్ద మడుగులో ఉరికాడు. అందులో కృష్ణుడు ఏమైపోయినాడో తెలియడంలేదు. అతనితండ్రి ఎక్కడ ఉన్నాడు? ఆయనకు ఈ సంగతి చెప్పండి, లావు, పరవు, వున్నవాళ్ళు అతణ్ణి వెతికించడానికి రండి" అంటూ కూతపెట్టారు. ఘోషంలో అందరికి ఇది వజ్రపాతతుల్యంగా వుంది. హృదయాలు పగిలిపోయినాయి. విస్మయము, శోకము ముప్పిరిగొన్నాయి. అంతా నందగోపునికోసం వెదికారు. నందుని ఇంటికిపోయి యశోదకు, రోహిణీదేవికి చెప్పారు. యశోద తల్లడిల్లిపోయింది. మూర్ఛలు పైకొనగా ఆక్రందన పరవశఅవుతూ, వికీర్ణకేశి, గలితాశ్రుధారాసిక్తమార్గ అయి బయలుదేరింది. చుట్టపు చెలదుగులు ఆమెను పొదవికొన్నారు. రోహిణీ మెనవెంటనడిచింది. ఆబాలవృద్ధంగా వ్రేపల్లెవు వ్రేపల్లె, అక్కడికి వచ్చి వాలింది.

మందరాద్రి పడితే, క్షీరసాగరం ఎట్లా సంక్షుభితమైందో, అట్లా ఇప్పుడు కృష్ణుని ఘోరలంఘనంచేత కాళిందిమడుగు సంక్షుభితమైపోయింది. కృష్ణుడు అదివారణంలాగా ఆ హ్రదాన్ని తన బాహువులతో కొట్టి కలగుండు పరిచివేస్తున్నాడు. హ్రదంలోంచి విషాగ్ని జ్వాలలు పెల్లలేచి జ్వాలావృక్షాల్లాగా ఆకాశాన్ని అంటుతూ మంటపెట్టేస్తున్నాయి. ఇంతలో కాళీయుడు, నాగరాజు, హ్రదంలోంచి బయటికివచ్చాడు. వాడు ఆ తామ్రనయనుడు. కోపంతో, విషజ్వాలలతో వాని ముఖం అరుణం అయివుంది. వాడి వెంట మరికొందరు ఉరగరాజులు గూడా పైకివచ్చారు. వాడి భార్యలూ, వారి భార్యలూ, శతకోటి రోషశోభితులై, ప్రకంపిత తను క్షేపంతో, పైకిలేచారు. కృష్ణుడు ఆ అందరికి విరోధి. ఆ విరోధులు అతణ్ణి భోగబంధనంలో బంధించడానికి, విషజ్వాలాకులాలయిన ముఖాలతో కాట్లు వేయడానికి, సర్వలోక భయంకరంగా విజృంభిస్తున్నారు. ఇది చూడగా, ఒడ్డున దూరంగా వున్న అందరకు పై ప్రాణాలు పైనపోయినాయి ఇదియేమి ఘోరం పుట్టిందని అంతా వాపోతూరు. ఈ కృష్ణునితో ఎప్పుడు ఇంతే. వీడు చిన్నవాడే అయినా, చిన్నపనులతో పోయేవాడుకాదు అన్నారు.

(55 వ పేజీ చూడండి)

పొగడ్తల అగడ్తలు

"అమ్మాయీ! లంక పొగాకు చుట్టొకటి పట్రామ్మా" అన్నాడు తాతయ్య రాత్రి 8 గంటలకి ఆరుబయట నెన్నెల్లో పడుకుని. అమ్మకి ఇల్లు కడిగిపెట్టి వాకిలి చెంబుకి తడిచెయ్యి తుడుచుకుంటూ, వసార లోకి అడుగు పెట్టిన నాకు ఈ మాటలు వినిపించాయి. తాతయ్య నల్లకొండి పెట్టెలోవున్న లంక పొగాకుచుట్టలు రెండు, అగ్గిపెట్టె పట్టుకుని తాతయ్య దగ్గిరికి వెళ్ళాను.

"పనయిందామ్మా" అన్నాడు అవి అందుకుంటూ.

"అయింది తాతయ్యా" అంటూ వసారలోకి వచ్చాను. అమ్మ అప్పుడే పని ముగించుకుని చాప పరుచుకుంటోంది వసారాలో. తమ్ముడు పక్కనే కూచుని గట్టిగా ఇంగ్లీషు పద్యాలు చదువుతున్నాడు. చెల్లాయి దూలానికి కట్టిన ఎగురు [illegible] ఉయ్యాల్లో పడుకుని నిద్రపోతోంది అమాయకంగా. నాన్నగారింకా పొలంనించి రాలేదు. నేను చెంబుడు మంచినీళ్ళూ, గ్లాసూ, తాతయ్యకు మరో రెండు చుట్టలు, నక్కుపొడి పట్టుకుని పెరట్లోకి వచ్చాను.

తాతయ్యనోట్లో చుట్ట కొంచెం కాలింది. ఆరిపోయిన అగ్గిపుల్ల నేలమీద పొగాడుతోంది. పాకలో ఆవు గడ్డి నెమరు వేస్తోంది. తాతయ్య అనుభవాలలాగే. దూడ ఆత్రంగా పాలు తాగుతోంది. గేదె కళ్ళుమూసుకుని పడుకుని వుంది. తాతయ్య మంచం పక్కనే నా మంచం వేసివుంది. దానిమీద పాలేరు సాయంకాలమే కోసిన తెల్లని మల్లెపువ్వులాంటి దుప్పటి కొంచెంగా కురుస్తున్న మంచుకి బాగా చల్లబడింది. పండువెన్నెల పిండారబోసినట్లు తెల్లగా, చల్లగా మెరుస్తోంది. సాయంకాలం పాలేరు చల్లిన నీళ్ళకి చల్లబడి భూదేవి కమ్మని వాసనలు వెదజిమ్ముతోంది.


మరచెంబూ, గ్లాసూ మంచం పక్కనే పెట్టి కాళ్ళు తుడుచుకుని మంచంమీద కూచున్నాను. మంచం పక్కనే ధాన్యపుగాదెలు "మీజీవనానికి మేమే కదా ఆధారం" అంటూ నవ్వుతున్నట్టుగా [illegible] వేసిన తెల్లని గోనె తో గర్వంగా, [illegible]గా నిలబడివున్నాయి. వెల్లకిలా పడుకు[illegible] కిమూస్తే పైనచంద్రుడు రెండు కొబ్బరిచె[illegible]ట్లన దొబూచులాడుతున్నాడు. [illegible] చేతికందుతూ మంచు బిందువులుపడి [illegible], చల్లగా మెరుస్తున్న మల్లెపువ్వులు [illegible] నువ్వు. కిందమేము.

నీకు మావాసన లెక్కడివి? ఎక్కువగావున్నాయని మిడిసిపాటేగాని" అని చందమామని గేలిచేస్తున్నట్టుగా విచ్చుకుని నవ్వుతున్నాయి. వాటిపక్కనే కప్పురబాంతులు ముద్దరాలి కులుకులులాగా గాలి తాకిడికి ఊగుతున్నాయి వయ్యారంగా. "ఏం మీకేనా అందం? మాకుమాత్రం అందం లేదూ? ఏదో గొప్పఘనంగా వాసనలు వెదజల్లుతున్నామనుకుని చందమామనే గేలి

కల్యాణి

చేస్తూ నవ్వుతున్నారే మీరంతా తెలుసుకుని?" అంటూ అమాయకంతో ఎత్తిపొడ్డాయి ముకుళించిన మందారాలు. దూరంగా ఎక్కడినుంచో ఆక్కవిసంగీతం మెల్లగా, తీయ్యగా, చల్లగా వినిపిస్తోంది. ప్రకృతి అంతా చల్లగా, గంభీరంగా, నిండుగర్భవతిలా బరువుగా, నిండుగావుంది. ఆనిశ్శబ్ద వాతావరణంలో అలా ఆరుబయటపడుకున్న నాకు [illegible] వచ్చాయి.

ప్రపంచమంతా గర్వంతో, అహంకారంతో, స్వాతిశయంతో నిండిపోయినట్లనిపించింది. ప్రతిమనిషికీ, ప్రతిప్రాణికీ నలుగురిలోనూ తను ప్రత్యేకంగా గుర్తింపబడాలనీ, గుర్తించినట్టుగా నలుగురూ చెప్పుకోవాలనీ వుంటుంది. తాతయ్య అలా ఆ మంచంమీద పడుకుని చుట్టకాలుస్తూ తన అనుభవాలు నెమరు వేస్తున్నాడు. తను మిరపకాయ మాడ్చుకుతినైనా కొడుకుల కింత విగల్చి కలిగానని గర్వంవుండాయనలో. ఆమాటే ఎవరన్నా అంటే ఆయన పట్టరాని ఆనందంతో కళ్ళజోడు ముక్కుకి తగించుకుని, కండువా భుజంమీదవేసుకుని, ఘాటుగా పొడమ్ములాగి "ఆ. దానికేంలెండి" అంటాడు చిరునవ్వుతో. అప్పటిదాకా చాకిరీ చేసి చేసి అలసివున్న అమ్మదగ్గరికి వెళ్ళి ఎవరైనా "జానకమ్మా! నువ్వొకదానివే ఈ సంసారాన్ని, ఈ గొడ్డూగోదా అంతా శ్రీకృష్ణుడు చిటికెనవేలితో గోవర్ధనగిరి మోసినట్లుగా మోస్తున్నావమ్మా. మరొకళ్ళయితేనా......" అని ఓముక్క అన్నారంటే చాలు. ఇంక ఆ అన్నవాళ్ళకి తన మెడలోవున్న కాసుల పేరు అప్పిమ్మన్నా ఇచ్చేస్తుంది. పగలల్లా పొలం పనిచేసి, అలసివచ్చిన నాన్నగారితో ఎవరైనా ఒ మంచిముక్కంటే చాలు ఆయన శ్రమంతా తీరిపోతుంది. చిన్నతమ్ముడ్ని "నీకు ఇంగ్లీషులో బాగా మార్కులొచ్చాయిరా" అంటే ఆ మరుసటినుంచి వదలకుండా ఆ ఇంగ్లీషే చదువుతాడు. అంతవరకూ ఎందుకూ! ఆరు నెలల చంటిచెల్లాయికూడా [illegible]



చిత్రం: ఎమ్. శ్రీధర్, నెల్లూరు.

పొగడ్తల అగడ్తలు

కదూ" అంటూనే కొని పాలు తాగదు. ప్రపంచంలో ఎవరిని చూసినా ఇంతే అనిపించింది నాకు.

అయితే ఈ పొగడ్తల రేటు ఓ మోతాదులో వుంటేనే బాగుంటుందనీ, మిరిదాటితే మరి తెగించినట్టేననీ అనిపించింది నాకు. కొందరికి ఎప్పుడూ ఎవరో ఒకరు తమని పొగుడుతూ వుంటే వినాలని వుంటుంది ఆకలి దప్పులు మరిచిపోయి. ఈ కోరిక తాము ఏమీ ఘనకార్యాలు చేయకపోయినా సరే వుంటుందేమో అనిపించింది నాకు. ఎవరూ పొగిడేవాళ్లు లేకపోతే ఓ రెండు రూ||లు ఇచ్చి పొగిడించుకుందికన్నా రెడీగా వుంటారు కొందరు. డబ్బు పుచ్చుకునైనా ఆ పనికి ఎవరూ ఒడిగట్టకపోతే ఇంక తమను తామే పొగుడుకోవటం ప్రారంభిస్తారు.

తనను తాను పొగుడుకుంటే తన్నుకున్నట్లు వుంటుందిట. ఎంత పొగడ్తలపై మోజు వున్నా ఎదరవాళ్లని మరీ అంత బోరు కొట్టించెయ్యడమా? అనిపించింది నాకు. దీనికి, ఇలా తమకు తాము పొగుడుకునే మనుషులకి పిన్ని, బాబాయి, బామ్మ వుదాహరణలుగా చెప్పవచ్చుననిపించింది నాకు.

పిన్ని, పిఠాపురం సిల్కు చీరలు

పిన్ని తన గొడవ తాను చెప్పుకోవటంలో మునిగిపోయిందంటే ఇక భరించలేం. "అదికాదే అమ్మాయి! మొన్న మా పరోజకి రాళ్ల నెక్లెస్ చేయించానా! అది పెట్టేసరికి పిల్ల ఎల్లా మెరిసిపోయింది అనుకున్నావ్. కళ్లారా చూస్తే నమ్మవులే. సానపెట్టి రత్నంలా మెరిసిపోయింది అనుకో. అయినా అసలు పరోజ జనముద్దుబిడ్డలే! మన పిల్లని మనం చెప్పుకోవడం కాదు కాని దానికి రోజూ కాలు మాట్లు దిష్టి తియ్యలేక ఛస్తున్నాను. మొన్నమధ్య..." ఈ ధోరణిలో సాగుతుంది ఆవిడగారి వుపన్యాసం. "ఎంత అందమైన పిల్లైతే మాత్రం అంత పొగుడుకోటమూ బాబూ" అనిపించింది నాకు. ఇంక తన చీరలగొడవకొస్తే "మొన్నామధ్య కంచి పట్టుచీర రామేశ్వరంనించి 90 రూ||లు ఇచ్చి మా మరిదిచేత తెప్పించాను. మా చిన్నాన్న ఒద్దన్నారనుకో. మొదూరు సిల్కు అది అరవై రూపాయలు పెట్టి కొన్న చీర మాసిపోయిందని మా పనిమనిషికిచ్చేశాను. కాని ఆర్నెల్లయిందిలే. ఈమధ్య పిఠాపురంనుంచి మా చెల్లెలు వెడుతూంటే 150 పెట్టి ఓ సిల్కు చీర తెప్పించాను. అసలు ... పనివాళ్ళు..."

ముఖ్యంలో ఎవరైనా గారూ! పిఠాపురం ... లేదండీ" అనా... ముల్లపక్క ముల్లైన

అందుకని "పిన్ని సిల్కు చీరల పరిశ్రమ ఆవిడ ముఖం అచ్చంగా వుంటుంది.

బాబాయి, తెలుపిల్లి

ఇంక బి. ఎస్‌సి. చదువుతున్న బాబాయి బడాయిలు వినితీరాలి. సెలవులకి వైజాగ్ నించి ఇక్కడికి వస్తే తెగ కోసేస్తూంటాడు.

“నీకు తెలీదు. మేం అక్కడ తేళ్ళు, జెర్రులు, పాములు అన్నీ కొయ్యాలి. ఓమారు ఓ తొండని కోసి మేష్టారికి చూపిస్తే “భేష్. బాగా చేశావు. వృద్ధిలోకొస్తావు. బుద్ధిమంతుడివి” అన్నారు. ఈ మాటలు విన్న మా క్లాసమ్మాయి మాధవి ఇవతలకి వొచ్చాక “శంకరంగారూ కంగ్రాచ్యులేషన్సండీ” అంది. ఇది చెపుతూ చెపుతూ మా బాబాయి నవ్వే ముసి ముసి నవ్వులు అచ్చు గడ్డి గులాబీలాగే వుంటాయి అనిపిస్తుంది నాకు. ఒక రోజున ఇలా చెబుతూంటే కాలిదగ్గరికి తెలుపిల్లి వచ్చింది. తెగ గాభరా పడిపోయి ఆవుపాలు తాగిన లక్ష్మిలా గంతులేశాడు. మా చిన్న తమ్ముడు దానికి దారంకట్టి చాలా సేపు ఆడించాడు. ఈ దృశ్యం చూసిన బాబాయి ముఖం నందివర్ధనం పూవులా తెల తెలపోయింది.

బామ్మ - బెండకాయలు

ఇంక మిగిలిందల్లా బామ్మ. అదిసరే తను కూరలు చాలా చక్కగా బేరంచేసి కొనగలనని అదో ధైర్యం. “ఇవేళ బెండకాయలు కొన్నానే పిల్లా! వీశె 4 అణాలు. మహా చవగ్గా యిచ్చాడు. ఇంట్లో అందరికీ ఇష్టం గదా అని కొన్నాను. అసలు ముందు ఇవ్వననే అన్నాడు. 6 అణాలకు అంటగడదామని చూశాడు. కాని నేను పడనిస్తానా. చెవులుపిండి వాళ్లకు పుచ్చుకున్నాను. అసలు బజారులో అర్ధరూపాయట” అంటుంది. ఇలా చెపుతుండగా మా నాన్నగారు అప్పుడే బజారునించి వచ్చి బెండకాయలు వీశె 8 అణాలకి తెచ్చానే అని అమ్మతో చెపుతూంటాడు. ఈ మాటలు వింటే మా బామ్మ తన పోతులభరిణంత నోరు తెరిచింది. ఎంత పెద్ద నోరో అనిపించింది నాకు.

పుచ్చపువ్వులాటి వెన్నెట్లో ఆలోచిస్తున్న నా ఆలోచనలకి అంతంటూ కనిపించలేదు. “పొగడ్తలు, పొగడ్తలంటూ పిన్నినీ, బాబాయినీ వెక్కిరించావు కదా! మీ సుబ్బలక్ష్మి వచ్చి ‘నీకేమే! అదృష్టవంతురాలివి. మీ బావ డాక్టరు చదువుతున్నాడు. రేపోమాపో పెద్దపెద్ద పూళ్లు వెళ్ళిపోతావు హాయిగా!’ అంటే గర్వపడవూ?” అంది అంతరాత్మ. వేధింకా తనతో మాట్లాడుతాననుకుని. “ఏడిశావు లేవే! నాకు నిద్దరొస్తోంది అయినా నీకేం తెలుసు నా గురించి, మా బావగురించీ” అన్నాను. బావతలపుతో గుండెల్లో గులాబీలు విరిశాయి.

రాత్రి పన్నెండయింది. చంద్రుడు మబ్బులచాటున విశ్రాంతి తీసుకుంటున్నాడు. తాతయ్యచుట్ట పూర్తయింది. నాకళ్లు మూతపడ్డాయి. పక్కనున్న మల్లెపువ్వు కూడా పడుకుంది. ★

మునగచెట్టు



“మునసబుగారి మునగచెట్టుగాదు గాని విధాత రోజాకులకైనా పొల్లు వుండక లేక ఛస్తున్నా. తిన్నామాలిన కొంత, పోను పోద, ఈ కొంచెయినా మార్పరు.”

గాలి వూడ్చుకుంటూ విసుక్కుంది రాజయ్యభార్య పార్వతి.

రాజయ్య పైమీద తుండుగుడ్డ వేసుకుని కమ్మించుకుంటూ “నిత్యమూ వున్నదేగా, ఎన్నిసార్లు అనుకుంటే ఏంలాభం? కష్టనష్టాలు కోకరిచి, ఫలితం కాళ్ళదీసు...” అనుకుంటూ వీధిలోకి వెళిపోయేడు.

నిజమే, పొరుగింటి మునగచెట్టు చిరుగాలికికూడా పండుటాకూ, ఎండుటాకూ, జలజలా రాజయ్యయింట రాలుస్తుంది.

అది పూరిపాక, కాపురానికి వచ్చిన కాలంలో కసీపం మచ్చుకి దారులో వేసుకుందామన్నా ఒక్క కాయ పార్వతికి దక్కదుగా.

ఒక్క వడ్డీసలు మాత్రం మిగులుతుంది. ఆ మాటకొస్తే సామాన్య సంసారులు గాని సామంతులు కారుగా రాజయ్య, పార్వతీ దంపతులు. చీపురుకట్టలు మాత్రం యేం, తక్కువవుతాయా?

పిరాజీ

అయితే ఏమిటిచేయడం? పొరుగింటి మునగచెట్టు మా యింట ఆకు రాల్చకుండా కాపుకుంటుందా? లేదూ రోజాకింత మేం ఊడుస్తూ మునగాకు మా యింట రాలుతున్నది గనక, మాకు రెండుకాయలు ఇవ్వమని అడిగితే యిస్తారా వాళ్ళు?

పలు యిరుగు పొరుగుల కివ్వడం దాకా యెందుకు? ఆ యింట్లోనే ఆచెట్టు సామాయకళ్ళ సంపిణీక్రింద వున్నది.

ఉండడానికి చెట్టు పీలగా, ఎండుగా వుంటే... యామాత్రం ఇంటికోసం జేమాగాని, దానిచుట్టూరా నడిచిన గ్రంథమంతెంత? అందుకే దాన్ని అప్పుడప్పుడు, ‘జగడాలమారి’ ‘ముదనష్టపు’ అని తిడతుంది పార్వతి.

ఆ చెట్టుమీద ఉమ్మడిహక్కు, ఒకరిదీ యిద్దరిదీ గాదు, పలుగురిదీ.

ఇక ఏపూలమొక్కో, జాజిపందిరో అయితే, కొంతగానైనా కొంతయినా, సంతృప్తి, దాకిరీ అవసరమయ్యేదిగాని మునగచెట్టుకి ఒకరు చేయవల్సినదేముంటుంది? కాని దాని ఆకు ‘రాలుగాయి నోరు తిట్లు’ వూడినట్లు, అలా రాలుతూనే వుంటుంది.

ఆ యింటి అంటే రాజయ్య పొరుగు యిల్లు మునగచెట్టు వున్నదాంట్లో. కంచె

లేగా నివాసమిక్కటిగా అసలు నాలుగు కుటుంబాలున్నాయి.

నిజానికి అవి యిటీవల యేర్పడ్డ కాపురాలేగాని, ఆ యింటి స్వంతదారూ, తండ్రి ధనయ్యవుంటే రోజుల్లో, అదంతా ఏక కుటుంబమే

అయితే లోలోకవున్న తల్లి దండ్రి కాలంచేసిన తరవాతే అన్నదమ్ములూ. వాళ్ళ విభుత్వాలు బయటపడేవి.

ధనయ్యకి నలుగురు కొడుకులు, ఒక కూతురు. ధనయ్యకూడా మొదట్నించీ యిల్లు వాకిలీ వున్నవాడేంగాదు.

కాయకష్టంచేసి కడుపు పోషించుకొనే వాడే. అయితే ధనయ్య భార్య కనకమ్మ వచ్చేకా సిరి గల్లుమంది.

ఆమె వొచ్చిడితనమూ, ధనయ్య పాదుపరితనమూ యివాళ ఆ పెంకుటింటి రూపంగా నిలబడి సాక్ష్యమిస్తున్నాయి.

ధనయ్య వయస్సులో చెయ్యలేని పనులంటూ వుండేవిగావు, కమ్మరి పని అతగాడి ముఖ్య వ్యాపారం అనిపించేదిగాని చాలా మందికి, అతగాడు తదితరమైన పనులు, రకరకములవి, బళ్ళుతోలడమూ, బస్తాలు మొయ్యడము మొదలు కుతాయి దుకాణం పెటడము, దానివెనక నేసాగ అంగడి నెలకొల్పడమూ వరకూ అన్నీ చేసినవాడే.

అలాగే అతగాడు ఆరోగ్యవంతమైన సంతానాన్ని కూడా గన్నాడు. నాలుగు గదులు, చిన్నచుట్టి పెరడూ. వుంటే పెంకుటిల్లు వేసుకున్నాడూ.

ధనయ్య మొదటినుంచీ చదువు సంధ్యల మీద నమ్మకం లేని మనిషి. 'కంచకలిగితే తిండి కలదోయ్' అనేరకం. అంచేత కొడుకులకు కాయకష్టమూ, కులవృత్తులూ నేర్పించాడు. అలాగని వాళ్ళెవ్వరూ, నిశానీ దారులుగాదు ఒకే ఎలిమెంటరీ పాఠశాలలో చదివి మరి చదువులేదూ అనిపించిన వాళ్ళే

ధనయ్య దేహం చాలించిన తరువాత ఆగేహం నలుగురి పాళ్ళు అయ్యింది. అయితే కనకమ్మ వున్నది.

పెద్దవాడి పెళ్ళాం కొంచెం నోటి దురుసుది అని పేరు బడ్డది. ఆ మాట పార్వతి కూడా వొప్పుకుంటుంది.

"మునగచెట్టును మొదనష్టపుది, పాపిష్టిది అనొద్దు. కావాలంటే నీయింట ఆకు రాలకుండా పందిరో, పాకో వేసుకో"మని ఒకసారి నిష్కర్షంగా 'గంయ్'మని పడ్డదామె....

రెండోవాడి భార్య తిండిపోతుది అంటారు అత్తమ్మ యిద్దరు కోడళ్ళూను. ఆ మాట ఆమె వొప్పుకున్నా, వొప్పుకోకపోయినా, ఒకకుండపాక మయినవాళ్ళల్లో అదికొ పేచీలకు దిగేది.

కనకమ్మ కొడుకుల్లో మూడవవాడు మూడుముక్కలాటలో ప్రసిద్ధికెక్కినవాడు. వాడు పారిందా నాలుగు రూకలు తెస్తాడు, లేదా పెనిమిద చొక్కాకూడా తెగనమ్ముకుని మరీ యింటికి వస్తాడు.

నాలుగోవాడు బ్రహ్మచారి. రెండెడ్ల బండి. కూలికి తోలుతాడు. ఎద్దులాంటి మనిషి. కోపమొచ్చిందో 'సంజీవుడే

తండ్రి ధనయ్య అదృష్టవంతుడు గనక సంసారం విచ్ఛిన్నమై కొడుకులు గడుగ్గాయిలయ్యేసరికి స్వర్గం వెళ్ళిపోయాడంటుంది కనకమ్మ.

కనకమ్మకి అత్తగారు అన్న పేరుదక్కిందిగాని, ఆమె నోరు పూర్తిగా పడిపోయింది.

ఒకర్తి యిద్దరూ గాదు. ముగ్గురు కోడళ్ళ నామె అజమాయిషీ చెయ్యలేకపోయింది. అయినా నాలుగోవాడో యింట వాడవ్వఒని ఈ బలాటమాత్రం ఆమెకి మెండుగా వున్నది.

ఒకకుండపాకమయినవాళ్ళల్లో, నిత్యమూ భోజనాలవేళ ఆ యింట ఖూనీపుతాయన్నంత భయానక భీభత్స దృశ్యాలు కంటబడేవి.

అమాంతం వొడిసెక్కర నొక్కడుచ్చుకుంటే, గొడ్డలి ఒకడు, రోకలిబండ వొకడూ తీసుకుని, కలిగబడేవాళ్ళు. దినికి పార్శ్వరంగంగా, కోడళ్ళు ముగ్గురూ, జుట్టూ, జుట్టూ ముడిపెట్టుకునేవాళ్ళు.

కనకమ్మ ప్రాణం నలుగురిమధ్యా కడబట్టేది. నలుగురిమధ్యా ఆ ముసలిప్రాణం నలిగిపోయేది.

చివరికి ఒకనాడు కనకమ్మ తెగించి కుండలు వేరుచేసేసింది. ఒక కొంపలో ఎవరి బతుకు వాళ్ళను బతకమన్నది.

పెళ్ళిగానివాడూ చిన్నవాడూ వినవాడికి తాను వుడకేసి పెడతానన్నది.

దాంతో యీ సమస్య తెగిపోయిందనుకుంటే అం ఫక్తు ఆశావాదమే అవుతుంది.

ఇక్కడే మునగచెట్టు ప్రసక్తి వచ్చేది, నిజానికది జటిలమైన సమస్యవి పూరుకున్నది

అదివరకు భోజనకాలంలో మాత్రమే రగిలేపోట్లాటలు యిప్పుడు సూర్యోదయం నుంచి ప్రొద్దుకుంకిపోయేలోపున రెండు మూడు మార్లయినా సంభవిస్తున్నవి.

నాలుగిళ్ళ వసారాలలో నాలుగు పొయ్యిల మీద వంటసాగుతుంది. భోజనాలు ఎవరి గదుల్లో వాళ్ళు చేస్తారు.

ఐతే మునగచెట్టుకీ సంగతి తెలియదు. దానికి బొత్తుగా పక్షపాతం లేదు, వసారా అంతటా పండుటాకు, ఎండుటాకు రాలుస్తుంది.

నిజానికి దాని వాత్సల్యం కనకమ్మని బోలినది. కనకమ్మ నలుగురూ కొడుకులూ నాలుగు కళ్ళు...మునగచెట్టుకీ అంతే!

దాని కొమ్మలను నలుగురి కుటుంబాలు తింటాయి.

పెద్దకోడలు తన కైవసంలో వున్న మేర, వూడ్చి చూసి, చూడకుండా రెండోదాని యింటికేసి నెడుతుంది.

మూడోదికూడా, రెండోదాని యింటికేసే చెత్త నెడితేగాని వూరుకోదు.

రెండో కోడలు సమయం చూసి "రంయ్"కి మని రోడ్డుమీదికి పరిగెత్తి కేకలు వేస్తుంది

అన్నదమ్ములు చేతులు కలిపే దాకా కొరసులుతుందీ తగవు. ఈ లోగా కనకమ్మ చీపురు చేతబుచ్చుకుని, మొత్తం తొక్కావంతటినీ వూడ్చి అవతల పారబోసి, రొప్పు వల్లార్చి సంధి కూరుస్తుంది.

ఈ విధంగా నిత్యమూ ఆ యింటిపోరూ, ఆ యింటి మునగచెట్టూ రెండూ పార్వతీ, రాజయ్యలకీ, సంకటమయ్యేయి. పార్వతికి మిగిలిందల్లా వసుంధొప్పి. గొంతుక తీపు.

అప్పుడప్పుడు అమాంతం ఆ యింట జొరబడి, ఆ మునగచెట్టు పెరికి పారేద్దామా అన్నంత మండిపోతుంది రాజయ్యకి.

అయితే అంత సాహసం ప్రాణాలకే ముప్పు

కనకమ్మ తన కూతుర్ని కొత్త దూరం సమ్మంధమే చూసి పొరుగూరు యిచ్చింది. పెళ్ళయిన అయిదారేళ్ళల్లోను, నూకమ్మ రెండుమూడు పర్యాయాలకంటే ఎక్కువ సార్లు రాలేదు.

కాని, నూకమ్మని కాలం చిన్నచూపు చూసింది. నూకమ్మ భర్తకి చేతబడి చేసేరని నమ్మకం ఏమయితేనేం. చేతబడి ఫలితమో లేక ఆదేవుడే చిన్నచూపు చూసేడో అతగాడు ఆరుమాసాలు తీసుకుని తీసుకుని మరీ గుటుక్కుమన్నాడు.

నూకమ్మ ఏరంతదుఃఖంతో, మూడేళ్ళ పసిపాపతో సహా పుట్టింట, తల్లిపంచకి చేరుకుంది.

కనకమ్మ కన్నీరు మున్నీరుగా విలపించింది. "పాడుదేవుడు యిదన్నీ చూడ్డానికేనా నన్ని భూమ్మీద వుంచింది" అని నిందించుకున్నది.

నూకమ్మకి రెండుగేదెలున్నాయి. పాలీనా అత్తగారింటినించి, బహుకొంచెం రూకలరాబడి రాగలదు. అవిధంగా ఆమె యితరులను యాచించవలసిన అక్కరలేకుండా తన పొట్ట తాను పోషించుకోగలదు కూడా...

ఐతేనేం ఆడబడుచు అన్నాక ఏ ఆడదానికి కిట్టుతుంది? వదినెలతో పడా ఏ ఆడదానికి పడుతుంది?

ఆ రెండు మూడు నెలలు "అయ్యో! పసుపూ కుంకుమా విండుకున్నాదే" అని సానుభూతితో చూసేరుగాని అతర్వాత మామూలు రగడా - జగడమూ ఆరంభమయ్యింది.

మునగచెట్టు

నూకమ్మ గేదెను పెంచి పాలు అమ్ముకుంటుంది. అందుకు కనకమ్మ గాయత్రిస్తులా తోడుపడేది. ఇది తోడికోడళ్ళకి అక్కసయ్యింది.

పైగా నూకమ్మ తనగేదెను అడపా తడపా మునగచెట్టుకి కట్టేది.

అది మొదలు ముగ్గురు తోడికోడళ్లూ కొన సందర్భం వచ్చినా, చాలు "మునగచెట్టుకి తన గేదెన్ని కట్టగలవచ్చుగాని.. యిహో యీగొడ్డుకు పాలు తాగండ్రాని మా మొహాన గొట్టిన పాపాన పోయిందా! ఎంతైనా గడుసుదిసుమా!" అనుకొనేవాళ్ళు.

నూకమ్మకి తెలుసు, తనగంజి తనూ తాగి తన మూనను తాను పెంచుకోవల్సిందే గాని ఎవరూ సాయపడరని. ఆ ఆశ్రయంకూడా తల్లి వున్నంతవరకేగాని అతర్వాత మిగలదని ఆమె ఎరుగును.

అంతుకేత తాను కానీ దమ్మిడీ వొంతువ దాచుకున్న వాలు గొంగలా తీసి మునగచెట్టు వున్న పెరడులో నిభాగాన్ని కొనటానికి సింది

నూకమ్మ వుద్దేశం, కాలక్రమేనా అక్కడో పాక దింపుగుని అందులో కాలం వెళ్ళబుచ్చుదామని...తన కొడుకు పెద్దాడై వాడి రెక్కలమీన వాడు నిలబడేదాకా, వాడిని పెంచే పూచీ తనదే కదా!

తీరా కొంటానంటా యిప్పించి కొడుకులు నలుగురి చేత వొప్పించింది కనకమ్మ. వాళ్ళకి దేనీ నష్టమనిపించలేదు. అప్పచెల్లెలు విధవయినందున యింకా సెలాగు అమె పంచనుండవల్సిందే. దూరమాలో చ సే... దాని గుడిసె దానికి అంటూ వుండడమే మేలని తోచింది. పైగా వందేసి రూపాయలు, దవ్వబిళ్ళల్లాగ చేతబడుతున్న వాయిరి.

తోడికోడళ్ళు ముగ్గురూ, అసాధారణమైన ఐకమత్యంతో యీ విషయంలో చాలా త్యాగం కలిగించుకున్నారు.

మునగచెట్టును విసపోయింద మన్నారు. జాగా మాత్రం అమ్ముకున్నా, చెట్టు ఫలసాయం తమదే నన్నారు.

కనకమ్మ ఏమన గలుగుతుంది?

నూకమ్మ ఏం చేయగలుగుతుంది?

వేసంకాలం వచ్చింది విప్పలు చెరుగుతూ. ఓ కొంత గెదెలు వొట్టిపోయేయి. మరో కొంత ఒడ్డీ గాదరా ప్రియమైపోయేయి.

బాగా కాచకుండానని నూకమ్మ రెండు మునగకాయలు కర్రతో పొడిచి రాల్చింది.

అది తొలుత రెండో కోడలు కంట బడింది. "అయ్యో! అయ్యో! కొంప దోచేసిందో, చెట్టు కూల్చేసిందో" అని ఆమె పెంకు లెగిరిపోయేటట్లు అరిచింది.

అసలు చెట్టు మునక్కాడల్ని తో కోళ్ళల్లో సె యే వొక్కరూ, మిగతా యిద్దరూ సమతుంలో లేదే కోటుకూ సేమి అన్న నియమమున్నది.

అటువంటిది నూకమ్మ. చెప్ప చెయ్యకుండా, అడగా పెట్టకుండా ముందస్తుగా కోసుకోడమా! ఇవాళ ఇదవుతుంది, రేపు మరోటి అవుతుంది.

"చెట్టంతా గులిపేసిందో, కనీసం పిందకూడా మిగిల్చేటట్లు లేదో" నంటూ పొట్లాటకి దిగేరు.

కూతుహా, కనకమ్మ ఒకపక్షమూ, కోడళ్ళు ముగ్గురూ, ఒక పక్షంగా పొట్లాట జరిగింది.

ఇంటి యజమానులు కూడా రాకుంతో పోరు, పరాకాష్ట వందుకుని రంధి నాలుగు వీథుల పాకింది.

'నా జాగాలో వున్నది మునగచెట్టు. నేను నరికేస్తా. మీ దిక్కున్న చోట చెప్పుకో" మన్నది నూకమ్మ.

"గుండెలుంటే నరుకు... నీ గెదెలు గెండింటినీ పేగులు చీల్చకపోతే, నా మొగుడ్ని నగులుకుని పుట్టింటికి పోతా" నంది రెండో కోడలు.

కాయ మీద ఆడకూతురు నూకమ్మకి యింత పసరు హక్కు లేదనీ, దాని కాయలు అమ్మినా, కోసినా ఏం చేసినా, కుటుంబంలోని నలుగురన్నదమ్ములూ కలిసి చెయ్యాలనే నిర్ణయం మీద పోరు చల్లారింది.

పార్వతీ రాజయ్య దంపతులు తగవు పైతే తమాషాగా చిత్రించేరు గాని, దానివల్ల వాళ్ళకి రాగల లాభం ఏం లేదుగనక, లోలోపల క్రుంగిపోయేరు! పోరుబోయి యింటికి సంకటమయ్యింది.

"ఒకటే, ఈ కొంపయినా మార్చేస్తాం; లేదో, అర్ధరాత్రివేళ ఆ చెట్టునైనా నరికేస్తా" నంటూ ప్రతిజ్ఞ చేసేడు రాజయ్య, భార్య పార్వతి చెవిలో రహస్యంగా.

అన్నాడే గాని రాజయ్య మలివారం తిరిగి వచ్చినా ఏ వొక్క పనీ చెయ్యలేకపోయాడు.

ఈలోగా మునగచెట్టు రంధి, తిన్నగా గాక, తదితరమైన నిత్యకృత్యాలలో రకరకాలుగా కాకిమీదనీ, పిచ్చుకమీదనీ పెట్టి తిట్టుకోడందాకా వచ్చింది.

ఒక నాటి పుదయం "నరకం పడిపోతున్నది బాబూ!" అని పార్వతమ్మ తిట్టుగుంటున్న వేళ పనిలోకి వెళుతూవున్న రాజయ్య అనుకున్నాడు.

'ఇవాళ ముసురుగా సాగేటట్లుంది. ఈ మునగాకు చెత్తే యిక తడిసి మోపెడవుతుంది. ఈ రోజు వెలాగయినా గిన్ని హతమార్చాలి."

నిజంగా, అరోజు సాయంకాలమయ్యేసరికి తుంపర వానై, వర్షంతోపాటు గాలి కూడా రివ్వున సాగింది.

జనమంతా తుఫాను చెలరేగగలదని హడలిపోయేరు. పెంకుటింటి వాళ్ళందరూ వున్నది పెచ్చుగా తిని, తలుపులు బిడాయించుకున్నారు. అవతల తుఫాను వుధృతి ఎటా వుందని తొంగికూడా చూడకుండా హాయిగా పడుకున్నారు

పార్వతీ రాజయ్య దంపతులకి మాత్రం నిద్ర పట్టలేదు.

ఒక వంక గాలి ఉధృతానికి, తలుపులు విరిగి పడతాయన్న బెంగా, మరోకవంక మునగచెట్టు నీ అను మాసుకొని నరికేద్దామన్న తహతహ.

తెల్లవారుఝామయ్యే లోపున, బిడాయి మార్లు తలుపు తెరుద్దామని, గాలి తాకిడికి జడిసి వూరుకున్నాడు రాజయ్య.

కాని యిక వుండబట్టక తెల్లవారబోతోందనగా, తెగువచేసి రాజయ్య యివతలికి వచ్చేడు. గొడ్డలి వొకటి చేతబుచ్చుకున్నాడు గాలివాన కాస్త తెరిపిఇచ్చింది.

(64 వ పేజీ చూడండి)

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

(గతవారం తరువాయి)

మామిడి చెట్లు పువ్వులు పూసి, చిన్న చిన్న పిందెలు వేస్తున్నాయి. చూతవృక్షపు లేతచిగుళ్ళు సూర్యకాంతిలో సుందరంగా మెరసిపోతున్నాయి పచ్చ పాపల్లా. ప్రతీ వృక్షం తన కుటుంబ భారంతో ఒరిగినట్టుంది.

'ఏమిటి ఆలోచిస్తున్నారు!' చంద్రప్రభ సంభాషణ కదిపింది.

'కుటుంబం గురించి!' నవ్వాడు శివరాం.

ఆ మాటలో నిగూఢంగా తన్ను గురించే శివరాం ఆలోచిస్తున్నట్టు స్ఫురించింది చంద్రప్రభకు.

అప్పుడప్పుడు యీ తోటకు లత, తమ్ముడు తండ్రితో వచ్చామని చెప్పింది చంద్రప్రభ. శివరాం ఆలోచనలు మళ్ళీ రాణివైపు మళ్ళాయి.

రాణి రాకపోవడంతో భగ్నప్రేమ అనే వలలు శివరాం హృదయాన్ని దహిస్తున్నాయి. జీవితంలో ఔన్నత్యదశకు వచ్చి అంతస్సులో పెంచుకున్న ప్రేమ కూడా తన్ను నిరస్కారం చేసింది రాణి అని కుమిలిపోయాడు శివరాం. ఆమెను అవమానం కలిగించి, ఆమె మనస్సును ప్రతీకారంగా చిత్రవధ చెయ్యాలంటే ఆమె స్నేహితురాలైన చంద్రప్రభను తప్పక పరిణయమాడడమే ముఖ్యమనిపించింది శివరాంకు. అందం, విద్య, గుణం కలిగి ఉన్నత వంశీకురాలయిన చంద్రప్రభ తన కన్ని విధాలా భార్యగా తగునని విశ్వసించాడు శివరాం. తన నిశ్చయాన్ని ఆలస్యం చెయ్యడం మర్యాదలకు భంగమనుకున్నాడు.

ప్రసాద్ పిల్ల కాల్వలో పట్టుకున్న రెండు చేపపిల్లలు దోసిలిలో నీళ్లలో తేలుస్తూ తీసుకువచ్చాడు శివరాం దగ్గరకు. చంద్రప్రభమీద నీళ్ళు చేపలు విసిరేయబోయాడు ప్రసాద్. చంద్రప్రభ బెదిరింది మీదపడతాయని. శివరాం అడ్డువచ్చి ప్రసాద్ ను పంపించేశాడు దూరంగా.

పాలేరు, వాడి భార్య గడ్డిమోపు ప్రక్కగా కూర్చుని, గడ్డిపరకలు పళ్ళ మధ్య నొక్కుతూ ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు.

'చేపలను చూసి బెదరడ మెందుకూ... నీళ్ళే మీవాళ్ళనుకున్నాయి...!' చంద్రప్రభ ఓరగా చూసి నవ్వింది.

'నీ నవ్వే చేపల్లా ఉంది!'

చంద్రప్రభ సిగ్గుగా తలవంచుకుంది.

పిల్లకాల్వ గట్టుదగ్గర కూర్చున్నా రుయిద్దరూ.

'చంద్రప్రభా! మీ నాన్న గారితో చెబుదామనుకుంటున్నా.... తాంబూలాలు పుచ్చుకుందామని!'

చంద్రప్రభ ఒకక్షణం మెరుపులా చూసింది శివరాంవైపు. ఆనందం పట్టలేకపోయింది. అక్కడనుంచి గబుక్కున లేచి తల్లి దగ్గరకు వెళ్ళిపోయింది నవ్వుకుంటూ.

కుమార్తె తీరుని తెలిసిన సురంగేశ్వర్రావు గారు, కామేశ్వరమ్మ శివరాంగురించే ప్రస్తావించుకుంటున్నారు. చంద్రప్రభ తల్లి చెవిలో గుసగుసలాడింది. వచ్చిన కార్యం సంపూర్తి అయ్యిందనుకుంది కామేశ్వరమ్మ. తాను రెండురోజుల్లో అన్నామలై నగరం చిత్రకళారాధకుల మహాసభకు వెడుతున్నానని తిరిగి రాగానే తాంబూలాలు పుచ్చుకోవచ్చని శివరాం సురంగేశ్వర్రావుగారికి చెప్పేశాడు.

> భార్యాభర్తలు ఏదో చిన్న మాటమీద పోట్లాడుకున్నారు. తర్వాత కొద్దిసేపటికి భర్తే శాంతించి ఇవాళ్ల రాత్రికి ఏం వండుతున్నావ్ ప్రియా! అన్నాడు. ఆమెకు కోపం తగ్గలేదు కాబట్టి "విషం" అని కసురుకుంది. సరే నీవొక్కదానికి మట్టుకే వండుకో, నాకు ఆకలిగా లేదు అన్నాడు భర్త.
>
> మారుతి.

ప్రసాద్ గేదెమీద ఎక్కి సవారి చేస్తున్నాడు. పాలేరు ప్రక్కనుంచి నడిపిస్తున్నాడు.

తెచ్చిన పళ్లు తిని, మరోగంట పేకాట ఆడుకుని అందరూ గృహోన్ముఖులైనారు.

కారు ఇంటిదగ్గర ఆగగానే చంద్రప్రభ పరుగులో రాణి గదుల్లోకి పోయింది. శివరాం కొన్నిప్పు ప్రసాద్ తో కబుర్లు చెబుతూ బయట నిలుచున్నాడు కాని రాణి జాడ కనిపించలేదు శివరాంకు. సురంగేశ్వర్రావుగారి వద్ద సెలవు తీసుకుని నిరాశగా వెళ్ళిపోయాడు శివరాం.

శివరాం అన్నామలైనగరం చేరాడు. చిదంబరం స్టేషనులో దిగగానే వాలంటీర్లు సాదరంగా కార్లలో ఎక్కించుకుని విశ్వవిద్యాలయంలోని విద్యార్థి హాస్టలులో ఏర్పాటు చేసిన తన బసచూపించారు. రాత్రి రెండు గంటలకు చేరి నిద్రపోయాడు తన బసలో శివరాం. ఉదయమే లేచి స్నానాదికాలు చేసుకుని వెళ్ళాడు మహాసభలకు. వచ్చిన కళాకారులంతా కనిపించారు. పేర్లు వినడమే కాని ప్రత్యక్షంగా చూడడమదే ప్రథమం శివరాంకు. కలుసుకున్న ప్రతివ్యక్తి ఏదో నెపంమీద పలకరించుకుని పరస్పరం పరిచయం చేసుకుంటున్నారు. భారతీయ చిత్రకళా ప్రతిభ అంతా శరీరాలతో ఆ విశ్వవిద్యాలయంలో నిండినట్లయింది.

మహాసభలు ప్రారంభించారు చిత్రకళానైపుణ్యం తెలిసిన ఒక ప్రముఖ రాజకీయవేత్త. పుష్టిగల రుచికరమైన భోజనాలు ఏర్పాటుచేశారు. మూడురోజులు చిత్రకళలోని అభ్యుదయ పురాతన రీతులగురించి చర్చలు జరిగాయి. శివరాం తన నూతన ప్రయోగాలగురించి వ్యాసం చదివాడు. ప్రముఖ విమర్శకుల మన్ననపొందింది అతని రచన.

చిత్రాల ప్రదర్శన ఏర్పాటైంది. అభ్యుదయ రీతుల్లో అత్యద్భుత సుందరవర్ణ, లయలతో కూడిన దృశ్యాలు ప్రదర్శించారు. ప్రపంచమంతా... చిత్రాల చిన్నరూపాలు దాల్చి చిత్రప్రదర్శనశాల గదులలో ఇమిడిపోయింది.

శివరాం దృష్టిలో రాణి మెరిగింది. ఆమె పురాతనచిత్ర ఒక్కసారి తలపోశాడు శివరాం. చిదంబరంలో నటరాజదేవాలయం దర్శించాడు. నటరాజమూర్తి తాండవనృత్యంలో కనిపిస్తున్నాడు. ఒకభక్తురాలి కోరికను పరమేశ్వరుడే మన్నించాడు. మద్రాసులో దిగి మహాబలిపురం దర్శించాడు. కొండపై

మీద చెక్కిన మహాభారతగాథల శిల్పాలు చూసి. పంచపాండవుల రథాలు పరీక్షించి, యిసుక తిన్నెల, ఈలచెట్లమధ్య విశాలంగా స్వేచ్ఛగా శయనించాడు. సముద్రఘోషకు చలనం లేక ప్రశాంతంగా శయనిస్తోంది విష్ణుమూర్తి విగ్రహం. కొండరాళ్ళమీంచి గుముకుతూ సముద్రతరంగాలు శిల్పాలయంలోకి ప్రాకుతూ, పరిశుభ్రం చేస్తున్నాయి. కుర్రాళ్లు అమ్ముతున్న శంఖాలు కొంటున్నాడు శివరాం.

ఆ ప్రశాంత నిర్మల ఏకాంత ప్రాంతంలోని భీకర సముద్రగర్జనల గంభీర ఘోషలో ఆనందిస్తూ నిలుచున్నప్పుడు. అనంతమైన జగతి కంటిముందు కదిలి సామాన్య మానవుల సమస్యల విలువలు బహుశా అనంతసముద్రంలోని ఒక నీటిబిందువుకు సమాన మనిపించింది శివరాంకు.

మద్రాసులో మరికొన్నిరోజులు మనస్ఫూర్తిగా గడిపి, శివరాం యిరవైరోజుల ప్రయాణం తర్వాత యిల్లు చేరుకున్నాడు. పేరిశాస్త్రి వచ్చి తాంబూలాలు పుచ్చుకోడానికి నిర్ణయించిన తేదీ చెప్పాడు పేరిశాస్త్రితో వెళ్ళి శివరాం కురంగేశ్వరరావుగారింటినుంచి తాంబూలం అందుకున్నాడు. త్వరలో శుభలగ్నం నిర్ణయించమని పేరిశాస్త్రిమీద బాధ్యత పెట్టారు కురంగేశ్వరరావుగారు.

ఆ సాయంత్రం సినిమాకి వెడదామని ప్రతిపాదన పెట్టింది కామేశ్వరమ్మ. అందరూ బయలుదేరారు. చంద్రప్రభ రాణినికూడా రమ్మని బలవంతపెట్టింది నుకూచి తగ్గి వాంతోజాలి వా గడవంకె నే నెంగుకు సినిమాకని రాణి కదలలేదు

తెలుగుసినిమా కథ కోలేటి చెంతాడులా సాగిపించి మూడుగంటలు తీసుకుంది అఖరవడానికి. పేరిశాస్త్రికి, ఆడవాళ్ళకు, ప్రసాదుకు సినిమా బాగా నచ్చింది శివరాం, కురంగేశ్వరరావుగారు సినిమాలోని ప్రతి సంఘటన తీవ్రంగా విమర్శించారు ప్రతిపక్షం సమర్థించింది. ఆ ఘర్షణల రొదతో కార్లు యింటికి చేరాయి

రాత్రి కురంగేశ్వరరావుగారి యింట్లో అంతా భోజనాలు ముగించారు. శివరాం వెడతానంటూ లేచాడు.

“ఈ రాత్రి ఒంటరిగా పోయి యింట్లో పడుకోవటమెందుకు. మా యింట్లో విశ్రాంతి తీసుకోవోయ్! పొద్దున్నే కాఫీ తీసుకువెళుదువుగాని” అన్నారు కురంగేశ్వరరావుగారు. ప్రసాద్ ఉండమని బలవంతపెట్టాడు. కామేశ్వరమ్మకూడా పట్టుపట్టింది

కాస్సేపు కూర్చుని నిద్రయిందమనుకున్న భార్యతో కబుర్లు చెప్పుకోవోయ్” పేరిశాస్త్రి ఛలోక్తి విసిరాడు. శివరాం ఆగిపోడానికి అంగీకరించాడు. కాని పేరిశాస్త్రి తనకుటుంబ రక్షణ బాధ్యత శివం మీద యింటికి చేరుకున్నాడు.

వేసవినాటి చల్లగాలి ప్రసరిస్తోంది. చంద్రుడు తనవంతు వెన్నెల వెదజల్లుతున్నాడు.

ఆరుబయట, బంగళాగోడ ప్రక్క కాంపౌండులో శివరాంకు, బంగాళా ఎదురు కాంపౌండులో చంద్రప్రభ, ప్రసాద్‌కు, బంగాళాముందు వరండాలోను కురంగేశ్వరరావు దంపతులకు ప్రక్కలు అమర్చారు నౌకరు.

చంద్రప్రభతో శివరాం కబుర్లు చెబుతూ కూర్చున్నాడు.

‘నువ్వు యిక్కడ ఉన్నావని తెలియక చంద్రుడు అనవసరంగా వెన్నెల వృథా చేసుకుంటున్నాడు” అన్నాడు శివరాం.

విని చంద్రుడు తారతో బీచ్‌లో షికారు చేస్తున్నాడు మా తారా! ”శివరాంకు పోటీగా చంద్రప్రభ చంద్రుణ్ణి వర్ణించింది

చంద్రప్రభ గేయాలు పాడింది.

శివరాం హాయిగా విన్నాడు.

శివరాం ప్రక్కమీద ఒరిగేటప్పటికి పన్నెండుగంటలయింది. వరండాలోంచి కురంగేశ్వరరావుగారి గుర్రు వినిపించింది.

నిర్మల పవనంలో హాయిగా నిద్రపట్టింది శివరాంకు. కలలో రాణి మెదలింది...కన్నీటితో కనిపించింది ... మసూచితో ముఖం అంతా గుంట్లు తేలి నల్లగా కనిపించింది అసహ్యంగా...వచ్చి కాళ్ళదగ్గర మంచంమీద కూర్చున్నట్టనిపించింది ... శివరాం ఉలిక్కిపడి లేచాడు.

శివరాం పాదాలకు రాణిచేతులు తగులుతున్నాయి. పాదాలమీద నీటి బిందువులు నిలిచాయి. శివరాం ఉలిక్కిపడి లేవగానే రాణి చటుక్కున వెనుదిరిగి వెక్కివెక్కి ఏడుస్తూ నిలుచుంది.

రాత్రి మూడు గంటల సమయంలో యీ సన్నివేశం చూసి శివరాం తొట్రుపాటు చెందాడు...చంద్రప్రభ చూస్తే...

చంద్రప్రభ తన మంచంమీద దూరంగా గాఢనిద్రలో కనిపించింది

మునుపటి అనురాగం ఒక్కసారి విజృంభించింది శివరాంలో. లేచి నిల్చున్నాడు.

రాణి కొంగులో ముఖం దాచుకుని హీనంగా గద్గద స్వరంతో ‘బావా!’ అని మూల్గింది.


శివరాం ఆ మాటవిని చకితుడైపోయాడు. అతని శరీరమంతా కంపించిపోయింది. మనస్సులో పాతుకుపోయిన అనుమానాలన్నీ వెలి విరిశాయి చిన్నతనం నాటి చిత్రాలు జ్ఞప్తికి వచ్చాయి.

రాణి గబగబ నడిచింది తన గదులవైపు. శివరాం ఆమె వెనుక నడిచాడు తొట్రుపాటుతో. రాణి తన గదిముందు ఆగింది.

‘శారదా!’ శివరాం స్వరం వణికింది.

‘అవును! ... శారదనే ... నన్ను క్షమించు బావా!’ వెక్కి వెక్కి ఏడ్చింది ఆమె

శివరాం బాధగా నిట్టూర్చాడు



చిత్ర: శి. సత్యనారాయణ, జగదల్‌పూర్

ఆన్వేషణ

'ఎందుకు యింతకాలం చెప్పలేదు?' శివరాంవు మాటలు బరువయ్యాయి.

'నన్ను క్షమించు బావా...అంతే నేను కోరేది!'

ఆమె మసూచి ముఖంలో తేరిన మచ్చల్లో తేలుతున్న కన్నీటి బిందువులు వెన్నెట్లో మెరిశాయి. పెదాలు బిగపట్టి, దుఃఖం ఆపుకుంటూ తడిసిన కంటి రెప్పలు నిమీలితం చేసి తల దించుకుంది కుములుతూ.

'వెళ్ళు బావా... ఎవరైనా చూస్తారు!" లోపలికి పోయింది ఆమె. శివరాం ఇంకా ఏమిటో మాట్లాడాలనుకున్నాడు, కాని నోరు పెగలలేదు.

"రేపు ఒకసారి మా ఇంటికిరా శారదా! నీతో మాట్లాడాలి" అన్నాడు కంగారుగా.

'అల్లాగే!' అంటూ ఆమె తలుపులు మూసుకుంది.

గదిలోంచి ఆమె రోదనలు వినిపించాయి శివరాంకు.

తోటలోని చెట్లు, పొదలు వెన్నెల్లో చీకటి గుహలు ఏర్పరచుకుని నిద్రిస్తున్నాయి. ఎదురుగావున్న ఇళ్ళు నిశ్చలంగా నించున్నాయి పాలిపోయి, అస్తమిస్తున్న చంద్రుడిలా.

చంద్రప్రభ పడుకున్న వైపు చప్పుడు వినిపించింది. శివరాం గబగబ తన మంచం చేరి ఒరిగాడు నిద్రపోయినట్లు. చంద్రప్రభ మరచెంబులోని నీరు గ్లాసులో పోసుకుని త్రాగి మళ్ళీ నిద్రపోయింది బద్ధకంగా.

శివరాంకు మనోవ్యధతో నిద్రపట్టలేదు. రాణి శారదగా మారిపోయింది. ఏ స్త్రీవల్ల భగ్నప్రేమ కలిగి తానింత ఔన్నత్యని వచ్చేడో ఆ స్త్రీ తనతప్పు క్షమించమంటూ కనిపించింది. ఆ స్త్రీ ఇంక జీవితంలో కనిపించదని నిరాశ చెనుకున్నాక తన బ్రతుకులోని నిజమైన సమస్య యిప్పుడే ఉద్భవించిందనుకున్నాడు శివరాం.

నిద్రచెడిన బడలికతో ప్రొద్దున్నే లేచి కాఫీ త్రాగి, అందరివద్ద మామూలుగా సెలవు తీసుకుని పరమేశ్వరరావు గారి యింటినుంచి నిష్క్రమించాడు శివరాం.

మధ్యాహ్నం రాణి మామూలు దుస్తులతో నిరాడంబరంగానే శివరాం యింటికి బయలుదేరింది. చంద్రప్రభ అడిగింది ఎక్కడికి వెడుతున్నావని. తోటిపంతులమ్మ రమ్మంటే నాంపల్లి వెడుతున్నానంది. చంద్రప్రభ కూడా వెంట వస్తానని బయలుదేరింది. "మేమిద్దరం కలిసి మరోచోటికి పోవాలి... నువ్వువస్తే బాగుండదు!" రాణినవ్వింది. ఆమె మాటల్లోని అభ్యంతరం గ్రహించి చంద్రప్రభ ఆగిపోయింది.

శివరాం తీవ్రంగా ఆలోచిస్తూ సిగరెట్టు కాలుస్తూ యింట్లో కూర్చున్నాడు. నల్లపిల్లి తదేక దీక్షగా అతనివైపు చూస్తూ విచారంగా కూర్చున్నట్లుంది.

రాణీ లోనికి వచ్చింది.

ఆఫీసుగది వదిలి లోపలిగదిలోకి నడిచాడు శివరాం. రాణి అతన్ని అనుసరించింది. గోపీ ఆఫీసుగదిలో కూర్చున్నాడు.

ఇద్దరూ మౌనంగా రెండు నిమిషాలు కూర్చున్నారు.

రాణి తలదించుకుని, దుఃఖం ఆపుకోలేక కన్నీరుకారుస్తూ, నేలమీద వ్రేలుతో రాస్తోంది.

'శారదా! ఇక్కడి నీ ప్రవర్తన కొంత తెలుసు...నిన్ను గురించి నేను బాధపడిన దినాలనేకం. నిన్ను రాణిగా చూసినప్పుడే నీ ప్రవర్తనలో ఏదో నిగూఢ రహస్యమున్నదన్నట్లు అనుమానించాను...నీ గత చరిత్ర అంతా స్పష్టంగా నాకు వినిపించాలి.'

'ప్రయోజనం?'

'నా బ్రతుకు సమస్య పరిష్కరించుకోవాలి!' శారద నీరసంగా నవ్వింది. చీర కొంగుతో కన్నీళ్లు తుడుచుకుంది.

'మాధవరావు నన్ను పెళ్ళి చేసుకుంటానని వాగ్దానం చేశాడు. నాగరికత మోజులో నవ మన్మథుడిలా కనిపించిన మాధవరావును నమ్మి నీకు ద్రోహం చేశాను...అందంలో, ధనంలో, తెలివిలో నీకంటె వెయ్యిరెట్లు మిన్నగా కనిపించాడు నా కళ్ళకు. మా పెళ్ళి ముహూర్త నిశ్చయానికి ముందు అతన్ని కలుసుకుని మద్రాసు పారిపోయాం. అప్పటికి మా పెళ్ళి యిష్టం లేని తన తల్లిదండ్రులను తర్వాత మెల్లిగా సమాధానపరుస్తానన్నాడు. వెయ్యిరూపాయిలతోడు తీసుక వచ్చాడు... మూడు నెలలు సుఖంగా గడిపేము ఒక హోటల్లో... ఎప్పుడూ కలిసి తిరిగేవాళ్ళం... కంచి పోయి దేవాలయంలో పెళ్లి చేసుకుందామన్నాడు మాధవరావు ఒకరోజు... ముహూర్తం నిశ్చయించుకు వస్తానని ఒంటరిగా బయటికి వెళ్ళాడు...అంతే తిరిగి...రాలేదు...

అప్పటికే గర్భందాల్చాను ... మాధవరావు చేసిన మోసం నేను నీకు చేసిన ద్రోహానికి సరైన న్యాయమనుకున్నా...నా విధికి విలపించా ... తిరిగి మీ ముందు ముఖం చూపదలచుకోలేదు ... అజ్ఞాతంగా ఒంటరిగా బ్రతికి జీవితమంతా ఏడ్వాలనుకున్నాను ... జీవితంలో చేసిన తప్పు చాలకుండా, గర్భం ఛిద్రం చేసుకుని శిశువుని హత్యచేసే నేరం కూడా జరపడం ఘోరమనిపించింది ... మిగిలిన డబ్బుతో హోటలు విడిచాను ... కంపెనీలో చిన్న ఉద్యోగం దొరికింది...కానిగూడకట్ల మగవాళ్లు వెన్నంటారు ... ఆ ఉద్యోగం విడిచి సంసారుల యిళ్ళల్లో దాసీగా చేరాను ... గృహస్థులు నన్ను చూసి చెడ్డగుణం ప్రదర్శించారు.. కూరలమ్ముకుని బ్రతికాను కొన్నాళ్లు ... నిమ్నజాతులు నన్ను నీచంగా శీలం భంగపరచ ప్రయత్నించారు. మద్రాసు విడిచి రైలు ఎక్కాను ... నెల్లూరు రాగానే ప్రసవవేదన కలిగింది. దిగిపోయాను...స్టేషనుదాటి నడిచాను ఫర్లాంగు ... ప్రసవవేదన పెరిగింది ... కూలివాడు దారిన పోతున్నాడు.. ధర్మశాల ఏదైనా ఉందా అని అడిగాను... మరుక్షణంలో నే గబగబ నడిచి దారిప్రక్క గుడిసెలో ఒరిగిపోయాను...మగశిశువు ... కలిగింది...ఆ కూలివాడు నా చరిత్ర విని జాలిచూపి యింటికి తీసుకుపోయాడు... కొన్నాళ్ళు వాళ్లతో పాటు గడిపాను... వాళ్లతో పాటు కూలిచేశాను...అక్కడకూడా మగవాళ్ళు వెన్నంటారు...పాపం! కూలివాడు మంచిగా మర్యాదగా చూచేడు నన్ను...పిల్లవాణ్ణి బాగా లాలించేవాడు, తనకు పిల్లలు లేక...అది అతని భార్యకు నచ్చలేదు...నామీద మమత చూపుతున్నాడని అసూయపడింది...ఆ విషయం గ్రహించేను ...బిడ్డతో కదిలే అవివాహిత స్త్రీకి సమాజంలో స్థానం లేదని, పిల్లవాడిని అక్కడే నిర్దయగా వదిలేసి ఒంటరిగా యీ క్రొత్త నగరం వచ్చేశాను!' శారద నిట్టూర్పులతో ముఖం దించుకుంది.

శివరాం సిగరెట్టు నుసి రాలుస్తూ వెలుగుతోంది పొగలతో.

నల్లపిల్లి ఆమె కథ వింటూ కూర్చుంది మౌనంగా ముఖం బాధగా చిట్లిస్తూ.

'నగరం వచ్చేక భోగం కొంపలకు రిక్షావాడు మోసం చేసి తీసుకుపోయాడు... అక్కడ ప్రథమంగా నిన్ను చూసి గాభరా పడ్డాను......నువ్వీనగరంలో ఉంటావని ఎప్పుడూ అనుకోలేదు... మొదట నువ్వో కాదో అనుకున్నాను...చివరకు అస్థిర నిశ్చయంలో నేనుండిపోయాను...నాటకాలలో బాగా పోల్చాను......క్రైస్తవ స్త్రీగా నా నైపుణ్యం అంతా ఉపయోగించి ప్రవర్తించాను...మనం కలుసుకున్న ఆఖరి రోజు నన్ను గురించి చెప్పుకుందామనుకున్నా... ద్వంద్వార్థంతో నన్ను క్షమించగలవా అని ప్రశ్నించాను...నువ్వు మౌనం వహించావు. ...నా అహంభావం దెబ్బతింది...అవమానం భరించలేకపోయాను...నాటకాలలో మసిలి నా శీలం చెడగొట్టుకోలేదు...అందరితో చనువు పెంచుకున్నా...అందర్నీ ఆకర్షించి ధనం సంపాదించేదాన్ని... మరియమ్మ బ్రతుకు నాకు పెద్ద బరువు అయిపోయింది. ఆ పరిస్థితులలో ఆమె నాకు తప్పనిసరిగా తల్లిగా ఉంటే గతి పట్టింది నాకు... మగ

(44-వ పేజీ చూడండి)



పెదవారి-

"హం కష్మీర్ సే ఆయే హై..." కోకిలలా పలికిందామె. హృదయంపై పూలజల్లు కురిసినట్లయింది కారు మేఘాలలో తళుకుమన్న విద్యుత్ కాంతిలా నవ్విందామె. సొట్టలుపడ్డ ఆమె బుగ్గల ప్రక్క యింద్రధనుస్సు వెలివిరిసింది. ధవళమైన మల్లె మొగ్గలు విచ్చుకున్నాయి.

కాశ్మీరువాళ్ళు యెంత అందంగా ఉంటారు!

"సోడా పానీ పిలావి నా!..." ఉలిక్కిపడి, కళ్ళు విదిలించుకొని, కండ్లు తెరచుకొని గ్లాసుతో నీళ్ళందించాడు. శంఖంలాంటి ఆమె గొంతులో నీళ్ళగుటకలు అల్లా కదులుతూ, జారిపోతున్నాయి.

"ఈ పిల్ల ఏమవుతాడు?"...

"తమ్ముడు..." అంది. ఎక్కడనుండి వచ్చారో, ఎందు కొచ్చారో, ఎవరెవరొచ్చారో, రాక కారణమేమో, ఎక్కడున్నారో, కథా కమామిషు అంతా కనుక్కున్నాడు.

"ఎంత కమ్మగా మాట్లాడుతుందామె"— అనుకున్నాడు.

"ఇహ హం పోవాలి..." లేచింది. అతగాడికేదో విభ్రాంతం ఏర్పడ్డట్లు అయింది. సంబాళించుకొని :— "వంద రూపాయిల కాగితం మార్చాలి. సాయంకాలం రాగలరా?..." వంకరగా అన్నాడు.

"అచ్ఛా!..." అందామె. పోబోతోంది.

"కాఫీ తెప్పించేదా?..."

"హం తయ్యార్. షుగర్ చాయ్" అని కూర్చుంది.

పర్సులోంచి ఉన్న అర్ధ తీసి తమ్ముడు కుర్రాణ్ణి పంపాడు.

ఆ తమ్ముడు కుర్రాడు వెళ్ళాడు. ఎండలో తారురోడ్డుమీద నడుస్తున్నాడు. కాళ్ళు లాక్కుంటూ చాయ్‌మీద దృష్టితో నడుస్తున్నాడు. వెళ్ళి రెండు టీలకు, ఒక కాఫీకి ఆర్డరిచ్చాడు. ఇచ్చి కుర్చీలో కూలబడి సేదతీర్చుకుంటున్నాడు గ్లాసెడు నీళ్లు గడగడా త్రాగేశాడు. గడియారం కేసి చూస్తున్నాడు. అది టకటక నడచిపోతోంది ఇంతలో సప్లయి కుర్రాడు వచ్చాడు. ఇవపకున్నంలో మూడు పెట్టుకొని మూతలు వేసుకొని బయలుదేరాడు.

తమ్ముడు కుర్రాడు, ఫ్లాస్ సప్లయి కుర్రాడు నడచారు

అతడు, ఆమె అదోలా చూసుకున్నట్లనిపించింది. త్రాగే కాఫీ తియ్యగా లేదతనికి. చప్పగా— కాదు— చేదుగా కూడా ఉంది.

వెళ్ళిపోయిందామె

అతడు అలానే నిలబడి చూస్తున్నాడు.

సత్యంవళ్ళు గగుర్పొడిచింది.

తండ్రి వ్రాసిన ఉత్తరం విప్పాడు.

"యౌవ్వనంలో ఉన్న నిన్ను కొడుకుగా గాక మిత్రునిగా సలహాలడుగుతున్నాను..." అన్నాడు మధ్యలో ఆ బడిపంతులు.

"మీ అమ్మకు జబ్బు మళ్ళీ వచ్చింది. ఇన్ని శాస్త్రపరిశోధనలు జరుగుతున్నాయి గాని, మానవాభ్యుదయానికి గాక, మారణహోమానికే దారితీస్తున్నాయి. ఉబ్బసానికి సరైన మందెవడూ కని పెట్టలేకపోయాడు. అలానే క్షయ, వ్రణం మొదలైనవి తీవ్ర విహారం చేస్తూనే ఉన్నాయి. కాని మన వాళ్ళు యీ గోళాన్ని వదలి, పరగోళాలను పరిశీలిస్తున్నారు.

"ఆమె నిను పెండ్లి చేయాలంటుంది—" ఆగిపోయాడు సత్యం.

"ఆమె నీకు చాలా సంబంధాలు చూస్తోంది. పెద్దవాడివేమో, నీమీద పిచ్చి



[illegible]

స్రావు దానికి. ఇప్పుడున్నవాళ్ళు చాల కష్టాల్లో యింకోపిల్ల రావాలంటుందామె. సంతానంవల్ల, జబ్బువల్ల మనిషి క్షీణించి పోయింది. ముసలిదానిలా అయింది ఆ పేకార్కెలామెలో.

"ఆమె ఉద్దేశ్యం మంచిదే. కాని చదువు అయి, ఓదారిన పడ్డాక వివాహం ఉత్తమమని నా ఉద్దేశ్యం—అనుభవంకూడాను. అయితే నాకు యిష్టంలేదనుకోకు సుమా! శుభకార్యం కొవద్దని, కోడలు రావద్దని బహుశా ఏ తండ్రీ కోరుకోడు. కాని నీ యిష్టం కావాలి నిర్ఘటంగా వ్రాయి. ఇది నీజీవితసమస్య.

చంటిపిల్లకు లివరంటాడు డాక్టరు.

వేణుకు పత్యం పెట్టాము. సుబ్రాడు చిక్కిపోయాడు.

శారద, సరోజిని రాధ కులాసాఉన్నారు.

రంగడు సుబ్బారావు. రాజా బాగున్నారు చదువుకుంటున్నారు.

మీ అక్క పురిటికివస్తుందట. దానికిది నాలుగో కాన్పు.

మీ అమ్మ మొన్ననే నీళ్ళుపోసుకుంది. పైగా ఉబ్బసం.



డబ్బు అందలేదు. అందువల్ల ఆలస్యమయింది. ఇవ్వాళే మరొకరిదగ్గర చేబదులు తీసుకొని యిది పంపుతున్నాను.

నీ క్షేమం వ్రాయి. బాగా చదవాలి. ఫస్టులో రావాలి. అదే నా ధైర్యం

శారద పెద్దదై రెండేళ్ళైచిల్లరయింది. ఏమైనా దానివివాహం యీ యేడు చెయ్యాలని విశ్వప్రయత్నం చేస్తూ ఉన్నాను. నాకేమీ తోచటం లేదు. ఈ ఏడైపోతే, నువ్వే నన్నా ఉద్యోగంలో చేరితే, చన్నీళ్ళకు వేన్నీళ్ళవుతాయని నా ధైర్యం.

కొలువులో నువ్వొచ్చిన తరువాత మిగతావి మాట్లాడుకుందాం. ఏమైనాయిద్దరాడపిల్లలు పెద్దవాళ్ళయి, పెండ్లికాకుండా యింటిమీద ఉండిపోయారు. ఈ రెండూ ఒక్కసారి లాగేస్తే బాగుంటుందేమోనని ఊహిస్తున్నాను కాని—

చిరాయువులు—వెంకటాద్రి".

ఉత్తరం మడిచి సత్యం పిచ్చిగా ఆలోచించాడు. "అమ్మకు నిజంగా పిచ్చిప్రేమ." ప్రతిధ్వనిస్తోంది తని హృదయంలో.

గుండె ఝల్లుమన్నది. తమ్ముడుసుబ్రాడు, కాశ్మీరీ రాణే వచ్చేస్తున్నారు. ప్రొద్దున వందరూపాయల కాగితముందని చెప్పేశాడు.

మరిప్పుడేం చేయటం? గబగబ బట్టలు వేసుకున్నాడు. వాళ్ళు అరుగెక్కుతూ ఉంటే, ఇతను దిగేట్టు తయారయ్యాడు.

"హాం ఆయే హై..."

"కశ్మీరీ రాణీ!..." అంతానవ్వుకున్నారు.

"హాం చాయ్ పీనా" అంది.

చచ్చాంరా దేముడా! ఉన్న అరపావడంతో జేబు బహు తేలిగ్గా ఉంది. "నేను కాస్త తొందరగా వెళ్ళాలి" అని దిగుతూ, వెనక్కి తిరిగి "అప్పుడు నేను త్రాగించాను. ఇప్పుడు నువ్వు..."

"నేను." ఫకఫక నవ్వింది.

"మరి—" ఏదో అనబోయింది. టక్కున అందుకొని సత్యం అన్నాడు. "సాయంకాల మన్నాగా! ఇప్పుడే బయలుదేరుతున్నారూ!..."

"అచ్ఛా!"అంటూ వెళుతూ, దార్లో వెనక్కి చూచింది.

వాణ్ణి తీసుకుని రాకన్నట్లు తమ్ముడు సుబ్రాణ్ణి చూపి చేత్తో సంజ్ఞ చేశాడు.

ఒక్కసారి నోరువిప్పి, కండ్లు తెంచి "ఆఁ" అంటూ గుక్కెడు గాలి పీల్చుకుందామె.

కళ్లు సుళ్లు తిరిగాయి కుర్రాడికి.

* * *



పెడదారి

నెత్తిన గుడ్డ వేసుకొని, చెప్పులరిగేటట్లు తిరిగాడు. కాష్మీరీ పాపం వచ్చి ఉంటుంది. కోతలైతే కోశాడు గాని, … నీ లేదు చేతిలో. అడిగిన మిత్రుణ్ణి అడక్కుండా అడిగాడు. ఎన్నడూ అడగనివాళ్ళను, అడక్కూడనివారిని, కొత్త ముఖపరిచయం పొరపాటున అయినవాళ్లను - అందర్నీ అడిగాడు. లాభం లేకపోయింది. ఆ పంపే తండ్రి ఒక్కరోజు ముందు పంపితేనేం!

చటుక్కున ఆలోచన వచ్చింది. గబుక్కున పరుగెత్తాడు.

“సార్!...” గుమ్మంలో నిలబడి పిలిచాడు.

“లోనికి రాండి...సుబ్బా!...ఏం సత్యం!” అన్నారు అధ్యాపకులు.

ఉత్తరం చూపి; అందు ముఖ్యవిషయం చదివి; “హోటలువాడు చాలా నీచంగా మాట్లాడాడు సార్! రేపు రాగానే మీకిచ్చేస్తాను. ఎంతో వట్టు సార్! మా నాన్న చిన్న బడిపంతులు. చేతిలో లేక కొంచెం ఆలస్యం చేసారు సార్! అన్నం వాడిక పెట్టడు. చాలా కష్టపడి, అడుగుతున్నాను...”

ఆ సారు క్షణమాలోచించి పదిరూపాయలిచ్చారు.

తన నటనకు, తనమాటకారితనానికి, అతడు వల్లోపడ్డందుకు, కాష్మీరీ జ్ఞాపకం రాగా, డబ్బుతో జేబు బరువై, దిగులు కరువై వగలు పెరిగి, వళ్లు కరిగి, అడుగు లరఫర్లాంగులో వేసూ పోడిపడాడు.

కాష్మీరీ తమ్ముడి స్రాడిలో అరుగు దిగబోతూ ఉంటే తనిక్కాడు. మూడు చాయ్‌లను ఆర్డరిచ్చి మ్రసుంకను పంపించాడు.

తను, తన సంసారం, స్థితి. చదువు, బీదరికం— అన్నీ, ఏం గుర్తులేవు. రావు కూడాను.

“మీనాకుమారి, కాదు వహీదా—కాదు- వానీ ఏదో స్టారులాంటి దివ్య సుందర విగ్రహం. అలా ఎదురుగా ఉంది.

మాటలు పెగలని మూగవేదన.

విద్యుత్తు వంటిమీద విరుచుకుంటోంది.

* * *

ఫిబ్రవరి నెల మధ్యభాగం. ఎండాకాలం మండిపోతోంది. ధగధగ మెరుస్తూ, తారు రోడ్డుమీద ఉరకలు వేస్తోంది ఎండ. పత్రవిక్రేతలు ఆ ఎండలోనే ఎరుగుతున్నారు. ఎండా, వానా, చలి ఇలాంటి వాటి లెక్కలేదు. చీకూ చింతా లేని ప్రాయం. ప్రొద్దున్నే చద్దన్నం తింటేచాలు. దండిగ దంచేసి మెండుగా ఎగిరేస్తారు. మళ్ళీ అలయే పర్యంతం ఇల్లూ వాకిలి పట్టరు.

ప్రొద్దుటి బడులు. మధ్యాహ్నం భోంచేసి నిద్రకుప్రక్రమించారు పంతులుగారు. ఎట్లా పట్టుతుందో నిద్ర చూసావన్నట్లు చంటిది కేరి కేరి మంటూంది. దానికి లివరు. అది యీ జన్మలో నయం కాదు. చేతుల్లో ఆగదు పిల్ల.

శారదను ఎలా పెండ్లి చేయటమా అని ఆలోచిస్తున్నాడు. సరోజినికూడా పెద్దది వచ్చింది, వీళ్ళకు సంబంధాలు ఎలా తేవటం? ఈ ఆడపిల్లలు యిట్టే ఎదిగి అట్టే తయారయి కూర్చుంటున్నారు. పోనీ చదివిద్దామన్నా మొగవాణ్ణే చదివించలేని తను, ఆడపిల్లల్ని చదివిస్తాడు! డబ్బో! డబ్బంటే గుర్తొచ్చింది అతనికి. మన కత్యవసరమై, మనదగ్గర డబ్బు లేనపుడు, ఉన్నవాడి దగ్గర కక్కుర్తిపడి అడిగేతీరా, దాన్ని సంపాదించటానికి అరిగే కాళ్లు (చెప్పులుండవుగా!), పడే బాధ, ఎవరైనా దయతలుస్తే (వాళ్లు వట్టిగా దానం యిచ్చినట్టే కలిగే సంతోషం) తెల్లవారి నుండే వారు తమ బాకీలు హెచ్చరిస్తూ ఉంటే పెట్టే అనుదపుముఖం, వచ్చినా అయినా తీర్చాలి—అని కలిగే ఉక్రోషం, తీర్చలేక పడే అవమానం,— ఇత్యాది తిరుగుతున్నాయతని బుర్రలో. సత్యానికి మొన్న ఆ యాభై పంపటానికి తల తిరిసింది. ఏమైతే నేం, యీ నెల వాడు ఫస్టులో ప్యాసవుతాడు. మరి వాడు సెకండులో ప్యాసవటం యింతవరకు లేదు. వాడి చదువుకు స్వస్తి చెప్పబోయేసరికి సారంతా లబోదిబోమంది. మొత్తంమీద తిలా కొంత సహాయంచేసినా, తను కొన్ని ప్రయివేట్లకు కుదురుకోవలసి వచ్చింది, ఆ కాస్తా ప్యాసవుతే కళ్ళకద్దుకొని ఉద్యోగం ఎవరుపడితే వాళ్ళిస్తారు. ఎందుకివ్వరు? వాణ్ణి చూస్తేనే యివ్వాలనిపిస్తుంది. చక్కని ముద్రాడు. ఆరోగ్యంగా ఉంటాడు. పిల్లల్ని కంటంలోనే లేదు, పెంచటంలో ఉంది. ముసి ముసిగా నవ్వుకుని. పులకింపుకోగా, పొర్లాడు.

కేరి మంది పిల్ల యిల్లగిరేటట్లు.

"టెలిగ్రాం సార్ !..."

ఇంతవరకు అలాంటిశబ్దం వినలేదతను. ఉత్తరాలే రావు, టెలిగ్రాము తెచ్చేదెవరు? లాగి చెంపమీదకొట్టి, ఆఘమేఘాలమీద తేలియాడుతున్నవాడిని నేలకు విసిరికొట్టినట్లయింది.

చేతులు వణుకుతూండగా విప్పి చదువుకున్నాడు. అంతే! నోట మాటలేదు. నిర్విణ్ణుడయిపోయాడు.

"ఏమండోయ్! ఏం బాధో అర్థం కావటంలేదు. పిల్ల చేతుల్లో ఆగటం లేదండి..." భార్య. క్షణకాలమయిన తరువాత తెలుసుకుందామె—భర్త తన మాటలు వినటంలేదని 'ఏమండీ;...' మళ్ళీ పిలిచింది. గట్టి, గట్టిగా పిలిచింది.

"ఆఁ..." ఈ లోకంలో పడాడు.

"అలా ఉన్నారేమండి!..."

'ఏమిటి?...' అన్నాడు అయోమయం.

"ఆ టెలిగ్రాం ఏమిటండి?"

"............"

"చెప్పరేమండి?..." ఆదుర్దా హెచ్చింది ఆమెలో.

'మన సత్యం!...'

"ఏమయినా అయిందా?..." ముచ్చెమటలూ పోశాయామెకు. క్షణమువుతే కుంపెలు బ్రద్దలౌతాయి కండ్లలో—

"తెలియటం లేదు."

"ఏం తెలియటం లేదండి?..." కంగారు పడ్డది.

"కనపట్టం లేదట."

గొల్లుమందామె, "కాకి కలహం చూచి ఎవరైనా యివ్వలేదుకదా!..." ఏడుస్తూనే అందామె

"కాదు."

'నా కొడుక్కు ఏం అపాయం రాకూడదు ప్రభూ!...'

నలువైపులనుండి నీరత్తి పోసింకా యింట్లో.

మంచిపిల్లవాడి పాఠంలాంటి కొడుకు. చదువుతప్ప మరోధ్యాస లేనివాడు. ఒక్క చెడుగుణం అతన్ని తొంగిచూసి లేదింకా. రాత్రి క గంటలప్పుడేం చేస్తూంటాడని ఎవరినడిగినా. లాంతరుదగ్గర కూర్చుని, బుద్ధిగా చదువుకుంటూవుంటాడు అంటారు. దీకటనో కసరత్తుచేస్తూంటాడు - అంటారు. ఇంకా ఇలాంటివి అంటారు. అంతా అలానే అంటారా గ్రామంతా

ఒక బడిపంతులు క్లాసులో నిద్రపోతున్నాడు. ఈ అదను చూసుకొని పిల్లలంతా గొడవ చేస్తున్నారు. మాష్టరు నిద్రాభంగమయిందని లేచివచ్చి అందరిని వరుసగా బెత్తంతో బాదుతున్నాడు.

అందులో అల్లరిచేయని పిల్లవాడొకడు లేచి నన్ను కూడ ఎందుకు సార్ కొడుతారు. నేను అల్లరి చేయలేదుగదా అన్నాడు. నీకోసం మళ్ళా లేచివస్తానను కొన్నావురా నిద్ర పాడుచేసుకొని అని సమాధానమిచ్చాడా బడిపంతులు తాపీగా.

వేలూరి వెంకటేశ్వర్లు.

* * *

భూమిబ్రద్దలయ్యేట్లు ఎండకాస్తోంది. వేడికి తల మాడిపోతోంది. కాళ్లు కాలిపోతున్నాయి.

తిరగవలసిన చోట్లన్నీ తిరిగాడు వెంకటాద్రి. కలవవలసిన వాళ్ళందర్ని కలిశాడు. అందర్ని అడిగాడు.

గదిలో సామాను ఉంది. పక్కబట్టలు, కట్టుగుడ్డలు అన్నీ ఉన్నాయి. పారిపోయేవాడు యివి తీసుకొనిపోడా? పారిపోడు! పారిపోవలసిన అవసరం వాడికేముంది,

కాదు. ఎవరో ఏదో చేశారు వాణ్ణి. ఆ మాట తలచుకుంటే అతనికి దుఃఖం ఆగటం లేదు. అంతకన్నా వేరే జరగటానికి ఆస్కారం లేదు. "అయ్యో! సత్యం నాయనా!" గట్టిగా గదిలో ఏడిచాడు.

ఇంటికి ఎలా పోతాడు? తల్లికేం చెబుతాడు?

ఋణం తీరిపోయింది. ఉత్తరీయం నోట్లో కుక్కుకొని రోదించాడు. పస్తులుండి పైసపైస దాచి చదివించాడు. బుద్ధిమంతుడు. బలవంతుడు పోయాడు. తన వాడు తనకు కాకుండా పోయాడు. "సత్యం ఎక్కడున్నావురా, నాయనా!"...దుఃఖం ఆగటం లేదు.

చేతులారా ఎంతో ముద్దుగా పెంచుకున్న మొక్కలు ఏనుగుపాదాలతో తొక్కి పారేశారు. పీకిలాగివేశారు. గల్లంతుచేశారు. తనకడుపుమీదకొట్టారు. తనగుండెను బలాత్కారంగాలాగి రాయిమీద రువ్వి, చిప్పచేశారు.

"నా కొడుకు నెవరో ఏదో చేశారు... ఏడి వాడు? ఏడీ?"

* * *

అంతా ఒకటేమాట అనుకున్నారు. అనుకొని, అవరాని మాట. "ఎక్కడో చనిపోయి ఉంటాడు."

వెంకటాద్రి పేపరు పట్టుకొని "ఎవరో, ఎక్కడో, దిక్కు తెలియక చనిపోతే, శవ పరీక్ష జరిపి కాల్చిపారవేసిందట ప్రభుత్వం..." పేపర్లో పడ్డది. ఇంకా ఒక్కరోజు ఉన్నట్లయితే గుర్తుపట్టగలిగి ఉండేవాణ్ణి. నా కొడుకు దిక్కుమాలినచావు చచ్చాడు"

భోరున ఆ యిల్లంతా ఏడుస్తోంది. ఎవ్వరికీ అన్నాలు లేవు, తినాలని కూడా లేదు. అదిమి పట్టినట్లు ఎక్కడివారక్కడే కూలబడిపోతున్నారు. ఇరుగుపొరుగు ఓదారుస్తున్నారు. కర్మపరిపక్వమయింది, ఋణం తీరింది,

పెడదారి

అమ్మాయ్! లే!" ఆ ఇంటివాళ్ళు చూడు! పాపం ఎలా చెదిరిపోతున్నారో!... చలితే వినిపించుకోవాలి. రాతిమనో! ఏడ్చి ఏం ప్రయోజనం! ఎంత రాసిపెట్టివుంటే అంతే జరుగుతుంది... విషాద వేదాంతం ఉపదేశిస్తున్నారు. అర్థరాత్రి శ్మశానవాటికలా అయిల్లు ను లంగులతో రోదనాధరితమయింది. జీవుడు లేని కట్టెలా తయారయింది. ఎండను బ్రద్దలయిన వేలపళ్ళలా ఏడ్చి ఏడ్చి వాళ్ళ హృదయాలు బీటలు వారాయి. విషాదం ఒక్కసారి గుమ్మరించింది, వేల బొమ్మ ధారాగతి మైంది.

ఆ తెలవారే లివరు పిల్ల రాలిపోయింది.

ఆ రెండో వారు ఉబ్బసపు ఉధృతం వల్ల భార్యకు గర్భస్రావమై చావుబ్రతుకుల్లో పాట్లు పడుతుంది.

ఇప్పుడతనికి దుఃఖం రాదు. అప్పులవాళ్ళ వాగ్దానాలిచ్చుకోవాలి. ఇచ్చిన వాళ్ళ కనిపించి తప్పించుకోవాలి, చావు బ్రతుకుల లోని భార్యను బ్రతికించుకోవాలి. ఉద్యోగం కూడా చెయ్యాలి.

పెద్దబిడ్డ బిడ్డతో ధర్మ వెంటవచ్చింది, పురుడు పోసుకోటానికి.

* * *

ఇగపై రోజుల తరువాత ఆవ్యాళ పోస్టు మాకో మంచి (శుభవార) ఉత్తరం తెచ్చాడు అది సత్యం రాసిన ఉత్తరం. అతని దస్తూరి చూడగానే ఆనందం ఆ యిల్లు పట్టలేకపోయింది. లేచిపోతున్న ప్రాణాలు తిరిగి వచ్చినట్లయింది. కుంభవృష్టి తర్వాత తిరిగి ఉదయిస్తున్న వేలలా ఆనందంతో తడి కాయి హృదయాలు. దప్పాడూ–అనుకున్న కొడుకు బ్రతికి ఉన్నాడు. ఉత్తరం కూడా వ్రాశాడు.

'నాన్నగారికి సత్యం అనేక వందన సహస్రములు.

అనుకోకుండా యిలా వెళ్ళిపోయి రావలసి వచ్చింది. నేను క్షేమంగా ఉన్నాను. పత్రికా ప్రకటన చూచి కలత చెందాను. అనేక కారణాలవల్ల వెంటనే ఉత్తరం వ్రాయలేకపోయాను. త్వరలో నే యింటికి వస్తాను

నేనో కొత్తయును దరిని ప్రేమించినాను. వివాహం చేసుకోవటానికి నిర్ణయించుకున్నాను. ఇది మీకు ఇష్టం కావచ్చు. మీరు చెప్పిన ఆశీర్వాద సారం నా దృష్టి నమ్మకంతో వ్రాస్తూ ఉన్నాను.

చిత్తగించవలెను.
సత్యం."

అంతే. అతనెక్కడ ఉన్నది, ఎక్కడ నుండి వ్రాసింది. అడ్రసు—లాంటి వేవీ లేవు. కవరుమీద మాత్రం బొంబాయి ముద్ర ఉన్నది. అంత మనోవ్యధనానికి వెళ్ళినా

అతన్ని కలుసుకోవటం కష్టం. అతనుగా అతను రావలసిందే.

అనేక కారణాలవల్ల తండ్రి యిల్లు మార్చాడు.

ఆ యింటివారి ముగ్గురు పిల్లల్లో పెద్ద పిల్ల సహా గడుసుది. వర్ణించేంత అందకత్తె కాదు — కాని అందంగానే ఉంటుంది. ఇదిగో, ఆ అమ్మాయి పేరే కమల.

ఆ యింటి కథ చెప్పేనా? అనవసరమైనా గమ్మత్తుగా ఉంటుంది. ఆ యింటి యజమాని పేరు సుందర్రావు. చేసింది చిన్న ఉద్యోగమయినా, గనిన డిపార్ట్‌మెంటు మంచిది కాబట్టి, ఓ యిలు కట్టుకోగలిగాడు. పెద్ద మొత్తమేమీ అంత లేదనుకోండి. పింఛను పుచ్చుకొని యింట్లో ఉన్నాడు. ఇద్దరు బిడ్డల్ని, ఓ కొడుకుని కని, భార్య కాలం చేసింది. మళ్ళీ పెండ్లయితే చేసుకోలేదు గాని, ఓ విధవరాలిని చేరదీశాడు. ఆమెకు ప్రథమ భర్తృత్వంలో లేని పిల్లల లోటు రెండో భర్తృత్వంలో కూడా తీర్చుకోలేకపోయింది. కొన్నాళ్ళ రహస్య వ్యవహారకాలం జరిగిన తర్వాత ఆమె యిష్టపడేంట్లోనే పరనివాస మేర్పరచుకుంది. ఆమె యీ యింట్లో తల్లి కాలేకపోయింది. సవతి తల్లి కాలేకపోయింది. ఆమెనంతా అభిమానిస్తారు, ప్రేమిస్తారు. ఆమె కూడా అంతే! గృహంలో ఆమె అధికారమే చెల్లుతుంది. కాని అధికరించదు. పిల్లలంటే పడి చస్తుంది. అందువల్ల ఆ ముగ్గురు పిల్లలు ఆమె పిల్లలయ్యారు.

వాకిట్లో ఊర్చి కళ్ళాపి చల్లి ముగ్గులు పెట్టారు. ఆ ముగ్గుమీద ఉదయ సూర్యుని లేత కిరణాలు మెరుస్తూ ఉండగా, ఆ [illegible], ఆ ముగ్గుమీద, ఆ యింటి ముందు, వాడిన ముఖంతో, పెరిగిన జుట్టుతో మాసిన బట్టలతో, చేతి సంచితో, ప్రత్యక్షమయ్యాడు సత్యం.

"ఎవరు?..." నిలవేసి అడిగింది కమల.

"నేను... నేను..." తికమక పడుతూంటే తమ్ముళ్లు, చెల్లెలు బలగం చేరుకుంది.

"ఈ యనా!" — నోరు నొక్కుకుంది కమల

సమేతంగా వచ్చేస్తాడేమోనని అనుమానిస్తున్న తల్లి దండ్రి కొడుకును ఒంటరిగా రావడం చూచి ఆశ్చర్యపడారు.

* * *

ఎంత జంకుతూ, మెత్తగా యింట్లో అడుగుపెట్టాడో అంత ఎదురుపెట్టి కూర్చున్నాడు. మాట్లాడితే కాశ్మీరు గురించే ఆహా ఆహా లాడిపోతున్నాడు ఆమె అతనకోసం తపించిపోతూ ఉంటుందని అంటాడు.

ఇవ్వాళే తల్లికి కొడుక్కి సద్దరి. సంఘం, సమాజం కులం, గోత్రం, మతం, దేశం, యీ హద్దులు — యీ తరానికి కావద్దన్నాడు. ఇంకా ఏమేమిటో మంచి ఉపన్యాసం దంచిపారేస్తున్నాడు.

ఆమె వింటోంది. చిన్నతనానికే మొట్టి కాయలు మొట్టింది. తండ్రికి కోపంవచ్చి తన్నటానికి వస్తే తనవెనుక దాక్కునేవాడు. అలా తండ్రివడగటానికి భయపడి తన్నడిగేవాడు. ఆకలైతే అన్నంకోసం అగ్రహాలు చేసేవాడు. చదివేవంకోసం, పిల్లలతో దెబ్బలాడేవాడు. కొత్త మాస్టారు గారికి సుగాశమయ్యాడు రెండు కాళ్ళల బస్తీ కాపురంలో చాలా విజ్ఞానం గడించాడు. విదేశాల గురించేగాని స్వదేశపు మాటలే మరచిపోయాడు. ఆమెకే అనుమానం వచ్చింది. అసలు తనకోసం సత్యం వచ్చాడా అని మనసు పటిలా కొత్త దులిపింది.

"చాల్లే! ఇక అపుదూ!" — సత్యం లేచాడు,

'సిగ్గులేదు...' — కమల. ఆమె పనిమీద వెళుతూ, ఈతని చివరిమాట వింది. ఆమె ఎవర్నీ లక్ష్యపెట్టే రకం కాదు. ఇది తప్పు అని అనకుండానే ఝాడించి పారేస్తుంది. ఒక్కొక్క మారు పిల్లిలాంటిది కోపం వస్తే దెయ్యమే. ఎదిగినపిల్ల తను, ఇలా మగాళ్ళ ముందు నిలబడకూడదు, మాట్లాడరాదు — తప్పు, సిగ్గు — వీటి నేం లక్ష్యపెట్టదు.

ఎవరది?..."

'మీ అమ్మలాంటి మెత్తనిదాన్ని కాను. జాగ్రత్త! దేశాలు తిరిగినా మర్యాద తెలుసుకోలేదు." ఆమె వెళ్ళిపోయింది. పోతూ అనుకుంది:- "అవును. ఏమిటో దబాయింపు తనది. తల్లి నేనే"

చిరబుగలాడుతూ బజారుకు బయలుదేరాడు. అంతా వేలెత్తి చూపుతారేం తనకేసి? అదేమిటి, ఆ అమ్మాయలా తల దించేసుకుందేం తన్ను చూచి? తనేం రాక్షసుడా, దయ్యమా, భూతమా? తన దృష్టి పాపుదా? అయ్యో!... వాళ్ళు... ఎందుకు గుసగుసలాడుతున్నారు? ఎంత స్నేహితుడు వీడు ఇలా ముఖంమీద వేళాకోళం [illegible] పెట్టాడేం? రామా!

ఎంతవరకు విధి అనుకుపెట్టని వాడు, యివ్వాళే ఎందుకు రావాలి......

ఇంటోకి రాబోయాడు.

వెంకటాద్రిగారు ఇంటావిడ పిల్లలకు ప్రయివేటు చెబుతున్నారు. చిన్న పిల్లడికి సుమతీశతక పద్యం అంటే చెప్పాలి.

"కొరగాని కొడుకు పుట్టిన...సుమతీ!—"

పూర్తి చేశాడో లేదో పంతులుగారు, కమల అందుకుంది: "మాదండి మేమారు! మీ అబ్బాయి ఏం చేస్తున్నాడు మీకు పూర్తిగా ఉంటుంది. అపస్వరం దాచేయండి"

"జాగ్రత్తగా మాట్లాడు......" స్వరము న్నాడు సత్యం.

"సత్యం!..." గద్దించాడు తండ్రి.

"ఛీ! ఎంతేనా!........" విసిరిందా అమ్మాయి

కోపం వచ్చింది. ఏమీ అనలేక, తండ్రి ఉండటంవల్ల తలవంచుకుని వెళ్ళిపోయాడు.

"వాడితో అలా మాట్లాడకమ్మా!..."

"పోండి, మామారు! మంచివాళ్ళతో మంచిగా ఉండాలి, మంచిగా మాట్లాడాలి" కట్టె విరచినట్లంది.

వెళ్ళే సత్యం విని నవ్వినాడు

"కంసుడూ గొప్పవాడే! కృష్ణుడూ గొప్పవాడే! ఏదో విధమైన గొప్పతనం ఇద్దరిలోనూ ఉంది. అయితే నేం? ఒకడు తండ్రిని రక్షిస్తే. మరొకడు తండ్రిని శిక్షించాడు. అంతే తేడా!..."

ఈ మాట విన్నాడు సత్యం. క్రోధం తొక్కిన త్రాచులా లేచాడు. ఆ అమ్మాయి బ్రహ్మరాక్షసిలా కనిపించింది. తండ్రి ముందుండిపోయింది. ఏం చేయటం? వెర్రి గొడ్డులా జారుకున్నాడు.

ఆ రాత్రి అతనికి నిద్రపట్టలేదు. అందరూ తన్ను చీదరింపుగా చూస్తున్నారు. అంతా. తనొక్క క్షణం ఉండకూడదని నిశ్చయించుకున్నాడు.

పెండ్లి... పెండ్లి. ఒక సారి అయిన వాడికి మళ్ళీ పెళ్ళేమిటో బొమ్మల పెండ్లా! ఉహుం...

కాశ్మీరీ గతేం కాను. అబ్బే! తను మోసం చేయలేడు. ఒక రోజు...ఆ రోజు...ఆమె, తనూ కలుసుకున్నారు — అక్కడ. నిజంగా అస్థలం, ఆసమయం అతనికి మరపురావు. అప్పుడు...ఆ పెనతలో చింత లేకపోయాడు. ఉద్రేకంతో వళ్ళంతా వేడెక్కిపోయి, బలి వేస్తున్నట్లు కొంచెంగా వణికిపోంది.

ఆమె అంది:- "ఇవ్వాళే మేం వెళతాం" ఆమె కండ్లలా చూచారో, ఆమె గొంతు ఎలా పలికిందో అతనికే తెలుసు. అవ్వాళే తండ్రి పంపిన డబ్బు కూడా అందింది.

అవ్వాళే వెళ్ళిపోతున్నారు. ఇంటిదగ్గర ఉండలేక రైలు దగ్గరకు పరుగెత్తాడు. ముసలి తల్లి, తమ్ముడు వచ్చారు, ఆమె రైలెక్క బోతున్నారు. వేదనాపూరితమయిన నయనాలతో ఆమె తన్ను చూచింది. తన హృదయాన్ని కలచింది. నిజంగా మరి, ఆమె వెళ్ళిపోతున్నది. తను వివాహం చేసుకుంటాడని నమ్మింది నమ్మించి గొంతు కోశాడు. ఆమె జీవితం ధ్వంసం చేశాడు.

వెళ్ళిపోతున్నది. మళ్ళీ...

అంతే! కదిలే రైల్లోకి ఎగిరి గంతాడు.

* * *

సుఖదుఃఖాల సమ్మేళనంతో కొంత కాలం జీవితం గడిపాడు. ఆ అమ్మాయిని పెండ్లి చేసుకుంటానని ఆ ముసలిదానిముందు

(౬౨-వ పేజీ చూడండి)

రాశిఫలాలు

★ దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి ★

23-3-1960 బుధవారం మొదలు
29-3-1960 మంగళవారం వరకు.

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం మీ వృత్తివ్యాపారాలలో గౌరవప్రదమైన కాలమే. కాని, మానసికంగా ఆందోళన, అసంతృప్తి కలుగుతూ ఉండటంవల్ల కొన్ని ముఖ్యమైన పనులు నిలచిపోయే సూచనలున్నవి. ఆదాయం బాగుంటుంది. ఇంతకుముందు మీరు చేసిన ప్రయత్నాలు ఈ సమయంలో కార్యరూపం పొందగలవు. పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండటం అవసరం. విలువగల వస్తువులు కొంటారు. బంధుమిత్రుల వద్దనుంచి అసంతృప్తికరమైన వార్తలు వస్తవి. వ్యవహార విషయాలలో మీరు ఎంతజాగ్రత్తగా ఉందామనుకున్నా కొన్ని సమయాలలో ఇతరుల మాటలను నమ్మి అనవసరమైన ఖర్చులు, బాధ్యతలు పైన వేసుకోవలసి వస్తుంది. శుభ పుణ్యకార్యాలకై ఖర్చులు- 26 27 తేదులలో త్రిప్పట, అధికశ్రమవల్ల కార్యసిద్ధి. దుబారాఖర్చులు.

* * *

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

అన్ని విధాలా సుఖవంతమైన కాలం. సంఘంలో పేరుప్రతిష్ఠలు పెరుగుతవి. ధన వ్యయం అధికంగానే ఉంటుంది. అయితే కార్యసిద్ధి ఉంటుంది. కుటుంబంలో శుభ పుణ్యకార్యాలు జరుగుతవి. స్నేహితులు మీకు అన్నివిధాలా సహాయం చేస్తారు. వృత్తివ్యాపారాలకు సంబంధించిన ప్రయాణాలు చేయవలసివస్తుంది. ఈ సమయంలో ఇతరులకు సహాయం చేయవలసిన అవసరం కలుగుతుంది. కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగుండకపోవటంవల్ల కొద్ది ఆందోళన కలుగుతుంది. అధికారుల మూలంగా అనుకూలత ఉంటుంది. అకస్మాత్తుగా ఖర్చులు పెరగటంవల్ల మానసికంగా కంగారుపడుతారు. అయితే దైవానుగ్రహంవల్ల సమయంలో సహాయం లభిస్తుంది. కోర్టు కచేరీలలో అనుకూలత తక్కువ. 28, 29 లలో విలాసవినోదాలు. ధనవ్యయం, పుణ్యకార్యాలు.

మిథునం:

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

పైకి మంచిగా మాట్లాడినంతమాత్రాన తొందరపడి ఎవ్వరినీ నమ్మతగిన సమయం కాదు. మీ మిత్రులే మీ అంతరంగిక విషయాలలో జోక్యం కలిగించుకొని మీ గౌరవానికి, ఆదాయానికి భంగం కలిగించటానికి ప్రయత్నిస్తారు. వృత్తి ఉద్యోగాలలో పాటివారివల్ల ఆదరణ, సహాయము లభిస్తవి. ఈ వారంలో మీ దేహసౌఖ్యం తగ్గుతుంది. విశ్రాంతి తీసుకుందామని ఎంత ప్రయత్నించినా పనుల ఒత్తిడివల్ల అవకాశంలేకుండా పోతుంది. ధనాదాయం మామూలుగానే ఉంటుంది. కాని ఖర్చులు మితిమీరటంవల్ల శ్రమకనిపించవచ్చు. పిల్లల మూలంగా సుఖసంతోషాలు లభిస్తవి.

> **గ్రహస్థితి**
>
> కన్యలో రాహువు; ధనుస్సులో గురు-శనులు; మకరకుంభాలలో అంగారకుడు; కుంభంలో శుక్రుడు; మీనంలో సూర్య-బుధ కేతువులు; మకర కుంభ మీన మేషాలలో చంద్రుడు.

కలహ ప్రసంగాలు రాకుండా చూచుకోవటం అవసరం. వారాంతంలో పొరపాట్లవల్ల ధనవస్తునష్టం కలిగే సూచనలున్నవి. 23, 24 తేదిలలో పెద్దలతో మైత్రి, దైవకార్యాలు.

* * *

కర్కాటకం:

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఈ సమయంలో ముఖ్యంగా ధైర్యము, పట్టుదలా అవసరం. పైకి గౌరవంగా కనిపించినంతమాత్రాన ఇతరుల వ్యవహారాలలో ప్రవేశించరాదు. సమర్థులైన పెద్దమనుష్యులతో మైత్రి లభిస్తుంది. తోటివారివల్ల సమయంలో సహాయం లభిస్తుంది. చిన్న చిన్న ప్రయాణాలు చేస్తారు. పడమర దిక్కునుంచి శుభ, లాభవార్తలు తెలుస్తవి. కుటుంబంలోని వారి ఆరోగ్యం సరిగా ఉండదు. విలువగల వస్తువులుకొంటారు. మనస్సుకు సంతోషము, సంతృప్తి ఉండవు. వ్యవహార విషయాలను గురించిన మీ యోచనలు ఒక నిర్ణయానికి వస్తవి. మీకు రాగలసిన ధనం ప్రకాశంలోకి వస్తుంది. వారాంతంలో నీచులతో కలహ ప్రసంగాలు రాగల అవకాశాలున్నవి. 26, 27 లలో అధిక శ్రమ, వృత్తిలో అనుకూలత. స్వల్పవిషయాలలో పట్టుదలలు.

* * *

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ప్రయత్నించిన పనులు సులభంగా జరిగే అవకాశాలు లేవు. ముఖ్య ముఖ్య చిక్కులను ఎదుర్కొంటు ముందుకుపోవలసి వస్తుంది. ధన సంబంధమైన లావాదేవీలలో కలహాలు వస్తవి. మీవల్ల ఉపకారం పొందిన వ్యక్తులు ఈ సమయంలో మిమ్ములను వ్యతిరేకిస్తారు. ప్రస్తుతం కలిగే అనుభవంవల్ల ముందు ముందు ఎంతో మేలు పొందగలుగుతారు. శుభకార్యాల నిమిత్తం మీరు శ్రమపడతారు. కాని ప్రయోజనం తక్కువ. సుబ్రహ్మణ్య స్తోత్ర పారాయణం జరుపుకోవటంవల్ల మనశ్శాంతి లభిస్తుంది. వ్యవహార రంగంలో అనుకూలం పొందగలుగుతారు. ప్రతివిషయంలోను మృదువుగాను, నిర్మొహమాటంగాను నడచుకోవటం అవసరం. తూర్పు, దక్షిణ దిశలనుంచి లాభవార్తలు తెలుస్తవి. ఇతరుల స్నేహంవల్ల దండుగ ఖర్చులు భరించవలసి వస్తుంది. 25. 26 లలో అకస్మాద్ధనలాభం. అధికారులవల్ల అనుకూలత.

* * *

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

మీ తొందరపాటు స్వభావమే మీ అశాంతికి కారణం అవుతుంది. క్రొత్తగా వ్యాపారాలుగాని ఏపనిలోను దిగటం మంచిదికాదు. బంధుమిత్రులు యిచ్చే సలహాలు లాభకరంగా తోచినా సాధకబాధకాలు ఆలోచించి నిర్ణయించవలసిన సమయం. సంఘకార్యాలు పైన పెట్టుకోవటంవల్ల పెద్దమనుష్యులతో విరోధాలు రాగల అవకాశాలున్నవి. మీ దేహసౌఖ్యం లోపిస్తుంది, నరముల బలహీనతవల్ల బాధ కనుపిస్తుంది. తలపెట్టిన ప్రయాణాలు అనుకూలంగా జరుగుతవి. అయితే మీరనుకున్నంత లాభం కనుపించదు. కుటుంబంలో ఖర్చులభారం అధికం అవుతుంది. వారాంతంలో శుభ పుణ్యకార్యాలు జరుగుతవి. ఇతరుల మాటనుకూడా లెక్క చేయకుండా వ్యాయామాన్ని కాపాడగలుగుతారు. 24, 26 లలో వృథాశ్రమ. వృత్తిలో చిక్కులు, పోటీలు.

* * *

తులా:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఆడంబరం అధికం. గొప్పవారితో మైత్రి లభిస్తుంది. మీ అంతస్తుకు మించి ఖర్చులు పెరగటంవల్ల ఆందోళన కలుగుతుంది. మీ మంచితనాన్ని ఆధారం చేసుకుని మీకే మోసం చేయటానికి ప్రయత్నించే మనుష్యులుంటారు. జాగ్రత్తగా ఉండండి. వృత్తిలో మీరు అనుకున్నంత అభివృద్ధికరమైన సూచనలు కనుపించకపోయినా మార్గం అనుకూలంగా ఉంటుంది. మానసికమైన ఉద్రేకాన్ని తగ్గించుకుని కలహప్రసంగాలు రాకుండా జాగ్రత్తపడడం అవసరం. ఆదాయం ఇంతకు ముందుకన్నా క్రమక్రమంగా పెరగగల సూచనలున్నవి. వస్త్రాలు, ఆభరణాలు మొదలైనవి కొంటారు. వారాంతంలో అజాగ్రత్తవల్ల వస్తునష్టం కలుగుతుంది. అధికారులవల్ల మాటరావచ్చు. 28. 29 లలో అధిక శ్రమ, ధనాదాయం. గౌరవం.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జేష్ఠ).

తలచిన పనులు తలచినట్లు సక్రమంగా జరుగుతూ ఉంటవి. అయితే కారణంలేని ఆందోళన మాత్రం మిమ్ములను బాధిస్తూ ఉంటుంది. సంఘంలో గౌరవం లభిస్తుంది. పుణ్యక్షేత్రాలకు ప్రయాణాలు చేస్తారు. మీ మాటను వ్యతిరేకించే మనుష్యులు క్రమక్రమంగా తగ్గిపోతారు. వృత్తి ఉద్యోగాలలో మీ మాట చలామణి అవుతుంది. శ్రమకరమైన పనులుకూడా మీ బుద్ధిబలంతో సులభంగా నేరవేర్చగలుగుతారు మీ ఆరోగ్యం సరిగా ఉండదు. మిత్రులకు సంబంధించిన కార్యబాధ్యత కొంత మీపైన వేసుకోవలసిన అవసరం కలుగుతుంది. హాస్యంతో ఆరంభమైన ప్రసంగాలు మితిమీరి విరోధాలకు దారితీయగల అవకాశాలున్నవి. ఇతరులవద్ద నుంచి రావలసిన ధనం సకాలంలో అందదు. 24, 25 తేదులలో ఆయుధములవల్ల బాధ, దుబారా ఖర్చులు.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ పా. 1)

కార్యభారం అధికంగా ఉంటుంది. విశ్రాంతి తక్కువ. కుటుంబంలో అశాంతి కనిపిస్తుంటుంది. పరస్పర అభిప్రాయ భేదాలవల్ల వృధాగా ధనవ్యయంఅవుతుంది. ఈ సమయంలో ఏపని తలపెట్టినా జరుగవలసిన విధంగా ఉండదు. కాని, ఆటంకాలను ఎదుర్కొంటు, విశేష శ్రమపడి చేయవలసి వస్తుంది. అన్ని విధాలా సహాయం చేయగలరని మీరు ఎవరిని గురించి ఎదురు చూస్తారో వారికి చిక్కులు రావటంవల్ల మీ ఆశ వృధా అవుతుంది. ఆయుధాలు మొదలయినవాటివల్ల అకస్మాత్తుగా దెబ్బతగిలే అవకాశాలున్నవి. లోగడ మీరు ప్రయత్నించి ఉపయోగం లేదనుకున్న పనులు ఈ సమయంలో అనుకూలిస్తవి. ధనవిషయంలో సంతృప్తికరంగా ఉంటుంది. కోర్టు కచేరీలలో అనుకూలత కలుగుతుంది. స్థిర ఆస్తులు మొదలయినవి కొనే ప్రయత్నాలు అనుకూలిస్తవి. 23, 24 లలో శుభ కార్యాలు, ఇష్టవస్తు ప్రాప్తి.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా,
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

వృత్తి ఉద్యోగాలలో ప్రశాంతమైన సమయం. ధనవిషయంలో ఇంతకుముందు ఉన్నటువంటి చిక్కులు తొలగిపోయి మీ కార్యక్రమాలను సంతృప్తికరంగా సాగించుకోగలుగుతారు. స్నేహితుల విషయంలో మీ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి గౌరవంపొందగల అవకాశాలున్నవి. పిల్లల ఆరోగ్యం సరిగా వుండదు. ప్రయాణ కార్యక్రమాలకు ఆటంకాలు కలుగుతవి. పాటివారివల్ల ఆదరాభిమానాలు లభిస్తవి. విలాస వినోదాలతో నెమ్మదిగా కాలం జరుగుతుంది. వారాంతంలో తలవనితలంపుగా నీచులతో కలహప్రసంగాలు రాగల సూచనలున్నవి. సాధ్యమైనంతవరకు క్రొత్త మనుష్యులకు మీమీద పెత్తనం చెలాయించే అవకాశం లేకుండా జాగ్రత్తపడటంఅవసరం తొందరపడి ఖర్చుపెట్టి నిదానంమీద వృధాఅయిందని తెలుసుకుంటారు. 27. 28 లలో ఖర్చు అధికం. త్రిప్పట.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం,
పూ. భాద్ర 1, 2, 3 పా)

గ్రహస్థితి అనుకూలంగా ఉన్న సమయం. ఏ పనిలో ప్రవేశించినా అదృష్టం కలిసి వస్తుంది. పుణ్యకార్యాలలో పాల్గొంటారు. సంఘ కార్యాలలో మీ పాత్రను జయప్రదంగా నిర్వహించగలుగుతారు. మీరు మధ్యవర్తిత్వం చేయుటంవల్ల అనేక చిక్కు సమస్యలు పరిష్కారం అవుతవి. మీరు ఎదురు చూస్తున్న వారివల్ల సహాయం లభించకపోయినా క్రొత్త మనుష్యులవల్ల మీ పనులు సకాలంలో నెరవేరుతవి. పడమర, ఉత్తర దిక్కులనుంచి లాభ వార్తలు తెలుస్తవి. వ్యాపారవ్యవహారాలలో మీ బుద్ధి బలంవల్ల సంతృప్తికరమైన ఫలితం పొందగలుగుతారు. బంధువుల వద్దనుంచి వచ్చే వార్తలు తాత్కాలికంగా నిరుత్సాహాన్ని కలిగిస్తవి 28-29 లో శుభ సంతోషాలకై ధనవ్యయం, బంధు మిత్రుల రాక.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

తాత్కాలికంగా మనస్సుకు కష్టం తోచినా ఈ సమయంలో ప్రతిమార్పు ముందు ముందు బాగా అనుకూలిస్తుంది. మీ సలహా నిమిత్తం అనేకమంది ఎదురు చూస్తూ ఉంటారు. అయితే స్తోత్రపాఠాలకు పొంగిపోకుండా నిబ్బరంతో ఉండటం అవసరం. ఇతరుల కార్యభారం మీపైన వేసుకోనటంవల్ల మీ సొంత కార్యక్రమాలకు భంగం కలిగే అవకాశాలున్నవి కుటుంబంలో సుఖ సంతోషాలు లభిస్తవి. కోర్టుకచేరీలలో అనుకూలమైన సమయం, ధనసంబంధమైన లావాదేవీలలో చిక్కులు రాకుండా ముందు జాగ్రత్త అవసరం. యంత్రములు, ఆయుధములు మొదలయిన వాటివల్ల బాధకలుగుతుంది. విశేషంగా ధనం పెట్టుబడి పెట్టి చేయవలసిన పనులలో దిగవద్దు. 25, 26 లలో ఉపయోగంలేని శ్రమ, అధికారులతో అభిప్రాయభేదాలు. ★



వనితాలోకం

సూటీ పోటీ మాటల ఘాటూ గోటూ

(సూటీపోటీమాటలు ప్రచ్ఛన్నయుద్ధం ప్రత్యక్షంకావడానికి సమిధల్లాటివి; సముద్రంలో, సహారాలో చేసే అణ్వాస్త్ర ప్రయోగాల్లాటివి ఎచేతంటే ఇవి సూటిగా మనుషులమీద ప్రయోగించరు గనుక గాలిలో వీటిని ప్రయోగించగానే వీటి ప్రభావం పరోక్షంగా వ్యక్తులమీద పడుతుంది. కుటుంబజగత్తు శ్రేయస్సు దృష్ట్యా ఒక నిరాయుధీకరణ సమస్య ఉత్పన్నమైంది. ఈ సూటీపోటీమాటలే లేకపోతే ఆ సమస్యేలేదు!)

ఆమధ్య ఒక సారి మా రత్నమ్మతో కలసి తులసమ్మగారింటికి వెళ్ళాను. ఆ మాటా ఈమాటా ఆడుకొంటూ ండగా ఎదురింటి హనుమాయమ్మగారొచ్చారు. ఆవిణ్ణి చూడగానే కండాగినంత పనయింది. మెల్లగా లేచిపోతూ "వెళ్ళొస్తానండి పిన్నిగారూ" అన్నాను.

"ఇంత త్వరగా నా?" అంటూ పిన్నిగారు అభ్యంతరం చెబుతూవుంటే, హనుమాయమ్మగారు మధ్యలో కలిగించుకొని "హనుమాయమ్మను చూస్తే నాగరికం తెలిసిన పిల్లలకు ముళ్ళమీద వున్నట్లే వుంటుంది లేమరి" అంది.

ఆ మాటలు రత్నమ్మకు అంతగా అర్థమయి వుండవుగాని నాకు నిజంగా మనస్సు చివుక్కుమంది. ఎవరో రెండు క్షణాలుంటే ఆవిడ మాటలక మామీదికే సూటిగా ప్రసరింపజేస్తుందని తెలిసినా ఆవిడ మాటతో నిజంగా మా కాళ్ళు విరిగి, లేవడానికూడా శక్తి చాలలేదా అన్నట్లు కూలబడిపోయాను.

"అది కాదండీ" అన్న నా సంజాయిషీని కూడా ఆమె వినదల్చుకోలేనట్టే అనుపించింది. "అవునే ఏ మాటన్నా దాచుకోకుండా ముఖంమీద ఢంగున అనేస్తాననేగా హనుమాయమ్మంటే అంత లోకువ" అంటూనే మాట మార్చి రత్నమ్మను చూపిస్తూ "ఈ అమ్మాయెవరు?" అంది.

"నా స్నేహితురాలు వాళ్ళాయనకు ఈ వూరుబదిలీ అయిందట."

"ఏం బదిలీయో కాని, ఆరోజులు జనులూ, కళ్ళకోస్తూ చూసి ఏ ఉత్తరాదివాళ్ళో అనుకున్నాను, నిజం చెప్పొద్దూ!"

రత్నమ్మ నావేపు వింతగా చూసింది. నాబాధ కూడా అదే! అక్కడనుంచి బయట పడటం ఎలాగో అర్థం గావటంలేదు.

నంది సుజాత

"ఏమో నమ్మా! కాలం మారిపోతోంది. వయస్సులు ముదుర్తున్నా పడుచుదనపు షోకులు, అలంకారాలు మానటంలేదు. పైపెచ్చు యిదో కొత్తమాట చెప్తున్నారు! మనం పాతకాలంవాళ్ళముట! అందువల్ల మన ఎదుట పడితే ఏదో ఒకమాట అంటూంటామని. మా మనమరాలైతే ఎప్పుడూ నాతో మాటాడనే మాటాడదు! ఎదో ఇదిగాని, వాళ్ళను ఎత్తి పొడుద్దామనటండీ మన గోరంతాక ఎవరి హద్దుల్లో వాళ్ళుంటే ఎవరైనా, ఎందుకంటారు చెప్పండి?"

'అవును నిజమేసుమండీ హనుమాయమ్మగారూ!'—అనుకున్నాను మనస్సులో. ఎవరి హద్దుల్లో వాళ్ళుంటే ఇలాంటి అనవసరపు ప్రసంగాలు ఎందుకు వుత్పన్నమవుతాయి!

అయినా, రంగులచీరలు వేసుకోవడం ఒక ఘోరాపరాధం కాదే? తలనొప్పికి డాక్టరు ప్రిస్క్రైబ్ చేసిన కళ్ళజోడు ధరించడం ఒక క్షమింపరాని నేరం కాదే! బాటా చెప్పులు వేసుకోవడం ఫ్యాషన్‌కోసం కావనిన్నీ, పాదాలకు రక్షణకన్నీ వీళ్ళకు తెలిసికూడా వాటిధరించిని ఆ స్త్రమానం ఎఱక కెపంతో, ఎవరిమీదో ఒకరిమీద వంక పెట్టి ఇలాంటి సూటిమాటలు ఎందుకు విసురుతుంటారో అర్థంకాదు!

ఆ స్త్రమానం ఎదుటివారిని ఎత్తిపొడవడం, ఎవరిమీదో వంక పెట్టి సూటీలు విసరడం కూడా ఒక విధమైన మానసిక వ్యాధేమోనని పిస్తుంది! ఈ చిత్రమైన స్వభావానికి వెనుక ఒక విధమైన ఈర్ష్య దాగివుంటుందనుకుంటాను. ఒక కొత్త మార్గాన్ని అవలంబించడానికి సాహసించలేని వ్యక్తులు, ఎదుటివారు ఆ పంథాను అవలంబిస్తూ వుంటే, దానివల్ల వాళ్ళు వర్ణించలేని ఆనందానుభూతులు పొందుతున్నారు. అవి తమకు దక్కకుండా పోతున్నవే అన్న ఈర్ష్య, అసూయ— అచ్చ తెనుగులో చెప్పాలంటే—'ఏడుపు' ఇవి అనుకుంటాను, వీళ్ళని అలా అవేటట్టు చేస్తుంది.

ఆ మధ్య మా ఎదురింట్లోకి రమణాయమ్మగారని, కొత్తగా వచ్చి—ఆవిడ భర్త పోయాక—తన నలుగురు పిల్లల్నీ తీసుకొని తరలి వచ్చేశారు. ఈ పల్లెటూరు ఆవిడ పుట్టింటి వూరుట! ఆవిడకేం పెద్ద వయస్సూ వెళ్ళిపోలేదు, తల ముగ్గుబుట్టలా మారిపోలేదు. మహా వుంటే ముప్ఫయి అయిదేళ్ళుంటే ఎక్కువ వుండవు ఆవిడ రంగుచీరలు కట్టుకునేది మామూలుగా. మెళ్ళో రెండు పేటల చంద్రహారాల గొలుసు, చేతులకు రెండుజతల బంగారపు గాజులు—ఇవీ ఆవిడ చేసిన నేరం. ఆవిడ గురించి ఇహ ఆ యిరుగు పొరుగుల వాళ్ళు ఎన్నిరకాలుగా మాటాడుకొనేవారో! నలుగురు ముక్కలక్కలు పోగైన చోటు ఆవిడ తప్పి జారి అక్కడ వుండటం తటస్థించిందా, ఎక్కడెక్కడి ప్రసంగమైనా 'పట్నవాసం' మీదికి ప్రసరింపబడి— "ఈ కాలం విధవలంటే మాటలండీ!

ఒక్క మెరుగుదంటే లేదు కాని అలంకారాలకూ, ఆభరణాలకు ఏం తక్కువలేదు" అనో, "తన్నుమ్ విధవలకు అర్థమే లేకలేండి—" అనో అనేవారు సూటిగా.

ఈ మాటలకు ఆవిడ ఎంత బాధపడి ఏడ్చి వుండేదో! చివరికామె అక్కడ వుండలేక తిరిగి కాకినాడ వెళ్ళిపోయారు, పెద్ద కొడుక్కి (18 ఏళ్ళవాడు) ఏదో చిన్న ఉద్యోగం దొరికిందని.

రమణాయమ్మగారి ఉదంతం నాకు చాలా బాధ కలిగించింది. భర్తపోయాక ఆమె చెయ్యరాని అపరాధం ఏం చేసింది? ఉన్న కాలును మామూలు రంగు బట్టల్ని పొదుపుగా కట్టుకోవడం కూడా తప్పే? భర్త పోయాక చంద్రహారాలు తీసేసి, గాజులు కూడా తీసేస్తే, ఇక ఆవిడకు సహగమనమే మంచిదేమో?

ఎదుటివారిని మాటపోటులతో గాయపరచి వారు బాధపడుతూ వుండడం చూసి ఆనందించడం కొంతమందికి ఒక వినోదం కావచ్చు. లేదా వీళ్ళల్లోని అసూయ, ఈర్ష్యల్ని ఈ మాటపోటీల్లో బహిర్గతం చేసి తమని తామే 'చల్లార్చుకోవడాని'కి ఇదొక సాధనంగా ఉపయోగించుకుంటూంటారా?

ఇలాంటి మాటపోటి మాటలకు ప్రతీ వ్యక్తీ ఎప్పుడో ఒకప్పుడు గురవుతూ వుంటారు. మంచి బట్టలు కట్టుకున్నారనో, సెంటు వాడారనో, చెవులకు దుద్దులు మానేసి రింగులు పెట్టుకుంటున్నారనో, పైట విలాసానికి జారవిడుస్తున్నారనో, చీరంచులు కాళ్ళమీద 'వాక్యూమ్ క్లీనర్'లా పనిచేస్తున్నాయనో, మాటలు పట్టిపట్టి పలుకుతున్నారనో, కాళ్ళవిళ్ళు బాగా తిప్పుతారనో—ఒకటేమిటి? రకరకాలుగా ఈ మాటపోటీ మాటలు వినవస్తూ వుంటాయి.

మొన్న నేనోసారి పేరంటానికి ఒక జమీందారులాంటి చిన్న జమీందారుగారింటికి వెళ్ళాం. చాలమంది ఆడవాళ్ళు వచ్చారు. ఆడవాళ్ళకు సహజంగా అతిశయం వుంటుంది. అది కాస్తా ఇలాంటి సమావేశాలలో మరింత హెచ్చవుతుంది. హెచ్చవటంతో ఆగితే బాగుండేది. కాని దానిని ప్రదర్శించుకోవాలని తాపత్రయపడడంతోనే వస్తుంది గొడవంతా.

సుగుణ నైలాన్ చీరకట్టుకొచ్చింది పెళ్లయి ఆర్నెల్లయింది. కాని దాని ఫాలభాగంమీద ఎంత వెదకినా కుంకుమరేఖ కనిపించలేదు. ఆ స్థానంలో ఒక బొట్టులాంటి బొట్టు తళుక్కుమంది. ఒకావిడ 'జమీందార్లు' కదా, బంగారపుబొట్టు చేయించుకొని అతికించుకుంటదేమో! పోనీ అక్కడితో పూర్తయితే బాగుండేది— కాని కుంకుమ బొట్టే ఎందుకు పెట్టుకోవాలి? అని వితండవాదం చేసేసరికి, నిజంగా నాకు కూడా దాన్ని మాటిగా ఏదో అనాలనిపించింది.

సుందరికూడా అక్కడ తన ప్రజ్ఞను ప్రదర్శించుకోవాలనుకుంటుంది! దానికి పెళ్ళయి రెండేళ్ళు అయింది. విశాఖ కాపురం, భర్త ఇంజనీరు కావడంతో, దానికి పెద్దలకెళ్లినంతపనైనట్టుంది - అది అందరితోనూ ఇంగ్లీషే మాటాడ్డం మొదలు పెట్టింది. గిరీశం ఇంగ్లీషు జ్ఞాపకానికి వచ్చింది. దాని ఆంగ్ల 'పాండిత్యానికి' ఆ పల్లెటూరి వనితలు విస్మయం చెందుతారని, తనహోదా ఏదో పెద్ద పెరిగిపోతుందని దాని భావం కావచ్చు; కాని, ఒక రిక్షావాలా రత్నమ్మ లాంటిదికూడా, మాటిగా ఆవిడ ఇంగ్లీషుని వెక్కిరించి చివాట్లువేసింది మొగమెత్తిగా.

నిజమాలోచిస్తే ఈ విధమైన వ్యక్తుల ప్రవర్తనలు చూస్తే, మంచి మనిషికి కూడా మనస్సు చివుక్కుమని మందలించాలని బుద్ధి పుడుతుంది. అయితే ఆ మందలించడం చాటంగా చెప్పలేక మాటిగా, మనస్సుకి నాటేటట్టు అనటం సంభవిస్తోంది. నిత్యజీవితంలో సదా వాడుకునే మాటల్ని కూడా ఇంగ్లీషులోనే మా అత్తయ్యలా (చెమ్చాకి) 'స్పూన్' అనీ, (పంచదారకు) షుగరు అనీ అడ్డదిడ్డంగా ఉచ్చరించి అభాసుపాలవుతారు.

మాటపోటీమాటలు అత్తా-కోడళ్ళూ ఆడపడుచులూ, వదినా-మరదళ్ళూ, విరోధులైన మొండిమనుషులూ చాలా ఘాటుగా విసురుకొంటూంటారు.

పెళ్ళయి ఆర్నెల్లు తిరక్కుండానే మా పొరిగింటి సుబ్రహ్మణ్యం "మరి ఆ భర్తకు ఏం మారిపోయిందో" పెళ్ళాన్ని తీసుకొని వేరే కాపురం పెట్టాడు. వాళకిని అడిగితే 'ఆ విశ్వాసపడుచు మాటపోటీమాటలు వినలేక వేరైపోయా"మంటుంది. ఆవిడ నడిగితే "నాకేం తెలుసుంది తల్లీ ఒక కసమిచ్చి ఊరు ఆనవకూడదు, ఒక వాదోచ్చి వాపిల్లల్ని కూడా కొట్టకోకూడదు" అని ఆవిడ సమాధానం.

కోడల్ని, కోడలి పుట్టింటివారిని దెప్పడమే ఒక 'పాలసీ'గా పెట్టుకున్న అత్తగారి కంటికి ఇంట్లో తిరిగే పిల్లి, కుక్కముండా కోడలిలాగే కనిపిస్తాయి. ఎదురింటి పిల్లతో ఆ ప్రమాణం నవ్వుతూ మాటాడే కోడలికి మాటిగా తగలాలని ఒక అత్తగారు "వెధవ పిల్లి! ఎన్నిసార్లు 'మొత్తినా' బుద్ధివుంటేగా? ఎంగిలిముద్ద ప్రతుకు ఎక్కడికి పోతుంది" అని అంటుందనుకోండి. అందుకు సమానంగా కోడలుకూడా ఏమీ తక్కువ కాదనుకోండి, అప్పుడా కోడలికి అదే సమయంలో మొరిగే గజ్జికుక్క తక్కువ తన అత్తగారిలా కనిపించి "ఛీ ఛీ మా 'ఇంటి కుక్క' కట్టేసవేసినా వదలి, భోజ్యానికి. ఊ. ఒకటే అరుపు" అంటుంది. ఇహ అక్కడితో లంకపురి కలిగిపోయి ప్రపంచ యుద్ధం మొదలవుతుంది. ఆ సాయంకాలం పొలంనుంచి వచ్చిన కొడుకు ఈ రెండు జంటుపుర్ల్ని చూసి "పేరకపోయి ఈ నరకంలో వద్దామురా దేవుడా" అని వచ్చినట్టే మళ్ళీ పోయి చేలగట్లమీద పడుకున్నాడనుకోండి, అప్పుడు సంసారాలు ఎలా వుంటాయో ఆలోచించండి.

ఈ మాటపోటీ మాటలు విసురుకునే పరిస్థితి వచ్చినప్పుడు తరచి తరచి చూస్తే వుభయులలో ఏదో ఒక 'వీక్ పాయింట్', ఒక వ్యక్తి యొక్క బలహీనత కనిపిస్తుంది. ఒక వ్యక్తి స్త్రీయే కానివ్వండి. పురుషుడే కానివ్వండి. ఒక తప్పునో లేక తప్పులాంటి తప్పునో చేస్తాడనుకోండి; అది కాస్తా ఎదుటివాళ్లు గమనించడం జరిగిందనుకోండి—ఆ గమనించిన వాళ్లు 'వాస్తే సుపకెంగారు!' అన్న

ఎప్పుడూ ఇంతే—25 శంకర్



సూటీ పోటీ మాటల ఘాటూ గోటూ!

వాళ్ళయితే ఫర్వాలేదు గాని, అన్ని విషయాలు తమవిగానే భావించి భాష్యాలుచేసే వారి దృష్టిలో పడిందనుకోండి—ఇహ అక్కడినుంచి ఆ తప్పూ, ఆ తప్పులాంటి తప్పూ 'క్షణం'లో ప్రసరించే సూర్యకిరణంలా చిత్ర చిత్రమైన రంగుల్లో నలుగురికీ నాలుగు విధాలా ప్రసారమవుతుంది.

రమణాయమ్మగారు భర్త పోయాక రంగు చీర కట్టుకోవడం తప్పు కాదు, రమణమ్మ రెండు జడలు వేసుకోవడం పెద్దతప్పు కాదు, కాని అది కొందరికి తప్పులాంటి తప్పుగా గోచరించింది.

సుందరి వచ్చీరాని ఇంగ్లీషు మాట్లాడి తన దర్పాన్ని ప్రదర్శించుకోవడం, సుగుణ బంగారపు బొట్టు పెట్టుకోవడం లాంటివి చాలామంది దృష్టిలో తప్పు. అయితే మీరు చేసేదీ, చేస్తున్నదీ తప్పని చెప్పేపాటి ధైర్యం లేకా, పోనీ నాకెందుకూ అని ఊరుకోలేకా ఈ వర్గంవాళ్లు ఏ కుక్కమీదో, పిల్లిమీదో పెట్టి సూటిగా రానొక మాటా, పోనొక మాటా విసురుతారు. ఇక్కడ జరిగే తమాషా ఏమిటంటే, ఈ సూటిమాటలు లోకరీతిని బట్టి సాక్య సంభావణలా వున్నా అవి సూటిగా తాము నిర్దేశించుకున్న మనిషికే తగులుతాయి.

ఈ సూటీలు విసరడం కేవలం ఆడవారి జన్మహక్కు కాదు. మగవారిలో కూడా వుంది. అయితే మగవారు మాటలతో 'యుద్ధాలు' చేసేందుకు అంగీకరించని వారు కాబట్టి అది కొంచెం కొట్లాటకు దారి తీస్తుంది.

ఈ సూటిమాటలు కూడా అతి సున్నితంగా విసురుకొనే ఆచారం, అలవాటు పూర్వం రాజవంశీకుల్లో, ప్రస్తుతం లోక్ సభ సభ్యుల్లో వున్నట్లు అగుపిస్తుంది. ఒక మహాచక్రవర్తి చేసిన తప్పిదాన్ని చూపిస్తూ సున్నితంగా కవితలో సూటీలు విసరడం ఆనాటి ఆస్థానకవులకు పరిపాటి. ఈ సూటీలు మరీ హాస్యంగా విసరడం తెనాలి రామలింగడు లాంటి వికటకవులకే చెల్లేది. ప్రస్తుతం లోక్ సభలో ఒక మంత్రిగారి సుందమగు పుగా మంగళించడానికి ఎం. పి. లు వేసే సూటిప్రశ్నలు ఎన్నిటిని పత్రికలు 'బాక్సు'లలో ప్రచురించడం లేదు? అయితే ఇవి ఒకర్ని బాధపెట్టవు సరిగదా. క్రమం తప్పిన అధికారుల్ని క్రమపరచడానికి వుపయోగిస్తున్నాయి.

"నిజమాలోచిస్తే హనుమాయమ్మగారు విసిరిన విసురులు కూడా నన్ను సంస్కరిద్దామనే ఉద్దేశంలోనే కావచ్చునుగా?" అంది రమణమ్మ. హాస్యసంతో నిహాస్తక.

"నిజమేనోయ్!" అన్నాను హేళనగా ★

అంతస్థులు!

ఒక ధనవంతుల ఇంట్లో పుట్టి, ధనవంతుల ఇంట్లో పెరిగి, ధనవంతుల ఇంటికే పోయిన ఓ పావుకౌరు భాగ్యమమ్మల్నందర్నీ పేరంటానికి పిలిచింది. మేమందరం పేరంటానికి పోయాం. మాతోపాటు ఇద్దరు ధనికులు కూడా వచ్చారు. మేము గుమ్మం ఎక్కగానే ఆ ఇల్లు గలావిడ మాకెదురుగా వచ్చి భాగ్యవంతులిద్దరికీ స్వాగతం చెప్పి,

కె. ఆర్. లక్ష్మి

వారి క్షేమసమాచారాలు కనుగొని వారికి గావలసిన మర్యాదలన్నీ సరిగా చూసింది. అంతసేపూ మమ్మల్ని చూడనట్లే నటించడం మాకు ఆశ్చర్యం కలిగించింది. వాళ్ళు వెళ్ళిపోయిన తరువాత మమ్మల్ని చూసి "అరె మీరెంత సేపయిందండి వచ్చి!" అన్నది. ఈ సంఘటన తర్వాత మళ్ళా మేము వాళ్ళ ఇంటికి వెళ్ళలేదనుకోండి. ఇది నేను చెప్పబోయే అంతస్థుల భేదానికి ఉదాహరణ మాత్రమే.

నేడు మన సంఘంలో అంతస్థుల భేదం ప్రతిక్షణాన కనిపిస్తున్నది. కులమత భేదాలు అంతరించాయని చెప్పేవారికి అవి ఏవిధంగా అంతరించాయో తెలుపుతాను. నా స్నేహితురాలు ఒకర్తెవుంది. ఆమె తనకంటె హోదాలోగల హరిజనస్త్రీతో సహపంక్తి భోజనం చేసి, తన హరిజన ఫ్రెండుతో పని భోంచేస్తుండగా చూసిందని ఆమెను కొట్టి ఉద్యోగం నుండి తీసేయించింది. కులమత భేదాలు ఈ విధంగా అంతరించాయి! తమకంటె పైహోదాలో గాని, అంతస్థులో గాని వున్నవారియెడలమాత్రం కుల, మతాలను పాటించనవసరం లేదు కాని తక్కువ వారుమాత్రం అంటరానివారే. ఇది నేటి పరిస్థితి.

మనవాళ్ళు అంతస్థుల్ని ఒక్క ధనంతోనే గాదు, హోదాతో కూడా నిర్ణయిస్తున్నారు. ఒక ఆఫీసరుగారి ఇంటావిడ తన చేత పనిచేయించుకుంటుందని బాధపడే మనిషి, తనభర్త 'ఆఫీసు ప్యూన్ల' చేతపనులు ఎట్లా చేయించుకుంటుందో అర్థంగాదు. తను తనకంటె తక్కువలోవున్న వార్ని సరిగా చూచినపుడే మన పైవారు మనల్ని సమానంగా చూస్తారు. "ఓడలు బండ్లవచ్చు. బండ్లు ఓడలవచ్చు" అను సామెత తెలిసిన ఎవరైనా అంతస్థులు పాటించరు. మన ప్రక్కింటావిడ మనకంటె బీదదని ఆమెను హీనంగా చూస్తే, అదృష్టాన ఆమె ధనవంతురాలైతే, ఆమె మనల్ని అలాగే చూస్తుందని తెలిస్తే మనం హీనంగా చూడం.

వివాహ విషయాల్లో కూడా అంతస్థుల్ని పాటించడం ఆశ్చర్యకరం. "అమ్మా. ఆ అబ్బాయినితప్ప నే చేసుకోను" అనే పిల్లతో "అయ్యో వాళ్ళతో మనకు పొత్తేమిటే" అంటుంది తల్లి. అవతలవారు తమకంటె తక్కువవారైతే కాని అవతలి వారు ఎక్కువవారైతే "వాళ్ళకీ మనకీ సంబంధమేమిటమ్మా! నక్కకీ నాకలోకానికీవున్న తేడా వున్నది వాళ్ళకీ మనకీ. వాళ్లు మనతో వియ్యమొందటానికి ఒప్పుకుంటారా?" అంటుంది. ఇటువంటి మాటలు మనమెన్ని వినడం లేదు.

కాని చివరకు ఆ ధనవంతులు ఆ పిల్లను ఏ ధనవంతుని పిల్లాడికో ముడివేస్తారు ముప్ఫయి నలభై వేలు కట్నం ఇచ్చి. ఆ పిల్లవాడు విద్యావంతుడు కాకపోయినా ఫరవాలేదు. ఆపిల్ల ధనంతోనే బ్రతుకుతుందని వారి ఉద్దేశ్యం దురదృష్టవశాన ఆ పిల్లవాడు ఆ పిల్లకు నచ్చకపోతే ఆమె జీవితం పర్యవసానమే.

మా వాళ్ళమ్మాయి [వాళ్ళు చాలా ధనవంతులు]ని బలవంతాన ఒక ధనికునికిచ్చి చేశారు. కాని ఆ అమ్మాయికి వాళ్ళబావను చేసుకోవాలని కోరిక. కాని వాళ్లు చాలా

సరళ సలహా!

ఈ సలహా చెబితే మీరేమంటారో, అనుకుంటారోనని భయంగా ఉంది. అయినా చెబుతున్నాను. పెళ్ళికిముందు విధిగా జరిగే పెళ్లి చూపులు ఎంత అవసరమో అంత విలువైనవి. అయితే యీనాడు నాదృష్టిలో ఇవి సరిగా జరగటంలేదు. ఎంచేతంటే పిల్ల, పిల్లవాడు పరస్పరం చూసుకుంటున్నప్పుడు అక్కడ ఓ పదిమంది పరాయివాళ్లు వీళ్ల మొహాలు తనిఖీ చేస్తారు. ఇదినాకు నచ్చలేదు. చూపులు అనగానే అంతటితో అయిపోవు. పరస్పరం మనోభావాలు తెలుసుకోడానికి వధూవరులకు అవకాశం కల్పించాలి. అందుకోసం కొంతసేపు వారికి ఏకాంతం అవసరం. మన మర్యాదకు సంస్కృతికి అనుగుణంగా నేటి పెళ్లి చూపుల్లో వధూవరులకు ఈ అవకాశం ఏర్పడటం అవసరం కాదంటారా?

పాకశాల:

గుమ్మడికాయ హల్వా

ప్రస్తుతం దొరికే గుమ్మడికాయల్లో 2 రకాలున్నాయి. ఒకటి పైనా, లోపలా కూడ ఎరుపుగా ఉండేది. మరొకటి పైన పచ్చగా ఉండి, పై పైన బూజుపట్టినట్లుగా తెల్ల తెల్లగా ఉంటుంది. లోపల తెల్లగా ఉంటుంది. ఈ రెండోది బూడిదగుమ్మడి. ఇదే హల్వా చెయ్యడానికి పనికొచ్చేదీ, వడియాలు, దప్పళాలూ వగైరాలు తయారు చేసేదీను. దీనితో ఏది చేయాలన్నా మాంఛి ముగ్గుగా ఉన్న కాయనే, అంటే పైన బూజు దట్టంగా పట్టిఉన్నదాన్నిగా చూచి ఎన్నుకోవాలి.

మొదట హల్వా చెబుతాను.

కాయను ముదరగా వచ్చిన కోరునుబట్టి చక్కెరా, నెయ్యివగైరాలు వాడవలసి ఉంటుంది. అంచేత నేను కచ్చితంగా కొలతలు ఇవ్వడంలేదు. బ్రాకెట్లలో ఉన్నవి ఉజ్జాయింపుగా ఇచ్చినవి, గనక మీ మీ రుచుల్ని, కాయ కోతల్నిబట్టి మార్చుకోవచ్చు.

మొదట గుమ్మడికాయని పగలగొట్టి, బాగా కడిగి తుడిచి ఉంచుకున్న కత్తితో గాని, కత్తిపీటతో గాని శుభ్రంగా చెక్కు తియ్యాలి. లోపలున్న గుజ్జూ, గింజలు వగైరాల్ని కూడా శుభ్రంగా తీసేసి ఈ ముక్కల్ని ఒక కళాయి పాత్రగాని, అల్యూమినియం పాత్రగాని, స్టెయిన్‌లెస్ పాత్రలో గాని ఉంచుకోవాలి.

కొబ్బరికోరాం శుభ్రంగా కడిగి తుడిచి ఉంచుకోవాలి. ముఖ్యంగా ఈ హల్వ చేసేటప్పుడు జ్ఞాపకం ఉంచుకోవలసిందేమిటంటే కత్తిపీట, కోరాం అన్నీ అప్పటికప్పుడు బాగా శుభ్రంచేసి తడిలేకుండా చూచుకోవడం. లేకపోతే కోరు నల్లబడుతుంది. పాత్రలన్నీ కళాయి ఉన్నవిగానీ, స్టీలువిగాని, అల్యూమినియంవిగాని ఉపయోగించాలి. లేకపోతే గుమ్మడికి సహజగుణమైన చిరుపులుపువల్ల కిలమెక్కవచ్చు.

ఇప్పుడు ఒక పీటమీదగాని, పళ్ళెంలో గాని ఈ ముక్కల్ని సన్నగా కోరుకోవాలి. పీట పై అనుకూలం. ఎందుకంటే గుమ్మడికాయ కోస్తున్నప్పుడు నీరు ప్రవాహంలాగా పోతాయి. అనీరు అలాగే కారనివ్వాలి. తర్వాత ఈ కోరుని మెల్లిగా నొక్కి ఒక గిన్నెలో ఒకవైపుగా ఉంచి, ఆ గిన్నెని ఏటవాలుగా గోడకు ఆన్చి ఉంచామంటే చాలావరకు నీరు కారిపోతుంది. అలా అని నీరంతా పూర్తిగా పిండివెయ్యకూడదు. అందులో కొంచెం నీరుంటేనే, కోరు వేయించేటప్పుడు కోరు బాగా ఉడికే అవకాశం ఉంది.

రెండు శేర్లు చిక్కని గేదెపాలు తెచ్చి బాగా గట్టిపడేవరకు పొయ్యిమీద ఉంచి కోవా తయారు చెయ్యాలి. కోవా చెయ్యడానికి వీలులేనివారూ, బద్ధకించేవారూ బజార్లో కొనుక్కోవచ్చు. ఎటొచ్చీ మన యింట్లో తయారు చేసుకోవడమే శ్రేష్ఠం. తయారైన కోవా ఒక గిన్నెలో తీసిఉంచుకోవాలి.

20, 25 బాదం కాయల్ని కొట్టి, పప్పుతీసి 4 నిమిషాలు నీటిలో నానబెట్టి వలిస్తే పై పొట్టు తేలిగ్గా వచ్చేస్తుంది. ఈ పప్పుల్ని, 2 తులాల జీడిపప్పూ, 2 తులాల కిస్‌మిస్‌నీ రెడీగా ఉంచుకోవాలి. ఇదిగాక కొంచెం జాజికాయ, పచ్చకర్పూరం, కుంకంపువ్వు బాగా పొడిగాచేసుకొని విడిగా పొట్లం కట్టి ఉంచుకోవాలి వాసనపోకుండా. పప్పు దినుసుల్లో కొలతలు కావాలిస్తే తగ్గించుకోవచ్చు. ఇంతే–అని నియమంలేదు. మన-రుచినిబట్టి వేసుకోవచ్చు. ఇవి వేయించి ఉంచుకోవాలి.

పొయ్యిమీద కళాయిపాత్రగాని, పెద్ద బాణలిగాని పెట్టి అందులో 10 తులాల కమ్మని నెయ్యి పొయ్యాలి. అందులో ఈ గుమ్మడికోరును వేసి సన్నని సెగమీద తాపీగా వేయించాలి. ఈ కోరంతా బాగా ఉడికేదాకా అంటే బాగా మెత్తపడేవరకు అలా వేయించి తియ్యాలి.

ఈ కోరుని మరొక పళ్ళెంలోకి తీసుకుని గిన్నె కడిగి అందులో సుమారుగా మన రుచికి ఎంత సరిపడుతుందో అంత చక్కెర (అనగా అరవీశె గాని, ముప్పావు వీశె గాని) వేసి, ఒక గ్లాసుడు నీళ్ళుపోసి పాకంపట్టాలి. పాకం ఉడుకుతున్నప్పుడు అందులో కొద్దిగా పాలుపోశామంటే పంచదారలో మురికేదైనా ఉంటే పైకితేలుతుంది. దీన్నంతా శుభ్రంగా తీసెయ్యాలి. తర్వాత ఈ పంచదార తీగపాకం వచ్చేదాకా ఉడకనివ్వాలి. అంటే గరిటెతో పాకం తీసుకొని, తడిచెయ్యి చేసుకుని పాకాన్ని చూపుడువేలుతో తీసి, బొటనవేలు చూపుడువేళ్ళ మధ్య పాకాన్ని లాగిచూస్తే తీగలాగా వస్తుంది. అప్పుడు అందులో తయారుగా ఉంచుకున్న కోవాని వేసి ఉండలు కట్టకుండా బాగా కలిపి, ఆతర్వాత గుమ్మడి కోరునేసి నలుమూలలా కలిసేటట్లు బాగా కలిపి అతి సన్నని సెగలో మూతతో బాటు ఒక అయిదునిముషాలుంచాలి. దించే ముందుగా వేయించి వుంచుకున్న పప్పులు, కిస్‌మిస్, సువాసనద్రవ్యాలూ, ఉంటే కొంచెం పన్నీరూ వేసి, ఇష్టమైనవారు కొద్దిగా మిఠాయిరంగు, కొంచెం పాలలో కలిపి అందులో పోసి, బాగ కలిపాక దించి అలాగే ఆరనివ్వాలి. బాగా ఆరాక వేరే కళాయి, లేక స్టీలు పాత్రలో తీసి వుంచుకుంటే నెల్లాళ్ళయినా, మాంచి రుచిగా, ఘుమఘుమలాడుతూ వుంటుంది. ఒంటికి బలమని వేరుగా చెప్పనవసరంలేదనుకుంటాను. ప్రయత్నించండి ఒక్కమాటు! ★

కె. రాజ్యలక్ష్మి జనార్ధనం

చినగు. అందువల్ల ఆపిల్ల తల్లిదండ్రులు ధనవంతుడి కుమారునికిచ్చి చేశారు. అతను అందమైన వాడు గాడు. అదీగాక తెలివి తక్కువ వాడు పాపం! పెళ్ళయిన తరువాత ఆమె కొద్ది సుఖంకూడా అనుభవించ లేకపోయింది. చివరకు ఆమె ఎవరితోనో లేచిపోయింది. అంతస్తులు, హోదాలు, అని ఇటువంటి వివాహాలు చేస్తే, చివరకు ఆ పెళ్ళిళ్ళు ఇటువంటి విషాద ఫలితాలను దరిచేస్తాయి.

వివాహానికైనా, విద్యానికైనా పరిగణాలనడం నేనొప్పుకోను. పై అంతస్తు స్త్రీ మనసు మంచిదయితే, ఎవరితోనైనా ఆమె స్నేహం చేయగలదు. ఆమె గర్విష్ఠి అయితే మనము చెప్పేదిలేదు.

కాబట్టి స్త్రీలు తమ అంతస్తు విషయం మరచిపోయి, తనతోటివారి యెడల స్నేహంగా ప్రవర్తిస్తారని కోరుతున్నాను. అందరూ మానవమాత్రులే అన్న విషయం గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ అంతస్థు విషయం పాటించరు.

ఈ వ్యాసంలో వ్రాసిన దాన్నిగురించి చాలా మందికి కోపం రావచ్చు. ఆదర్శాన్ని గురించి కొన్ని విషయాలు వ్రాయలేదు. సాధారణంగా జరిగే విషయాలను మాత్రమే వ్రాశాను. పెద్దవారి హృదయాలు మంచివైతే చిన్నవారు అదృష్టవంతులే. కాకపోతే వారివద్ద పనిచేసేవారికి కీడు. ★

★ అన్వేషణ

(31-వ పేజీ తరువాయి)

వాళ్ళతో నేను చేసిన దుష్ప్రవర్తన అందరిలో అసూయ లేపింది... ప్రమాదాలకు గురి అయ్యాను... మరియెన్నో చంపడానికి ప్రయత్నాలు జరిగాయి. నన్ను కొట్టడానికి యత్నాలు చేశారు.. సినీమాల్లో చేరాలనుకున్నా... శీలం పోగొట్టే దుస్థితి ఏర్పడింది... తప్పించుకు బయటపడ్డా... ఈ ప్రమాదాలు తప్పించుకోడానికి తప్పనిసరిగా నా శరీరమే మార్చుకున్నా!' శారద లేచి దుఃఖం ఆపుకోలేక కిటికీవైపు నడిచింది.

శివరాం సిగరెట్టు కాలుస్తూ పచార్లు మొదలు పెట్టాడు. నల్లపిల్లి "మ్యావ్"మంటూ సానుభూతి చూపింది.

"తర్వాత చంద్రప్రభ స్నేహంతో, సురంగేశ్వరరావుగారి సహాయంతో సంఘంలో సుఖంగా బ్రతికేను... నా ఒంటరి స్త్రీ జీవితానికి వారితో చక్కటి రక్షణ దొరికింది. నువ్వు నన్ను క్షమించగలవని నమ్మి ఇంతదాకా కాలం గడిపాను... పెళ్ళికాగానే నువ్వు వస్తున్నట్లు నాకు చంద్రప్రభ చెప్పలేదు.. నువ్వు హఠాత్తుగా కనిపించడం నాలో తీరని వ్యథ లేపింది... ఆ దుఃఖం ఆపుకోలేకపోయాను... వివాహ ప్రయత్నాలు చేసుకుంటూన్న నీకంటపడి నీమనస్సు పాడుచెయ్యదల్చుకోలేక దూరమైపోయాను... నీ చిత్రకళ ప్రతిభ... నీ సాంఘిక ఔన్నత్యం విని ఆనందించాను అంతే" శారద గంభీరంగా నిలబడింది.

"తాంబూలాలు పుచ్చుకున్నాక పెళ్ళి స్థిరపడిందని సంతోషించా... ఆరాత్రి నువ్వు బంగళాలో పడుకోడం ఎరుగుదును నా కిటికీలోంచి నీ ప్రక్క కనిపించింది... నాకు నిద్రపట్టలేదు... ఏవో బాధలు... ఒళ్ళు తిమ్మిరి వేశాయి. కళ్ళు పీడించాయి. నిద్రరాక ఆవేదన హెచ్చింది... మనశ్శాంతికి నీ పాదాలు తాకి పవిత్రమవ్వాలని వచ్చాను. కన్నీరు కార్చి నీపాదాలమీద... ఉలిక్కిపడి లేచావు!" శోకంతో కుర్చీలో కూలబడింది శారద.

'చంద్రప్రభకూడా నాకు ఎంతో స్నేహితురాలు... ఆమెను పెండ్లిచేసుకొని సుఖపడు... కాని నన్ను క్షమించానని మాత్రం మనస్ఫూర్తిగా చెప్పలేవా... నేను నీకు చేసిన ద్రోహంవల్ల ఎంతకాలం దుర్భర ఏకాంతజీవితం గడిపావో నాకు తెలుసు... నీమనస్సుని కోతపెట్టిన రాక్షసిని... నా జీవితానికి తగిన ప్రాయశ్చిత్తం కూడా లేదు!" వెక్కి వెక్కి ఏడ్చింది శారద.

శివరాం ఆలోచనల్లో పడి వేగిపోతున్నాడు... సిగరెట్టు చెయ్యి కాల్చింది... క్రింద పారేశాడు...

'క్షమించవూ... బావా!' దీనంగా ఏడ్చింది శారద. శివరాం గంభీరంగా, మౌనంగా ఆమె భుజంమీద చెయ్యి వేసి ఓదార్చాడు... అతని కళ్ళల్లోంచి రెండు నీటిబిందువులు ఉదయించాయి.

గడియారం అయిదు కొట్టింది. మోగుతున్న టెలిఫోనులో శివరాం... ఆదేశానుసారం అతను ఇంట్లో లేడని చెబుతున్నాడు గోపీ.

శివరాం నోటివెంట అప్పటికే 'క్షమిస్తా' నన్న మాట రావడంతో శారద శోకం కట్టలు తెంచుకుంది: తాను చేసిన మహాపరాధం నిజంగా జీవితంలో మరువరానిదే. ఆలోచించగా శివరాం నోటివెంట క్షమిస్తానన్న మాటకు కూడా తను అర్హురాలు కాదేమో అని విలపించింది శారద.

లేచి నిలబడింది శారద వెడతానంటూ.

శివరాం మనస్సు తర్క వితర్కాలతో కొట్టుకులాడుతోంది.

అతని వివాహం చెడగొట్టడానికి కనిపించి క్షమించమని ముందు మచ్చిక చేసుకుంటున్నావని తన్ను శివరాం అనుమానించేడేమో అని భయపడింది శారద

శివరాం మౌనంగా లేచి నిలుచున్నాడు వీడ్కోలివ్వడానికి

అతని మౌనం తన హృదయాన్ని చీల్చినట్లు కుమిలింది శారద. పైకి వచ్చే దుఃఖాన్ని దిగమింగుకుంటూ తడబడిగా నడిచి పోయింది శారద. శివరాం మౌనం వల్ల, యింక జీవితంలో 'నా' అనేవాడు లేడనకుంది ఆమె. ఇక తన బ్రతుకు వృథా అని ఆత్మహత్య చేసుకోవడం ఉత్తమమని నిర్ణయించుకుంది శారద.

శారద వెళ్ళిపోయాక ఒక్క క్షణం కొయ్యబారిపోయి బాధతో కుర్చీలో కూలబడ్డాడు శివరాం, ఎదురుగా గోడమీద కాన్వాసులో శాపవిమోచనం పొందిన అహల్య శ్రీరామునికి నమస్కరిస్తోంది

శారద సుందర మూర్తి వదనాకారంలోని అందం మశూచి మచ్చలు కళంకం చేశాయికాని, మనిషిలో సహజమైన లావణ్యం మనస్సులో తొణికిసలాడే అనురాగం యింకా మాసిపోలేదు. ఆమె కొద్ది క్షణాల ఉనికే తనకెంతో నవశాంతి కలిగించింది. కుళ్ళితూని భావాలగాయాలకు ఎంతో ఉపశమనం కలిగింది. తన జీవిత సమస్య ఏవిధంగా పరిష్కరించుకోవాలనే ఆలోచనలో పడి శివరాం స్తంభించిపోయాడు విచారంతో.

జనార్దనం లోనికి వచ్చాడు ముఖానికి విభూతి పెట్టుకుని, చెవికి గన్నేరు పువ్వు తగిలించుకున్నాడు. అప్పుడే ఈశ్వరాలయం నుంచి వచ్చిన భక్తుడిలా అగుపడ్డాడు

శివరాం మౌనంగానే కూర్చున్నాడు జనార్దనాన్ని చూసి పలకరించకుండా. కనిపిస్తే ఆప్యాయంగా పలకరించే శివరాం తత్వం ఆనాడు విరుద్ధంగా ఉండడం జనార్దనానికి వింతగా తోచింది.

'ఏదో విచారంగా ఉన్నట్టుగా ఉన్నారే!' జనార్దనం మాటలు కదిపాడు. ఒంటరిగా శివరాం ఇంట్లోనే వున్నాడని తెలుసుకున్న జనార్దనం కాస్సేపు కబుర్లు చెప్పి పోదామని వచ్చాడు.

శివరాం నవ్వాడు కొద్దిగా. జనార్దనానికి కొంచెం హుషారు కలిగింది.

'పెళ్ళి చేసుకోండి సార్ ... విచారాలన్నీ పోతాయి' వేళాకోళం చేశాడు జనార్దనం.

'పెళ్ళి నిశ్చయం అయింది'

'ఇంకేం మాకు బూరెముక్క దొరుకుతుందన్న మాట!' జనార్దనం పకపక నవ్వాడు, తనకున్న దమ్ముతో

'కాని జరిగేలాలేదు!' శివరాం గద్గదంగా అన్నాడు శారద జ్ఞప్తికివచ్చి.

తననవ్వు హఠాత్తుగా ఆపుకున్నాడు జనార్దనం, శివరాం మాటలకు చకితుడై

'ఒక ఆప్తబంధువైన స్త్రీని నేను చదువుకునే రోజుల్లో ప్రేమించాను ఆమె నన్ను విడిచి లేచిపోయింది.. ఆమె కలిగించిన భగ్నప్రేమతో బాధపడి యిన్నాళ్ళు అవివాహితుడుగా ఉండిపోయాను.. చివరికి విధిగతి ఒక ఉన్నత కుటుంబీకురాలిని పెండ్లి చేసుకోడానికి ఒప్పుకున్నా... నేను ప్రేమించిన స్త్రీ, లేవదీసుకుపోయినవాడి వల్ల గర్భం దాల్చి, కొడుకుని విడిచి, పాపపు జీవితం గడిపి. శీలం చెరుచుకోకుండా మసిలి, వింతపరిస్థితుల్లో నన్ను క్షమించమని ఏడ్చింది ... నా కర్తవ్యం అర్థంకావటంలేదు!' బాధగా నిట్టూర్చాడు శివరాం.

జనార్దనం ఒక్క నిమిషం మౌనంగా ఆలోచించాడు

'చేసినపొరపాటు తీర్చాలి. మనస్ఫూర్తిగా పశ్చాత్తాపపడి, శీలం చెరుచుకోకుండా బ్రతికిన స్త్రీని క్షమించడంలో తప్పులేదు! పొరపాటులు మానవజీవితంలో సహజం గుణాన్ని నిర్ణయించే కొలతబద్ద మనస్సు. కాని పొరపాటుతో కూడినమనిషి ప్రవర్తనకాదు!... దివ్యసృష్టిలోని ప్రతీ వస్తువులోనూ ఏదో కళంకం కనిపిస్తూనే వుంటుంది. అందమైన చంద్రుడిలోనే వికృతమైన మచ్చలున్నాయి. ప్రపంచంలో పరిపూర్ణత్వం పొందినమానవుడెవరు?' జనార్దనం ఫాలభాగం వక్రరేఖలతో చిట్లించుకుంది. ఫాలభాగంమీది విభూతి పెదాలమీదరాలి,

పెదాలనుంచి విడివడే అతని మాటలకు పవిత్రత ఆపాదిస్తున్నట్లనిపించింది శివరాంకు.

"నా జీవితం చెబుతానువినండి ... నేను ధనికుడను. మొదటలో విచ్చలవిడిగా డబ్బు ఖర్చుపెడుతూ ఎందరో స్త్రీలవెంట నిర్లక్ష్యంగా తిరిగేను. ఇంటిపట్టు ఎప్పుడూ ఉండేవాడినికాదు...నా భార్య నామీద విపరీతప్రేమతో తనదగ్గర ఉండమని బ్రతిమాలేది...లెక్క చెయ్యలేదు ఆమె మాటలు. కాలం మార్పులో నాకు యిద్దరు సంతానం కలిగినా నాకు వ్యభిచారంమీద అభిలాష తగ్గలేదు....ఒక స్త్రీ నన్ను వెన్నంటింది...రాత్రింపగళ్ళు అక్కడే గడిపేవాడిని. ఒక దినం నా భార్య లేచిపోయింది పిల్లలను విడిచి. సంఘం హేయంగా నవ్వింది నన్ను చూచి. ఆ హేళన నా హృదయంలో ముల్లులా గుచ్చుకుంది. గృహస్థ జీవితంలో అన్యాయం చేసినవాడకు ఆమె తగిన గుణపాఠం నేర్పిందనుకున్నాను. మానవుని తత్వాల బలహీనతనుబట్టి శరీరోద్రేకాలు జీవితాలను ధ్వంసం చేస్తాయి. నా భార్య నాకు కనిపించలేదు కనిపిస్తే బహుశా నేను క్షమించేవాడిని సంఘం నవ్వినా - తర్వాత మారిపోయేను. పూర్తిగా మారిపోయాను. కొడుకు బైరాగుల్లో కలిసిపోయాడు. కూతురు దూరంగా సుఖజీవితం గడుపుతోంది. తల్లిదండ్రులుగా వాళ్ళే సంతానానికి సహాయపడతారు కాని వ్యక్తిగత జీవితాలకు రక్తబాంధవ్యాలకూ సంబంధం లేదు. ఎవరి విధిననుసరించి వారి జీవితం నిర్ణయించబడుతుంది. అందుకే పరిస్థితులు పరిశీలించి మనుష్యుల విలువలు అర్థం చేసుకోవాలి! ఇంతకంటె నేనేం చెప్పను?"

జనార్దనం నవ్వాడు మృదువుగా.

శివరాం అతని మాటల్లోని ప్రతిఅక్షరం ప్రత్యేక శ్రద్ధతో విని తర్కించుకున్నాడు, గంభీరంగా—లేచి నిలబడ్డాడు.

'జనార్దనం రేపు మధ్యాహ్నం నువ్వు నాతో రావాలి!'

'అలాగేనండి...క్షమించండి...పెద్ద ఉపన్యాసమిచ్చాను!' అంటూ నవ్వుతూ శివరాంకు ఎక్కువకాలం వృధాపుచ్చకూడదనుకుని తన లాండ్రీలోకి వెళ్ళిపోయాడు.

జీవితంలో ఎన్నో అనుభూతులుపొంది, సంఘ కర్కశత్వాన్ని జీర్ణించుకున్న జనార్దనంలో గతి విలువలు ఎన్నో ఉన్నాయనిపించింది శివరాంకు. మెదడులో ఆలోచనల వేగం తగ్గలేదు.

ఇంతకాలం జీవితంలో ఏ ఆత్మీయత లేదని తాను క్షోభపడ్డాడో, ఆ ఆత్మీయత అందించగల వ్యక్తి లభించినపుడు ఉదాసీనత వహించడం ఆత్మద్రోహం కొనుక్కున్నట్లే అని భావించాడు శివరాం.

శారదను తన యింటికి తెచ్చుకోవాలని నిశ్చయించుకున్నాడు.

మర్నాడు కారులో జనార్దనంతో కలిసి సురంగేశ్వరరావుగారి ఇంటికి వెళ్ళాడు శివరాం.

ఆఫీసునుంచి త్వరగా యింటికి వచ్చిన సురంగేశ్వరరావుగారు వాలు కుర్చీలో వార్తా పత్రిక చదువుతూ కూర్చున్నారు. శివరాం హఠాత్తుగా వచ్చాడేమా అని కొంచెం వింతగా చూశారు.

'ఒక పనిమీద వచ్చాను మీ దగ్గరకు...మీ లత నాకు చాలా ఆప్తురాలు...మా యింటికి తీసుకుపోదామని వచ్చాను...పెళ్ళి ముందు చూసుకోవలసిన పనులలో నాకు ఎంతో సహకారం చేస్తుం...ఏదో తాత్కాలికంగా నిన్న ఒక స్నేహితునింట్లో కలుసుకున్నప్పుడు మేమిద్దరం అప్రయత్నంగా బాంధవ్యాలు చర్చించుకున్నాం. ...ఒకరినొకరు తెలుసుకున్నాం...మీకేమి అభ్యంతరం లేదనుకుంటాను!' శివరాం వినయంగా మాట్లాడాడు.

సురంగేశ్వరరావుగారు కొద్దిగా ఆలోచించారు, తాను మునుపు ఊహించి విన్న సంగతులు దృష్టిలో పెట్టుకుని.

'ఈ విషయం ఇంతవరకు నాకు తెలియదే' అంటూ భార్యను కూతుర్ని పిలిచారు సురంగేశ్వరరావుగారు.

తల్లీ కూతుళ్ళు విస్మయం చెందినా, తన ఇంట్లో చాలకాలం స్నేహంగావున్న స్త్రీ శివరాం ఆప్తురాలు కావడం శుభసూచకమనుకున్నారిద్దరూ.

'భార్య వచ్చే' పుగా మాలతను మా ఇంట్లో అలంకరించుకుంటూ!' శివరాం మాటలువిని కామేశ్వరమ్మ చిరునవ్వు నవ్వింది.

చంద్రప్రభ సిగ్గుపడింది.

అందరూ రాణీగదివైపు నడిచారు. రాణీగది కిటికీలు, ద్వారాలు బంధించబడి ఉన్నాయి. చంద్రప్రభ దబదబ తలుపులు బాదింది సరదాగా. ఒకనిమిషం ఆలస్యం

> గురువు: నీది నాది అనే భేదం ఎందులోనూ ఉంచకూడదు నాయనా! అప్పుడే మానవుడు పరిపూర్ణుడవుతాడు.
>
> శిష్యుడు: నా కేవాళ్టసాధన చేసినప్పటికే అది వచ్చేటట్లు లేదండి. మీ జేబులో నున్న నోట్లకట్ట ఇటిచ్చి ఆ తిప్ప లేవో తీర్చండి స్వామీ.

అయింది...ప్రొద్దున్నే బజారుకుపోయి [illegible] తెచ్చుకుంది శారద. ఆత్మహత్యకు సన్నద్ధురాలై తలుపులు మూసుకుని విషం త్రాగబోతుంటే తలుపుచప్పుళ్ళు ఆమె ప్రయత్నాన్ని భంగపరిచాయి. గబగబ యిల్లు సర్దుకుని, ముఖంలోని కన్నీరు తుడుచుకుని, తలుపు తెరిచింది శారద.

శివరాం, సురంగేశ్వరరావుగారి కుటుంబం ఎదురుగా కనిపించడం శారదకు వింత గొలిపింది. సురంగేశ్వరరావుగారు విషయం వివరించారు. శారద మౌనంగా మందస్మితం చేసింది.

జనార్దనాన్ని ఆమె సామానులు బండిలో తెమ్మని పురమాయించేసు శివరాం. శారద సురంగేశ్వరరావు దంపతులకు చంద్రప్రభకు నమస్కరించి కారులో కూర్చుంది.

శివరాం కారు స్వయంగా నడిపిస్తున్నాడు.

'క్షమించావా బావా!' శారద మెల్లిగా మందస్మితం చేసింది.

శివరాం నవ్వి ఊరుకున్నాడు.

శారదను తీసుకుని ఇంట్లోకివస్తుంటే పొరుగింటి అమ్మలక్కలు చూసి చెవులు కొరుక్కున్నారు. తాము వ్యభిచారుల ప్రక్క అద్దెకొంపల్లో చేరవలసి పట్టిందని.

జనార్దనం శారదసామానులుకూడ ఇంట్లో చేరవేశాడు. శారద వచ్చీరాగానే మీది కెగిరిన నల్లపిల్లిని ఎత్తుకుని ముద్దాడింది.

చంద్రప్రభతో వివాహం నిర్ణయించుకుంటూ తాంబూలాల ద్వారా చేసిన వాగ్దానం ఉపసంహరించుకోవాలనుకున్నాడు శివరాం. సాంఘికాచారాలు మానవులు అవసరాల ననుసరించి నిర్ణయించుకునే నియమాలు. ఆ ఆచారాలు పాటించకపోవడంతో మనిషియున్న నీతికి భంగం కలగదనిపించింది.

పేరిశాస్త్రికి చీటీ వ్రాశాడు శివరాం, చంద్రప్రభను వివాహం చేసుకోవాలనే తన నిశ్చయం విరమించుకుంటున్నానని. జనార్దనం ద్వారా ఆ చీటీ పంపించాడు శివరాం. దానివల్ల కలిగే ఫలితాలు ఊహించాడు.

పేరిశాస్త్రి చీటీ యిచ్చారు.

సురంగేశ్వరరావుగారు తన మనస్సులోని అనుమానాలు నిర్ధారణ చేసుకున్నారు

"మనపై ఆధారపడి బ్రతికి చివరకు ఆమె మనయింటికే చిచ్చుపెట్టింది" మహిళల హక్కులు కాపాడటానికి కంకణం కట్టుకున్నానని ఉపన్యాసాలిచ్చే కామేశ్వరమ్మ హుంకరించింది.

లత, శివరాంకు ఎటువంటి ఆప్తురాలో చంద్రప్రభకు అర్థం కాలేదు

పల్లెటూళ్ళో కొందరిని పరిచయం, [illegible] స్త్రీ గాథ 'ఖైదీ సంభావన' ఆకర్షించిన ఈ పురాలు భార్యాభర్తలు, కూతురు ప్రస్తావించుకున్నారు

ఆన్వేషణ

ఆ జీవితంలోని అల్లికలు వారి కమాన్యాలై పోయాయి. అయినా చెడిన సంబంధం గురించి మరచిపోవడం మంచిదనుకున్నారు భార్యాభర్తలు. చంద్రప్రభకు నిజంగా కొంతదిగులు కలక్కపోలేదు. కాని సహజమైన స్త్రీ ఆ శాంతి ఘాతంతో దానిని అణగద్రొక్కుకుంది.

ఈ సారి ఐ. ఏ. యస్. పెళ్లికొడుకుని తెస్తానని ప్రతినపట్టాడు పేరిశాస్త్రి. కాని సాంఘిక పరపతిగల యిద్దరి పెద్దవ్యక్తుల ప్రాపకం పోగొట్టుకున్నానని చివరకు అర్థం చేసుకుని కలలుగన్న స్వార్థప్రయోజనాలు అడియాసలయ్యాయని విచారించాడు శాస్త్రి.

పులిగాడు రంగమ్మతో లోనికి ప్రవేశించాడు. 'బాబయ్యా... మా రంగికి బంగారు ఒంటిపేట గొలుసు కొన్నాను...... నాణ్యం చూడండి!' అన్నాడు పులిగాడు... 'నగల నాణ్యం నాకేం తెలుస్తుంది... ఇంట్లో ఉన్న శారిమణి నడగండి' అన్నాడు శివరాం. శారదను పిలిచాడు.

గోపి ఆత్రుతగా పులిగాడి చేతిలోంచి గొలుసు లాక్కొని చూశాడు.

శారద లోపలిగదిలో ఇల్లు సర్దుతూ, శివరాం పిలవగానే వచ్చింది.

పులిగాడు, రంగమ్మ శారదను చూసి జోహారించారు.

శారదకూడా వారిని చూచి దిగ్భ్రాంతి చెందింది ఒక్క క్షణం.

'శారదమ్మా!' పులిగాడు బంగారు గొలుసుతో ముందుకు వచ్చాడు.

'ఇంతకాలం నేను కూడబెట్టిన సొమ్ముతో చేయించిన నగ!' అన్నాడు పులిగాడు. గోపి గొలుసు పట్టుకుని ముందుకువచ్చాడు.

శారద గోపిని, గోపిచేతులోని బంగారు గొలుసును పట్టుకొని ఆనందంతో జలజల కన్నీళ్లు వదిలింది.

'మా అమ్మ!' పులిగాడు గోపివైపు చూశాడు. గోపి అమాయికంగా విభ్రాంత పోయాడు. మాతృప్రేమ పొంగి పొర్లగా శారద గోపిని హృదయానికి హత్తుకుని ఏడ్చి, అతడి మూర్ధం నిమిరింది.

శివరాం అవ్యక్తమంతా సానుభూతితో చూశాడు. ఇంతకాలం యింట్లో తనకు అపారమైన సేవచేస్తున్న గోపి...

కుమారుడికంటే ఎక్కువ ప్రేమ గౌరవం చూపించాడు గోపి అనుకున్నాడు శివరాం.

శివరాం ముందుకువచ్చి శారద చేతిలోని బంగారుగొలుసు పట్టుకుని పరీక్షించాడు.

'ఈగొలుసులోనిబంగారు నాణ్యమైనదే!' అన్నారు శివరాం శారదలు ఒక్కసారి.

బంగారుగొలుసు రంగమ్మ మెడ అలంకరించాడు పులిగాడు. పరాధీనుడైన గోపి. తన్ను పూర్తిగా గోద్రాలుగా వదిలినా, చివరికి బంగారుగొలుసు తనకు మిగిలింది అనుకుంది రంగమ్మ.

విధికుమ్మం దగ్గర ముక్కాలి పీటమీద కూర్చుని గోపిని భుజంమీద చెయ్యివేసి అభిమానంతో శారద లోనికి తీసుకుపోయింది.

పులిగాడు రంగమ్మ నిష్క్రమించారు.

శారద యింట్లో స్వయంగా వంటప్రయత్నంలో నిమగ్నురాలైంది. నల్లపిల్లి గోపి ఇంట్లోని వస్తువులజాడ శారదకు ఎఱుకపరుస్తున్నారు. నల్లటి రాజన్న నల్లటి అంట్లు తోముతోంది.

జనార్దనాన్ని తనతో భోంచేయమని శివరాం ఆహ్వానించాడు.

వ్యాయామవాదం చేర్చిన మేజాబల్ల ముందు కూర్చుని తన కుటుంబం చిత్రం గీయడానికి ఉపక్రమించేడు శివరాం.

పెన్సిలు రేఖలలో ప్రథమంగా రేఖాకృతులు ఏర్పడుతున్నాడు... మేజాబల్లమీద విద్యుద్దీపం కాంతిప్రజ్వరిల్లుతోంది... మకూచికళంకంతో దీనంగా ముఖం పెట్టిన శారద... బూట్ పాలిష్ చేస్తూన్న గోపి. తోటిలాయయిగా కుర్చీలో నిక్కి కూర్చున్న నల్లపిల్లి, ఇస్త్రీపెట్టెతో బట్టలను మడత పెడుతూ భావాం విచ్చుదన, చైతన్యం అందులో మురుస్తున్న జనార్దనం...చుట్టూ వృత్తాకారంలో భావాల తరంగాల్లో నిలిచారు. ఈ రేఖాకృతులచిత్రంలో యింక వర్ణం, లయ సంపాదించ చేసుకోవాలను కున్నాడు శివరాం.

పాశ్చాత్యనాగరికత ప్రభావంతో కూడిన భౌతిక జీవనంలోని వైపరీత్యానికి, భారతీయ విజ్ఞాన సంస్కృతుల తత్త్వవిచారమునకు, సమన్వయం కుదరక ఆధునిక యుగం వైవిక జీవితంలో సతమతమౌతోంది. ఈ సమన్వయసాధనకు తన కుటుంబ చిత్రం ఉదాహరణ కాగలదని ఆశించాడు శివరాం.

ఆ రాత్రి కలిసి మెలిసి సరదాగా కబుర్లు చెప్పుకుంటూ శివరాం, జనార్దనం, గోపి, శారద, నల్లపిల్లి ఒకే పంక్తిలో భోజనం చేశారు.

భోజనాలయాక శారద తాంబూలాలమర్చింది.

మేడమీది వెనుక వరండాలో కుర్చీలు వేశాడు జనార్దనం.

వీధిలో పండువెన్నెలవ్యాపించి వరండాలోకి తొంగిచూస్తోంది.

'ఇంద్రప్రభ కూడా నీ వెంటే ఉంది!' అన్నాడు శివరాం.

శారద నవ్వింది. ఆ నవ్వు చూసి శివరాం మాటల్లో నిజముందనుకున్నాడు జనార్దనం.

వరండాలోని కుండీల్లో గులాబిమొక్కలు పుష్పించాయి. వరండాలోని విద్యుద్దీపం కాంతిలో తెల్లగులాబీ ఒకటి పరిమళించింది. శివరాం పుష్పాన్ని కోశాడు. 'బావా నన్ను క్షమించవూ!' అన్న శారద మాట జ్ఞప్తికి వచ్చింది; జీవితంలో సాహసయాత్రకు పురికొల్పి ఎన్నో అనుభూతుల విజ్ఞానమిచ్చి ఔన్నత్యం అందిచ్చిన శారదను ఆ పుష్పంతో అలంకరించాలనుకున్నాడు శివరాం.

శారదను పిలిచాడు దగ్గరగా...

అతనిభావం అర్థం చేసుకుని, చేతిలో పుష్పం తీసుకుని శారద స్వయంగా తానే జడలో గులాబిపుష్పాన్ని అలంకరించుకుంది పెద్దవాడైన జనార్దనంఎదురుగానున్నాడని.

జనార్దనం వారిద్దరినీ చూసి నవ్వుకున్నాడు. లోలోపల. ఆత్మీయతతో హృదయం కలిస్తే ఆడంబరంగా వివాహమహోత్సవాలు జరపడమనవసరం. మంత్రాల మధ్య మంగళసూత్రం కట్టినంతమాత్రాన మనుష్యుల్లో మమతలు ద్భవించవు అనుకున్నాడు జనార్దనం.

హృదయం అందిస్తే అడవి, మునిపచ్చి మాట్లాడే స్నేహితుడు, తనజీవితంలో తాను అన్వేషించుకున్న కుటుంబంలో లక్ష్మి మయూరవి సంతోషించాడు శివరాం.

గోపి నల్లపిల్లికి కుంకంతో బొడ్డుగా నామం పెట్టాడు అల్లరిగా. పిల్లి 'మ్యావ్' మంటూ గోలచేస్తూ శారద ఒడిలోకిదూకింది. శారద నల్లపిల్లిని ముద్దుపెట్టుకుంది ఆప్యాయంగా. శారద ముఖం మీద కుంకం తిలకం ఏర్పడింది.

శివరాం శారదలు ఒకరినొకరు చూచుకుని సంతృప్తిగా మందస్మితం చేసుకున్నారు.

ఉగాదివచ్చి వడిపోనుకోలంటుంది.

జీవితంలో ఉగాది ఏర్పడింది అనుకున్నాడు శివరాం.

విద్యుద్దీపాల స్తంభం చుట్టూ కొమ్మలు అల్లుకున్న సీమతంగేడు వృక్షం ఎర్ర పుష్పాలు దీపంకాంతుల్లో దూరాన నిప్పుల మాదిరిలా మెరిశాయి.

పూర్ణచంద్రుడు నిర్మలమైన ఆకాశంలో అడ్డువచ్చే తెల్లటి మేఘాలను తొలగించుకుంటూ, తన జీవితంలో మనశ్శాంతి నిచ్చే చల్లని వెన్నెలకాంతి ఏదివ్యజ్యోతినుంచి తనకు లభించిందనే సందేహంతో కనిపించిన తారలను ప్రశ్నిస్తూ, అన్వేషణచేస్తూ సాగిపోతున్నాడు. ★

(అయిపోయింది)



అత్తయ్య ప్రేమ

చిన్నప్పు డెంత బాగుండేది!

తిరిగిరాదు కదా చిన్న తనం! హాయిగా తీయగా రోజులు నర దాగా గడచిపోయే చిన్నతనం!!

చిన్నప్పుడు అమ్మ, నాన్నగారు, అత్తయ్య, వీళ్ళు ముగ్గురే నాకు లోకం. ఇప్పుడు వీళ్ళతోపాటు లోకు లంతా నాకు లోకమే మా లోకం!

అప్పుడు అత్తయ్య, మా రాజ్య లక్ష్మమ్మఅత్తయ్య; నన్ను ఎంత ప్రేమగా చూసేది. 'రామం' 'రామం' అంటూ నన్ను ముద్దా డేది గోరు ముద్దలు పెట్టేది. అట్టట్టా తీసికెళ్ళేది. లాల పోసేది. లాలిపాడేది. అత్తయ్య అన్నం తిని పిస్తే అమృతం తిన్నట్టుండేది. అమ్మ పెట్టినట్టుండేది. అత్తయ్య అమ్మలా ఉండేది. దేవతలా ఉండేది.

అమ్మకి నేను లేక లేకపుట్టానుట! అత్తకు లేక లేక పాపలే లేరట! నేనే ఆమె పాపను. కంటిపాపగా కనిపెట్టి పెంచింది అత్త! నేను మారాంచేసినా, గారాం చేసినా 'మా రామం' అనుకునేదంతే! నేను అడింది దాట, పాడింది పాట. నేను కంతంపడితే నా కంచంలోనే అన్నం తినేది. అమ్మావాళ్ళు అప్పుడేం దుకో తళుక్కున కంట నీళ్ళు పెట్టు కునేవాళ్ళు. నాకేం తెలిసేదికాదు' అమ్మా యేడుస్తావేమేఅంటే నవ్వేది. ఏడుపు కాదనేది కళ్ళ నీళ్లు నంతో షానికూడా వస్తాయని నా కప్ప ట్నుంచీ తెలుసు!

మా యింటిపక్కనే అత్తయ్య యిల్లు. మా యింట్లో నాన్నగారు అమ్మ నేను ఉండేవాళ్ళం అత్తయ్య యింట్లో ఆవిడ ఒక్కత్తే ఉండేది. కాపోతే నేను ఉండేవాణ్ణి ఎప్పుడూ.

రామం

అత్తయ్య ఎప్పుడూ నవ్వుతూనే ఉండేది. కోపం వచ్చేది కాదు. ఏడుపూ వచ్చేది కాదు. కాని అత్తయ్య ఒక్కసారి కళ్ళ నీళ్ళు పెట్టుకోటం నే చూశాను. అంతే చూళ్లేక పోయాను. ఆవిడకు ఏడు పొస్తే నాకూ వచ్చింది. నేనూ నాన్నాగారూ, అమ్మా ఇంకో వూ రెళ్ళిపోతున్నప్పుడు రైలుస్టేషన్‌కి వచ్చింది అత్తయ్య! నా గుండె కదలి పోయింది. రైలూ కదలిపోయింది.

చాలాకాలం గడిచిపోయింది. ఇప్పుడు ఆవిడని చూడాలని వెళ్లాను. 'ఏం రామం ఎంత పెద్దవాడవయి నావు' అంటూ అత్తయ్య అదే ప్రేమతో పలకరించింది.

ఇప్పుడు అమ్మనడిగాను. 'అమ్మా ఆవిడ మన కెటువేపు బంధువు' అని. అమ్మ ఒక్కటేమాట చెప్పింది. ఆశ్చర్యానికి అంతులేక ఆనందం కలి గింది.

'ఆవిడమాకు నీవైపు బంధువే' అని.

నా కప్పు డర్థమైంది. నిజంగా లోకం ఖాతరుచేసే రక్తసంబంధం వల్ల నాకు ఆవిడ 'అత్తయ్య' కాదు. కాని, ఈ లోకానికీ, రక్తానికీ అతీత మైన ప్రేమ బంధం చేత ఆమె అత్తయ్య. అత్తయ్యకాదు. దేవత.

మరొక్కసారి చిన్నప్పటి రోజులు తలచుకున్నాను. నా జీవితంలో ఏదో మహత్తరంధ్యేయం ఏర్పడింది.

అయితే అమ్మలా పెంచిన అత్తయ్యకి నేను అల్లుణ్ణవుతానా కొడుకునా?

న్యాయాధీశుడు: — (అప రాధితో)

"మూడవ సారి ఈ కోర్టుకు వస్తున్నావని తెలిసి కూడా, నీకు సిగ్గు రావటం లేదా?"

అపరాధి: — "నా కెందు కండి సిగ్గు! ప్రతిరోజూ వచ్చే మీకు లేకపోగా!"

పంకజ్ హైదరాబాద్.

* * *

'ఒకే మనిషికీ గాడిదకూ తేడా ఏమిట్రా?'

'గాడిద ఇలాంటి ప్రశ్నలు వేయదు మాస్టారూ'

టి. వసుంధర, రాజమండ్రి.



(గతసంచిక తరువాయి)

7

ఇలా వారం రోజులు గడిచాయి.

రాబిన్‌హుడ్‌కి గడ్డం, మీసం ఇంకా బాగా రానేలేదు. ఇప్పుడతనికి ఓ కొత్తపోలిక వచ్చింది. బంగారు బాణం గెల్చుకున్న బిచ్చగాడి పోలికా కాదు. పూర్తిగా రాబిన్ హుడ్ పోలికా కాదు.

ఓరోజుపొద్దున్నే రాబిన్‌హుడ్ సరదాగా ఏదో ప్రేమగీతం పాడుకుంటూ అడవిదారంట నడచిపోతున్నాడు. ఎక్కడికి పోతున్నదీ తెలీదు ఎందుకు పోతున్నదీ అంతకుముందే తెలీదు. పైగా పాడుతున్నది ప్రేమగీతం! అది యెక్కడి

కయినా తీసుకుపోవచ్చు!!

అలా పోగాపోగా అడవి గడచిపోయింది. బీళ్ళూ, పొలాలూ కనిపించాయి. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే చల్లగా, ఆకుపచ్చగా, నిడుపాటి చెట్లతో, కొమ్మలతో కమ్ముకున్న అడవి గీ పెడుతోంది. చుట్టుపట్ల తనుతప్ప మరోపురుగు మసలడం లేదు. మళ్ళీ నడకసాగించాడు రాబిన్‌హుడ్.

పోయిపోయి ఓ పల్లెపట్టుకు చేరాడు రాబిన్‌హుడ్. 'పరగణా కబుర్లయినా తెలుసుకుందాం. లేదా అలా జల్సాగా తిరుగుదాం' అనుకున్నాడు. కొమ్ము బూర, పిల్లం



'ఈ చెట్లూ చేమలూ, ఇవన్నీ నావే. ఇదంతా నాతోట' అన్నాడు రాబిన్‌హుడ్.

బులూ, తగిన తెలివితేటలూ, ధైర్య సాహసాలు ఏవీ అతను మరచిపోలేదు. అన్నీ అతని వెంట వున్నాయ్. ప్రమాదం సంభవిస్తే బుర్రుపిట్టలా తుర్రున అడవిలోకి పారిపోగలడు లేదా నిలబడి కలబడి నెగ్గుకు రాగలడు

ఆ పల్లెదారి పట్టగానే మొదట కనిపించింది ఓ కటిక వాడు. వాడు బండిమీద వేటమాంసం వేసుకుని నాటింగ్‌హాం పోతున్నాడు. పాతికేళ్ళ వాడు పైలాపచ్చీస్ పాట పాడుతూ గుర్రప్ బండి తోలుతున్నాడు.

"ఏ సీమకు ప్రయాణం యింత పొద్దున్నే మిత్రమా' అని పలకరించాడు రాబిన్ హుడ్.

'సంతరోజు కాదంటయ్యా. నాటింగ్‌హాం పోతున్నా. గిట్టుబాటు ధరకు సరుకంతా అమ్ముకుని గుట్టు చప్పుడు కాకుండా చక్కా వస్తా' అంటూ గుర్రం కళ్ళెం లాగి బగ్గీలోంచి కిందికి ఒక్క దూకు దూకాడు

'ఈ బండెడు సరుకూ ఇవాళే అమ్మేయగలవా?' ఆశ్చర్యంగా రాబిన్ అడిగాడు

'దీనికి ఇవాళ్టళ్లాకూడా ఎందుకు. పూటలో ఖతం చేసుకు లాభసాటిలాటు కొట్టుకుని గూటికి చేరనూ' తాపీగా అనేశాడు వాడు

వాడికేసి చూస్తే పట్టమని పాతిక లేవు పిట్టలా ఉన్నాడు అలాఉన్నందుకు తగినట్టు కూతఘనంగానే ఉంది కటికవాడు ఘటికుడనిపించింది.

ఇంతలో ఓ పసందైన ఊహ తట్టింది రాబిన్ హుడ్ కి

"సరేగాని సరుకు మొత్తం ఏ మాత్రం చేస్తుంది?" అని అడిగాడు

'రెండు మార్కులు' ముక్తసరిగా జవాబిచ్చాడు వాడు

'మరి ఈబండీ, గుర్రం, మిగతా సరంజామా అంతా కలిపితే... అప్పుడెంత?' అని మళ్లీ అడిగాడు

'ఆరు మార్కులు' అన్నాడు కటికవాడు

ఒక్షణం ఆలోచించాడు రాబిన్. 'సరే ఈ ఆరు మార్కులూ తీసుకో, ఉన్నపళాన బగ్గీ నాకప్పచెప్పి తప్పుకో' అన్నాడు రాబిన్

బలేబలే అనుకుని వాడు ఆరు మార్కులు తీసుకుని 'వస్తా' అని వెళ్లబోయాడు

'ఆగు' అన్నాడు రాబిన్.

'ఏం' అడిగాడు కటికవాడు

'వస్తా' నంటూ వెడుయవేం' గమత్ గా అడిగాడు రాబిన్.

'మరి మనుషులు అంతేగా చేసేది. చెప్పేదొకటి చేసేదొకటి' చమక్ గా ఆ యువకుడు బదులు చెప్పాడు.

వాడి చమత్కారానికి రాబిన్ సంతోషించాడు

"సర్సరేగానీ—నాబట్టలు నువ్వు తీసుకుని, నీ కటిక వేషం నాకిచ్చెయ్. ఆ కత్తులూ, త్రాసూ, రాళ్లూకూడ



ఆసమయంలో చెంగుచెంగున గెంతుతూ జింకలగుంపు ఒకటి కనిపించింది.

ఇల్లా పడేయ్. నీ క్కావలసింది డజ్బేగా. ఇదగో ఇంకో అరమార్కు, తీసుకో ఇహ దయచెయ్" అన్నాడు రాబిన్ హుడ్.

'అట్లాగే' నని ఆసని చేసేసి చక్కా పోయాడు వాడు

మరి కొంతసేపటికల్లా నాటింగ్ హాం సంతలో రాబిన్ హుడ్ తన కొత్తదుకాణం తెరిచాడు ఇప్పుడతను కటిక వేషంలో కటికవృత్తిలో ఉన్నాడు అతని దుకాణంలో పేటమాంసం, ఆవుమాంసం వున్నాయి. బేరసారాలు చుట్టుపట్ల జోరుగా సాగుతున్నాయి. రాబిన్ హుడ్ దుకాణం దివాలాగా ఉంది. వాడుకగా, నమ్మకంగా చాలా రోజులుగా అమ్మే పాతవాళ్లుండగా ఈ కొత్త మేళం దగ్గరికి ఎవరు వస్తారు? ఎవరూ రావటం లేదు

ఘటికుడు కదా! ఘడియ ఆలోచించాడు. ఒక చిన్న ఎత్తు వేశాడు రాబిన్ హుడ్. దాంతో బేరగాళ్లంతా ఈ కొత్త దుకాణంమీద పడ్డారు మిగతావాళ్ళకి అమ్ముడు పోక దిగాలుపడ్డారు అంతా అమ్మే ధరకు చాలా తగ్గించి అమ్మటం సాగించాడు అంతా మూడు పెన్నీలకు అమ్మే మాంసం రాబిన్ ఒక పెన్నీకే అమ్ముతున్నాడు! మరీ పేదవాళ్ళు, పెద్దవాళ్లు, దిక్కులేనివాళ్లు అయితే అయిదుపెన్నీల సరుకు ఒక పెన్నీకే ఇచ్చేస్తున్నాడు. ముద్దొచ్చే పిల్లలు, ముచ్చట గొలిపే వయసువాళ్లు, జాలివేసే ముసలాళ్లు అయితే ఊరికే నేపంచిపెడుతున్నాడు రాబిన్.

దాంతో చుట్టపట్లవాళ్ళంతా కొట్లు మూసుకుని నోళ్లు తెరచుకు చూస్తున్నారు. వాళ్లలా చూస్తుండగానే ఉన్న సరుకంతా అమ్ముకుని రాబిన్ హుడ్ కూడా తన దుకాణంమూసుకున్నాడు మెల్లిగా వీళ్ల దగ్గరికి వచ్చాడు.

వాళ్ళందరికీ పళ్లు మండిపోతోంది. 'తాతలనాటినుంచీ సరుకమ్ముతున్నాం, ఎక్కడొచ్చి పిల్ల వెక్కిరించినట్లు ఎవడశ్శే ఏడివాళ మాలావు బేరం చేస్తాడు' అన్నాడొకడు. 'వాడితో ఏంట్రా, వాడో పిచ్చోడు. లేపోతే గాపోతే నట్టాని కమ్ముకుంటాడా సరుకంతా' అని మరోడు సందేహం బయటపెట్టాడు 'అదేం కాదురా గొడవ. ఈడెవడో గడుగ్గాయ్ పిడుగ్గాడు. బాగా తాతలు సంపాయించిన పొలంపుట్రా ఉండుంటుంది లెక్కచేయకుండా పాడు చేసుకుంటున్నాడు - సన్నాసి' అని సర్ది చెప్పాడు మధ్యలో మరోడు

ఇదంతా విన్న రాబిన్ కారుచౌకగా బగ్గీ, గుర్రం, త్రాసూ, కత్తీ అన్నీ అమ్మేశాడు. ఇదంతా చూసిన తతిమ్మావాళ్ళంతా రాబిన్ దగ్గరకు వచ్చి "అబ్బాయీ నీదే వూరూ-ఏం పేరూ?' అని అడిగారు. 'ఆఁ ఉందిలే - అదో పెద్ద కథ' అన్నాడు విసుగ్గా రాబిన్.

'ఏమిటా ఉంది-ఏమా కథ' అని గుచ్చి అడిగారు కటికవాళ్లంతా.

కాని రాబిన్ వాళ్లకేమీ చెప్పలేదు. ఏవో హుషార్ గా నాలు కబుర్లు చెప్పాడు అందులో ఓడు భలేవాడివేగాని - ఇవాళ మాతో వస్తావా విందుకి - సంత దుకాణదార్లందరికీ ఇవాళ షెరీఫ్ గారు విందు చేస్తారు. భలే హుషార్ గా వుంటుందిలే - నీ బోటిగాడు తప్పకుండా రావాలి - చూడాలి మజా' అని పిలిచాడు.

'రెడీ - విందుకుముందు మనమే సిద్ధం. అంతకన్నా పనందే లేదు' అన్నాడు రాబిన్.

ఇహ అక్కడ విందులో రాబిన్ చెప్పిన కబుర్లకీ, తిన్న రొట్టెలకీ, తాగిన సారాయి కప్పులకీ, కోసిన కోతలకీ, నవ్విన నవ్వులకీ లెఖ్ఖలేదు. దీంతో అందరికీ—అందులో షెరీఫ్ కీ తిన్న తిండితోపాటు పొట్టలు పగిలిపోయాయి.

'ఎవరా జల్సారాయుడు - భలే తమాషాగా మాట్లాడుతున్నాడు? అని అడిగాడు షెరీఫ్.

అందులో ఓ పెద్దతను లేచి - 'కటికవాడు కాదండి ఎవరో చలచిత్తంగల భాగ్యవంతుడై వుంటాడని అంతా అనుకుంటున్నాం కాకపోతే దుకాణం పెట్టి ధర్మానికి పంచి పెడతాడా సరుకంతా. ఆఖరుకి చిల్లిగవ్వకూడా మిగలకుండా గుర్రం, బండీ, కత్తీ అన్నీ అమ్మిపారేశాడు. నాకు చూడగా తాతలిచ్చిపోయిన డబ్బూ దస్కం తగలేసే దుబారాగాళ్లా ఉన్నాడు' అన్నాడు.

'అయితే అతన్నిలా తీసుకురండి" అన్నాడు షెరీఫ్.

విందులో వున్నతపీఠంమీద కూచున్న షెరీఫ్ దగ్గరికి తీసుకొచ్చారు ఈ వింత బేరగాణ్ణి.

అలా తొలిసారిగా విరోధులిద్దరూ విచిత్రంగా తాగసిల్లాగ ఎదురుబదురుగా నిలబడ్డారు. ఎవ కెవరో తెలీదు!!

'ఏం మిత్రమా - ఏవూరుమం ముందూ, వెనకా కొత్త ఉన్నవా విలా ఉన్నావే. మహా కోతలు కో

స్తున్నావే - పొలం పుష్టా బాగా చిన్నయ్యా ఏమిటి కథ? పాడి పశువులమీద బాగా వుందల్లే ఉంది. నీతో నేస్తం చెయ్యాలనీ, మీవూ(రా వాలనిఉంది. మరి నువ్వేమంటావ్?' అన్నాడు షెరీఫ్.

అందుకు వినయంగా రాబిన్ హుడ్ వంగి దణ్ణం పెట్టాడు.

'అయ్యా పెద్దలు! మీతో నేస్తం కంటేనా! నా పొలాలమాట నాకు బాగా తెలీదు. అది సర్కార్ వారికి తెలియాలి. అవి ఎన్నెకరాలో ఏమిటో! ప్రస్తుతం నేనో పెద్ద తోటలో ఉంటున్నాను. నా తాతముత్తా(డులు ఎవరు సంపాదించారో మరి! నా..రం అయినయ్ ఎహా పశువులంటారా. చుట్టూతాఅన్నీ అవ్వే..." అంటూ చుట్టూ చేయిచూపించాడు రాబిన్ హుడ్. ఎవరికీ అతని చమత్కారం అర్థం కాలేదు.

'మీ తోటలూ, పొలాలూ, పాడీ, పంటా చూడాలని నాకు తగని కోరిగ్గా ఉందోయ్!' అన్నాడు షెరీఫ్. క్షణం ఆగి 'నాకు కొన్ని పాడి పశువులు కావాలి. మంచిరకం నీ దగరవుంటే, ఓ నాలుగొందల పశువులు గల మంద నాక్కావాలి. నువ్వుకొందివిస్తా' అన్నాడు మళ్లీ.

'మీ దగ్గర ఉన్నవి చాలకనా? సరే మీ యిష్టం. అలాగే మూరు బేరం మరో బేరం లేకుండా రెండొందలు పౌన్లు చేతులో పెట్టి తోలుకెళ్లండి. మరి బయల్ దేరండి' అన్నాడు రాబిన్ హుడ్.

'డబ్బు దగ్గర ఘటికుడే! అలా కనిపిస్తాడుగాని' అంటూ ఓరచూపు చూసి ఓరకంగా నవ్వాడు షెరీఫ్.

అనుకున్న ప్రకారం మర్నాడు పొద్దున్నే నాటింగ్ హాం నించి షెరీఫను తీసుకుని రాబిన్ హుడ్ బయలుదేరాడు. షెరీఫ్ గుర్రం మీద వస్తున్నాడు. దారి చేసుకుంటూ గుర్రాన్ని నడిపిస్తున్నాడు రాబిన్. అలా నడిచి వాళ్లు షెర్ వుడ్ లోకి వచ్చిపడ్డారు. షెరీఫ్ కు వళ్లు చెమటలు పట్టింది.

'ఇటు చూడు—నీ తోటలు షెర్ వుడ్ దగ్గర ఉన్నయ్యా ఏమిటి?' అని కంగారుగా అడిగాడు షెరీఫ్.

'అవును-అవునే దొరా' అన్నాడు రాబిన్ హుడ్.

'అయితే మనం ఇప్పుడు షెర్ వుడ్ గుండా వెళ్లాలా 'ఏమిటి?' మళ్లీ అడిగాడు.

'ఆఁ! 'అవును. ఏమిటి పదిసార్లు అడుగుతారు. ఏదో భయపడుతున్నారే.' అన్నాడు రాబిన్ హేళనగా.

'దాంతో షెరీఫ్ కి రోషం వచ్చింది. అహంకారం రేగింది. 'ఆఁయ్ నాకేం భయం. 'మమ్ మమ్ మనకి భయం అంటే ఏంటో ఇంతవరకు తెత్తెలీదు' అన్నాడు దడతో తడబడి మాటలు రాక!

రాబిన్ గలభాగా పగలబడి నవ్వాడు. అదిరిపోయి గుర్రం అడ్డం తిరిగింది. 'మోసం! కథ అడ్డం తిరిగింది' అనుకున్నాడు షెరీఫ్!'

'అరెరె రే! అంత గాభ్రాపడి పోతావేం దొరా! షెర్ వుడ్ చూస్తే పిల్లకాయలా బిత్తరపడి నత్తుర్ నతుర్ మంటావ్. భలేభలే' అని మళ్ళీ విరగబడి నవ్వి ఎగతాళి చేశాడు రాబిన్ హుడ్.

షెరీఫ్ కేదో అనుమానంగా ఉంది గాభరాగా ఉంది కాని భరోసాగా ఉండాలని బిగబట్టి పట్టుదలగా కూచున్నాడు.

అలా మళ్లీ నడక సాగి షెర్ వుడ్ లోకి ఒక మైలుదూరంవరకు వెళ్ళిపోయారు వాళ్లు. 'ఇహ బహుశా వచ్చే జన్మలో నే నాటింగ్ హాంలో కూటికి చేరుకోటం' అనుకుని ఆశ వదులుకున్నాడు షెరీఫ్. గుండె నిబ్బరించుకుని 'మిత్రమా ఇంకెంతదూరం నీ తోట' అని అడిగాడు

రాబిన్ హుడ్ ఠీవిగా నిలబడ్డాడు. ఇప్పుడతని వైఖరీ, వాలకం మారిపోయాయి.

'దిగు మిత్రమా ఇదంతా నా తోటే' అన్నాడు చుట్టూ చెయ్యి చూపిస్తూ. "అద్గద్గో చూడు చూడు, చెంగ్ చెంగ్ న పరుగులెత్తే ఆ రంగురంగుల జింకలూ, లేళ్లూ, కుందేళ్లూ ఇవన్నీ నా సొంతం; అంటే నేన్నీకు బేరమిచ్చిన గొడ్లు. మంచివాటిన్ని ఎంచుకో—షో" అన్నాడు బిగ్గరగా రాబిన్ హుడ్.

షెరీఫ్ కి ఈ ఏకవచన ప్రయోగంతో ఏకధాటీగా వళ్లు మండిపోయింది. 'హోర్నీ పోకిరి' అనుకున్నా అనలేకపోయాడు. అక్కడికీ పెగిలిరాని గొంతుతో 'ఏమిటోయ్ వాగుడు. నన్ను నమ్మి మోసం చేస్తావా. ఎవర్ననుకున్నావో—వళ్ళు దగ్గర పెట్టుకు మాట్లాడు' అని ఉత్తపుణ్యానికే ఉలిక్కిపడి, వద్దనే అని పులుక్కున నాలిక్కరుచుకుని నానా అవస్థా పడ్డాడు షెరీఫ్!

రాబిన్ చకచకా గుర్రం దగ్గరికి పోయాడు షెరీఫ్ ను ధడాల్న కిందికి లాగి వీపు చప్పగా చరచి, మూడుసార్లు కొమ్ము బూర 'ఝుమ్మ'న ఊదాడు. షెరీఫ్ అదిరిపోయాడు వణికిపోయాడు. చూస్తూఉండగా నాలుగువేపులనుంచీ నాలుగు డజన్లమంది వీరులు విల్లం

రాబిన్ హుడ్

బాణాలతో సహా పగగొట్టుకుంటూవచ్చి చుట్టేశారు. అందులోంచి లిటిల్ జాన్ ముందుకొచ్చి 'కొరా— ఎక్కడికెళ్ళావ్ నిన్నటినించీ? ఎవరీ మహానుభావుడు—అవమానం తాగిన మొహం వీడూనూ' అని అడిగాడు

రాబిన్ అప్పుడు తీరిగ్గా జాన్ భుజంపై తట్టి - 'చూడు జాన్-నేను నిన్న వేటమాంసం అమ్ముకుందామని నాటింగ్‌హాం సంతకెళ్ళాను. ఇప్పుడు నాతో వచ్చిన ఈ పెద్దమనిషి ఎవరో తెలుసా? గాభరా పడకండి. నాటింగ్‌హాం పట్నాలో భరోసాగా బతికే ఘరానావొంగమూ నీయుడూ, మర్యాదస్థుడూ అయిన షెరీఫ్' అన్నాడు. అని అనగానే 'అయ్యా బాబోయ్' అని ఇద్దరు కత్తేసరాయుళ్ళు 'గీ'మని గాలి ఎగకీల్చి చాపచుట్టల్లా పడిపోయి, నవ్వి, లేచి కూచున్నారు. నవ్వు చగుచుకున్నారు. మిగిలిన గుంపంతా షెరీఫ్ పైనపడి ఊకకు ఊక తోకకు తోక కీ పాకేయామనుకున్నారు. కాని రాబిన్ వాళ్ళందర్నీ ఆపాడు

షెరీఫ్ పాపం భయపడి బెంబేలు పడిపోయాడు. తన కిప్పుడు మోనం అర్థమైపోయింది. ఏం చేయగండు. వలలో చిక్కినపట్టల్లే వణికిపోయాడు.

"ఇదుగో మిత్రమా - మోనం సేయటానికైనా మొగతనం ఉండాలి బురగట్టిదై ఉండాలి. ఎందుకు? నీకూ ఉంది బారెడు మీసం, బోలెడుబ్రానూ. మహా మహా నలహోదార్లంతా ఉండి కూడా పెదదార్నిపడి పడరాని అవస్థపడుతున్నాన్. అంత గాభరా పడకు. నీ ప్రాణాలకొచ్చిన భయం ఏంలేదు. చేతకానివాణ్ణిచేసి చంపటానికి నీ వంతు అది నా పనికాదు. ఈ రాబిన్‌హుడ్ అంతటి దుర్మార్గుడూ, పిరికిపందా కాదు. అయినా నిన్న చంపటమేమిటి—మూడేళ్ళు సాముచేసి మూలనున్న ముసలమ్మని చంపినట్లు" అని రాబిన్ చెప్పగానే గుంపులో ఉన్న ఓ పత్తేపరాయుడు చటుక్కున అందుకుని "ఇంతబతుకూ బతికి యింటివెనకాల చచ్చినట్లు" అన్నాడు. 'భా నోర్ముయ్‌రా' అని రాబిన్ వాణ్ణి కసురుకుని - మళ్ళీ షెరీఫ్‌వైపు తిరిగి - "దొంగెవరో దొరెవరో తెలీని పాడులోకం నిఖ్ఖలేని కబోద! ఈ లోకంలో. నీదే ఘరానా—నీదే నీతి-నిజాయితీ—పలుకుబడీ, దాని చెల్లుబడీ అంతా నీదే. కానీ - నీ దయ వచ్చినట్టు కానీ-కానీ ఇది చూడు; ఈ మాట మాత్రం జ్ఞాపకం పెట్టుకో-నీలాంటి నీచుల చేతిలో కీలుబొమ్మ అయిన న్యాయ శాసనానికి ఎప్పటికయినా నా ప్రాణం బలిచేయవలసివస్తే అది నీ విజయంగామాత్రం భావించకు. ఒక మహా వీరుడిమీద, న్యాయంమీద, ఒక పిరికిపంద, నీచుడు-విజయం సాధించాడని సంతోషపడు' అని ఆవేశపడ్డాడు రాబిన్‌హుడ్.

దండు దండూ కిమ్మనకుండా కిక్కురుమనకుండా తమ నాయకుడి ప్రసంగం తెలుసుకున్నారు.

'చూడు మిత్రమా, ప్రాణం మీద తీపి నాకు లేదు. ఇదిగో చూడు వెధవప్రాణం ఇది పోతే ఇంకో ఇంతే-లెక్కా జమా?' అంటూ రోషంగా నేలమీది ఎండు గడ్డిపోచ పీకి ఊదిపారేశాడు.

ఇంతలో వెనకాలనించి దబదబా ఫ్రయర్ టక్ పరిగెత్తుకొచ్చాడు. 'ఏం మిత్రమా-ఏమిటి హడావిడి-ఎవరీ ఆసామీ'అని ప్రశ్నలు కురిపించాడు. 'సమయానికొచ్చావు ఫ్రయర్ ఇవాళ ధుంధుమాగా ఝుం ఝుమాయమానంగా తప్పాహోళీ ఏర్పాటు చేయ్. వచ్చింది అల్లాటప్పా మనిషి కాదు. సాహసీ, రుడూ, మనవాడూ మొనగాడూ అయిన నాటింగ్‌హాం షెరీఫ్!' అన్నాడు రాబిన్ హుషార్‌గా.

'ఎట్టెట్టెట్టా! విందు బల్ పసందుగా చేద్దాం. తీసుకురండి. మజా మాంసం, ఎర్రలేడికైమా, తాజావెన్న, దిట్టంగా రొట్టెలు, నోరు చిలకపోయేపుల్ల సారాయి. ......" అంటూ ఏకరువుపెడుతూ వెళ్ళిపోయాడు ఫ్రయర్. అతను, కూడా చాలా ఆశ్చర్యపోయాడు. ఇప్పుడితను రాబిన్‌హుడ్ అని తెలిసింది.

షెరీఫ్‌కు జ్వరం వచ్చినంతపని అయింది. తెల్లమొహం వేశాడు చేతులు పడగాలికి రెపరెలాడే చిగురుటాకుల్లా వణికిపోయినాయి. ఎదురుబదురుగా తానూ, తన విరోధీ యింతదగ్గర్లో తారసపడతాననుకోలేదుఅతను అందులో షేర్‌వుడ్‌లో! నీరసపడిపోయాడు

"ఇదుగో రాబిన్-నన్ను మీరు చంపినా సరే-నేను విందుకు రాను. మీకు కావల్సింది డబ్బు. ఇదుగో తీసుకో"అంటూ దొణదొణా మూట విప్పి కుమ్మరించాడు రెండొందల పౌన్లూను. "ఇహ నాదార్ని నన్ను పోనీ" అన్నాడు.

మొత్తం మీద రాబిన్‌హుడ్ జట్టు షెరీఫ్ సొమ్ముతో పాటు, గుర్రం కూడా లాక్కొని, బలవం

(55-వ పేజీ చూడండి)

★ ఉత్తరాలు ★

(2-వ పేజీ తరువాయి)

తరువాత నేనెక్కడ ఉంటానో తెలుసా? చెప్పుకో చూద్దాం! నేను చెపుతా విను. నీకోసం, పుస్తకాల కొట్టు వద్ద ఎందుకో నాకు తెలియకుండానే నా కాళ్ళు నన్ను కొట్టు వద్దకు తీసుకుపోతవి. ముఖ్యంగా నన్ను ఆకర్షించేవి నీలోయున్న "కార్టూను" బొమ్మలు. కాని వాటికి నీలో ఎక్కువ స్థానం లేదా! వారంవారం తగ్గిపోతున్నాయి.

యం. శ్రీరాములు, భువనగిరి.

నిరాయుధీక "రణసమస్య"

9-3-60 వారపత్రికలో మీరు వ్రాసిన నిరాయుధీకరణసమస్యపై వ్యాసము చాలా బాగున్నది. ప్రపంచప్రజలను వేధించు సమస్యలపై మీ పత్రిక ప్రత్యేకమైన వ్యాసములు ప్రచురించినచో మిక్కిలి ఉపయోగముగా, యుండును. ఆంధ్రసచిత్ర వారపత్రిక తెలుగువారపత్రికలలో విశిష్టమగునని తెల్పుటకు పై వ్యాసములే తార్కాణములు.

ఎస్. వి. నరసింగరావు, దిమిలి.

బి. ఎన్.

"బి. యన్. రెడ్డిగారు" నూతనతరగతి శైలిపెట్టి '(రాజమకుటం) గురించి మీ 9-3-60 వారపత్రికలో చాల సున్నితముగ వ్రాశారు. ఏది ఏమైనప్పటికి "రాజమకుటం" రెడ్డిగారి అంతస్తును అందుకోలేకపోయిందనే చెప్పాలి. అయితే, యిది రెడ్డిగారి మొదటి జానపదచిత్రం కనుక, ముందుముందు చక్కటి చిత్రముల నందించగలరని ఆశించవచ్చు.

యం. రామనాథము, కర్నూలు.

ఎప్పుడూ ఇంతేకాదు

'ఎప్పుడూ ఇంతే' కార్టూన చిత్రములు ఎప్పుడూ ఇంతే అనిపించుకోకుండా మార్చి నెల పత్రికలలో మార్పు కనిపించి చదువరులకు చాల ఉత్సాహము కలిగించుచున్నవి. అటే అప్పుడప్పుడు మారుస్తూ వేయుట మంచిదని నా అభిప్రాయము.

సరస్వతి, మద్రాసు.

నుడికట్టు

2-3-60 పత్రికలో 17 వ నుడికట్టు జవాబులో 15 అడ్డం 'మధూళిక' అని నింపినారు. కాని మధూళిక అనుపదమునకు అర్థము డిక్షనరీలో లేదు. ఇది యే విధంగా ఇవ్వగలిగినారు?

10-3-60 పత్రికలో 18 వ నుడికట్టు జవాబులో 8 అడ్డం (నడుము చెల్ల చెదరింది) జఘనము అని ఇచ్చినారు. జఘనము అంటే మొలకాని నడుము కాదు.

ఎ. వి. కామేశ్వరి, హైదరాబాదు.

* * *

* మధూళిక అంటే పుప్పొడి (సూ. శబ్దరత్నాకరం.) మొల, నడుము ఒకటి కాదా?

జరిగిన కథ

సుమారు 10 సంవత్సరాలనుండి మీ పత్రిక చదువుతూ ఉన్నాను. మధ్య మధ్య కొన్ని పత్రికలు చదివే భాగ్యం కలగలేదు. కారణం ఏజంటు వద్ద సక్రమంగా దొరక్క పోవుటయే. నా చిన్న సలహా, పెద్దకథలు సీరియల్ గా వేసేపుడు అప్పటి వరకూ జరిగిన కథ సంక్షిప్తంగా వేస్తే పాఠకులకు చాల ఉత్సాహంగా ఉంటుంది. "హరివంశం" లాంటి పురాణగాథలకు అంత అవసరం లేదు. కాని వేస్తే ప్రమాదం లేదు.

గం. లక్ష్మణరావు, ఖాపరి ఖేడా.

సరళ సలహా

"పిట్ట కొంచెం కూత ఘనం" అన్నట్టు "ప్రసూనం చిన్నదైనా పరిమళం అధికం" అన్నట్టు మన వారపత్రికలో మీరు ప్రచురిస్తున్న "సరళ గారి సలహా" చిన్నదైనా దాని విలువను కట్టలేము. 2-3-60 సంచికలో సరళ గారి సలహాలోని విషయాలు మరువరానివి: "మనలోని బధవాయత్వం వదిలించే పాటః అనూరాధ మాట" అన్న వారి మాట విజ్ఞాన కోటకు దారితీసే పూలబాట. ఆలోచనకు రాచబాట.

ఎస్. లక్ష్మీనారాయణ. గుంతకల్లు.

* * *

"భామాభిరామాయణం" చాలబాగుందండీ! నా కాబోయ్యే భార్యకు (ఇంకా పెళ్ళి కాలేదులెండి) కనీసం 8 సం॥ ట్రెయినింగ్ బాగుండునవిపించిందండీ

ఎ. పురుషోత్తమరావు, హైదరాబాద్.

★

కథానికల పోటీ

"ఆంధ్రప్రదేశ్" తెలుగు, ఉర్దూ సంచికలకై కథానికల పోటీ నిర్వహింపబడుతుంది.

ఒక్కొక్క భాషలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందిన కథలకు వరుసగా రూ. 200, రూ. 100, రూ. 50 బహుమతులు యివ్వబడుతాయి.

కథను టైపు చేయించి లేక దస్తూరీలో అక్షరాలు తెలిసేటు వ్రాసి నాలుగు ప్రతులలో పంపాలి. అవి స్వతంత్ర రచనలయి ఉండాలి. అనువాదాలు, అనుసరణలు అంగీకరించబడవు. కథ స్వతంత్ర రచన అనీ, అది మరెక్కడా ప్రచురించబడ లేదని తెలిపే రచయిత సర్టిఫికేటు కథతో పాటు జతచేసి పంపబడాలి

కథ 4000 మాటలకు మించకూడదు. ఇతివృత్తం ఆంధ్రప్రదేశ్ లో ఏదో ఒక జిల్లా జీవితానికి సన్నిహితమయి, స్థానిక సంప్రదాయాలకు సంబంధించి వుండాలి.

ఈ విషయంలో యిందునిమిత్తం నియమించబడిన సంఘం నిర్ణయమే తుదినిర్ణయం.

కథల సమర్పణకు 1960 ఏప్రిల్ 1-వ తేదీ ఆఖరురోజు. ఆ తేదీ తరువాత వచ్చే కథలు పరిశీలించబడవు

రచయిత పేరు, పూర్తి చిరునామా విడిగా ఒక కాగితంపై వ్రాయబడాలి కాని కథ ప్రతులలో ఎక్కడా వుండకూడదు.

పోటీకి పంపే కథలను ఆంధ్రప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టరు హైదరాబాదు దక్కన్-1 చిరునామాకు పంపాలి

(20-వ పేజీ తరువాయి)

ఈ పాములు మన కృష్ణుణ్ణి ఏమిచేస్తాయి. చూడండి. ఇవ్వాళ్లీ పీటికి మూడింది అని అంటున్నారు. యశోదకు ఈ మాటలు వినిపించడంలేదు ఆమె సొమ్మసిల్లిపడిపోయింది. బంధువులు ప్రయత్నంతో ఆమెను మేల్కొల్పారు ఆవిడ. కృష్ణుణ్ణిగూర్చి అతికరుణంగా విలపించింది "నా తండ్రీ! నేను ఏమిపాపం చేశాను! నీవంటి వాడు నాకు పుత్రుడై పుట్టాడని లోకం కళ్లల్లో నిప్పులుపోసుకున్నదిరా! నా తండ్రీ! నేను ఇప్పుడు ఇట్లా అయిపోయినాను. దైవం గూడా నన్ను చూచి ఓర్వలేక, నాకు, నీకు, ఇటువంటి ఆపద తెచ్చిపెట్టాడు. నాన్నా! నా తండ్రీ! వెన్నలు దొంగిలించావని నిన్ను రోటికి కట్టిన పాపాత్మురాలిని ఇట్లా శిక్షిస్తున్నావా! నా తండ్రీ! నీకు పూతన లెక్కలోకి రాలేదు. శకటుడు నీ కాలితాపునకు నిల్వలేదు. ఈ పాములు నీకో లెక్కా! నా నాన్నా! నా కోసం వాటిని చంపిరారా! నాన్నా! నామీద నీకు ఎప్పుడూ కృపే. ఇప్పుడు నేను శోకాగ్నిలో పడిపోయినాను. తండ్రీ! ఈ పేతుచేస్తావా? ఏది! చిరునవ్వులు చిందే ఆ చిన్నిముఖం! నా తండ్రీ! ఇట్లా చూపించు. మా నాన్న కళ్లు తామరపూలమ్మా! నాన్నా! ఏవీ వాటిని ఒకసారి నాకు చూపించు; నీకోసం అడవిలో వుండి మీ నాన్న ఎంతో కష్టపడి ధనం కూరుస్తున్నాడు! నాన్నా! తల్లిని, తండ్రిని ఆర్తిలో ముంచివేస్తావా! నాన్నా! అగి పాడుల పాలురా! విషపు పాము. విషాటవిని ఖండించిన నీకు ఇదో లెక్కా! నాన్నా! నా తండ్రీ! మీ అమ్మను ఏమిచేసి పోవలచుకున్నావురా?"

రోహిణికి ఏమీ తోచలేదు. అప్పటికే బంధువులు అనేక రకాల మాటలు మొదలుపెట్టారు. ఇంక ఇటువంటి పుత్రుడు వెయ్యి జన్మలు ఎత్తితేమాత్రం పుడతాడా! అంటున్నారు. నందగోపుడికి ఏమీ తోచలేదు. బంధువుల మాటలువింటూ నుంచున్నాడు. అతనిలో దుఃఖంవుంది; లేదు; విచారం వుంది; లేదు. అతడుగూడా యశోదలాగా వివశుడౌతున్నాడు; లేదు. ఇట్లా మడుగులోపడి, పాములచేత ఎవరు చిక్కినా ఓర్వడం కష్టమే! కన్న కడుపు ఇట్లా అవుతుంటే, అంతకన్నా నరకం ఏమిటి? అని బంధువులు అంటున్నారు. నందుడు వింటున్నాడు. ఇది యేదో వెలకట్టరాని మాణిక్యం! ఇప్పుడు బొగ్గయిపోతుంటే, చూస్తూ వూరుకుంటారేమిరా! అంటున్నారు. నందుడు వింటున్నాడు. రోహిణికి ఆ మాటలు కర్ణకఠోరంగా వున్నాయి. మడుగులో పోరు ఘోరంగా సాగుతోంది. కృష్ణుణ్ణి పట్టుకుందామని పాములు; పాములను పట్టుకోవాలని కృష్ణుడు; ఒకరిని మించి ఒకరు పోరాటం సాగిస్తున్నారు. కృష్ణుడు ఒకసారి ఆదికచ్ఛపంలాగా, ఇంకోసారి ఆదివరాహంలాగా, ఇంకొకసారి ఆదిమత్స్యంలాగా, సర్పాలను కలగుండు పెడుతున్నాడు. ఆ సర్పాలు రోషసంపూర్ణులై కృష్ణునిమీదకు కసిగ దూకుతున్నాయి పడగలువిప్పి మోదుతున్నాయి. తోకలుచాచి కొడుతున్నాయి కృష్ణుడు వాటికి అందడంలేదు. లీలగా ఆడుతున్నాడు. నవ్వుతున్నాడు కేరింతలు కొడుతున్నాడు. గోపాలురకు ఇది అంతా ఏదో భీభత్సంగా వుంది. వారు ప్రాకృతులు. వారికి ఈ లీలలు అర్థంకావడంలేదు. పాములు చుట్టుముట్టగా కృష్ణుడు ఏమో అయిపోతున్నాడని భయపడుతున్నారు. రోహిణి రాముడు ఎక్కడ వున్నాడా? అని చూచింది. రాముడు కన్పించాడుగాని, అతడు అదోవిధమైన స్థితిలో వున్నాడు. అతని దగ్గరకుపోయి, కృష్ణునికి తోడు పోవలసిందిగా చెబుదామనుకున్నదిగాని, దగ్గరకు పోలేకపోయింది. గోపాలురంతా తాము గూడా యమున మడుగులో దూకి, కరుకు పాములతో పోరాటం సాగించి, కృష్ణుణ్ణి విడిపిద్దామని మొండి తెగువకు వచ్చేస్తున్నారు. నందుడు వారిని ఆపలేకపోతున్నాడు. యశోద పని ఏడుపులు, పెడబొబ్బలుగా వుంది. తాను చెప్పిన మాటలను కృష్ణుడు వినిపించుకోలేదని ఆవిడగూడా మడుగులో దూకుతానంటున్నది. గోపికలు ఆమెను పట్టుకు ఆపుతున్నారు. రోహిణివచ్చి యశోదను కేకలువేసింది. "యశోదా కృష్ణుణ్ణి ఈ పాములు ఏమిచేస్తాయే! వాడు ఆడుకుంటున్నాడు" అంది. "అందుకే మీకు చీమ కుట్టడంలేదు. అయ్యో! మా భర్త! ఆయనకుగూడా మీకు పట్టిన పిచ్చే పట్టినట్లు వుంది. ప్రాణువులాగా నిలబడి కన్నులు అప్పగించి చూస్తున్నారు. పిల్లవాడు ఏమైపోతాడా? అన్న దుగ్ధ ఎవ్వరికీ లేదు" అంటూ వలవలా విలపించింది. నందుడు రోహిణిదగ్గరకు వచ్చాడు. "అమ్మా! ఏమిటి ఉపాయం. భగవంతుడు ఏదో మహాభాగ్యం తెచ్చిపెట్టినట్లువుంది, రామయ్యను అడిగి చూద్దామా?" అని రహస్యంగా ప్రశ్నించాడు.

ఆవిడ వద్దు అన్నట్లు తల ఊపింది. ★

రాజధాని కబుర్లు

(4-వ పేజీ తరువాయి)

చేసిన గాయాలున్నాయి. రెండూ అతని పిడుగులవే. డాక్టరు వచ్చి పరీక్షచేసి చూశారు. గాయాలు ఉదయం ఆరుగంటల ప్రాంతాన చేసినవే అని తీర్మానించారు."

"ఇంతకీ తమాషా ఏమిటో తెలుసా? అతని తం ... కూడా తిరుగులేదు. లోభత్వం దొంగలకుకూడా పనికిరాదనుకో. అనుమానం వేసింది అధికారులకి. తీవ్రంగా ప్రశ్నించారు, దబాయించేసరికి ఒప్పుకున్నాడు. అసలు బంగారం, డబ్బు తీసుకురాలేదట. యజమానివద్ద తీసుకొని, కర్నూల్ లో తనింట్లోనే పాతిపెట్టి వచ్చాడు. పోలీసులు కర్నూలువెళ్లి బంగారం, డబ్బు అంతా తీసుకొచ్చారు. ఇప్పుడు వాళ్లను మనక సెంట్రిటు శ్రీ లక్ష్మారెడ్డి అతన్ని విచారిస్తున్నారు" అంది వృ. జ. స్థా.

"అన్నా! బంగారం ఎన్నెన్ని చేతులు పన్ను చేయిస్తుందో!" అని తలకాయ ఊపదనుకొని ఆడించి, ముక్కుందనుకొని వేలేసుకుంది శ్రీ కృ. జ. స్థా. ★

రాబిన్‌హుడ్

(52-వ పేజీ తరువాయి)

విడిచిపెట్టారు. చచ్చి చెడి కాలినడకన కొంపచేరిన షెరీఫ్ ఆ తర్వాత మూడురోజులు మంచంపట్టి, నాలుగురోజులు అందరిమీదా ఎగిరిపడి, సలహాదార్ల ఉద్యోగాలు ఊడగొట్టబోయాడు. కానీ ఒక సలహాదారు 'ఇది ఓ మంచికే నయ్యా. ఇంతకీ వాడిస్థావరం ఎక్కడో మనకి పట్టుచిక్కింది' అంటూ బిగించిన పిడికిలి చూపించాడు. గుప్పిలి తెరిచి 'ఏమిటిచిక్కింది. నీబొంద. మిమ్మల్ని మేపలేక నా ఖజానా!' అన్నాడు. షెరీఫ్. 'మేమే వద్దని సలహా చెప్పినట్లుంటే వాడి గుట్టూమట్టూ మనకు తెలిసేదా ఏమన్నానా' అని నచ్చచెప్పాడు సలహాదారు. దాంతో మళ్ళీ సలహాదార్లందర్నీ ఉండిపొమ్మన్నాడు షెరీఫ్!

(ఇంకావుంది)

★

సినిమా


ఎక్సైజ్ డ్యూటీ:
"ఫిలిం పరిశ్రమపాలిటి అణ్వాస్త్రం"

ఎక్స్‌పోజ్‌డ్ ఫిలింపై మీటరుకు 10 నయా పైసలనుంచి 50 నయాపైసలవరకు ఎక్సైజ్ డ్యూటీని ప్రభుత్వం విధించడంవల్ల మద్రాసు ఫిలింవర్గాలలో అపూర్వమైన సంచలనం కలిగించింది.

ఆంధ్ర ఫిలిం ప్రముఖులు మన పత్రిక ప్రతినిధితో జరిపిన గోష్ఠులలోను, ఇతర సందర్భాలలోను ఎక్సైజ్ సుంకంపై వెలిబుచ్చిన అభిప్రాయాలివి:

శ్రీ బి. ఎన్. రెడ్డి

ఎక్సైజ్ సుంకంవల్ల ముఖ్యంగా దెబ్బతినేవి తెలుగు, బెంగాలీ, ఒరియా, కన్నడం, మరాఠీ చిత్రాలే. వీటిమార్కెట్లు చాలా కొద్ది; పరిమిత మైనవి. ఇప్పుడు ఒక్కొక్క ప్రింటుకు ఏడెనిమిదివేల రూపాయలు ఖర్చుపెట్టవలసి వుంటుంది. నాలుగైదు లక్షల రూపాయలు మాత్రం సంపాదించ వీలైనవి, కొన్ని పట్టణాలలో, పెద్ద గ్రామాలలో కొత్త చిత్రాలకు ఎంతకాలమైతే నిర్మాత "షేర్" రాగలదు? ఏడెనిమిదివేలు పెట్టి ఒక్కొక్క ప్రింటు తీసే నిర్మాతకు ఆ కాపీపై తన డబ్బురావాలంటే కనీసం పాతికముప్పయి వేల రూపాయలు వసూలు కావాలి. ఎక్కడిది సాధ్యం? అసలిది సాధ్యమా? కొత్త చిత్రాలగతే ఇలావుంటే సెకండ్‌రన్ చిత్రాలు పన్నుల వాహినిలో కొట్టుకుపోవలసిందే. కొత్తపన్ను కొత్తబాధలు తెచ్చిపెట్టింది. కాంగ్రెసు కొత్త అధ్యక్షునికి "ధన్యవాదాలు" పంపాను.



సమాజంలో పెద్దమనుషుల నిజస్వరూపం బైటపెట్టే "పతంగ్" హిందీ చిత్రంలో రాజేంద్రకుమార్, మాలాసిన్హా.

"గిలిగింత"

పత్రికాముఖంగా పాఠకుని ప్రశ్న: సినిమా శాస్త్రమా? కళా?

నిర్మాత: రెండూ కాదు ప్రభుత్వపు అత్తరికం చవిచూస్తున్న సక్కుబాయి! శ్రీలక్ష్మమ్మ!!

శ్రీ బి. నాగిరెడ్డి

కొత్తపన్ను ప్రకారం అని ఒక్కొక్క చిత్రానికి అదనంగా లక్షరూపాయలు కట్టవలసి వుంటుంది. ముందు వడ్డన ప్రభుత్వానికి. ప్రింటుఖర్చుకంటె పన్ను ఖర్చు ఎక్కువ. కళాలక్ష్మి హత్యకు ఎక్సైజ్ డ్యూటీ కొత్త "అణ్వస్త్రం."

శ్రీ పి. పుల్లయ్య

కొత్తపన్నువల్ల కోట్లవసూలు 75 లక్షలే వస్తుందని చెప్పడం "మొరార్జీ మహాత్మ్యం."

శ్రీ అశ్వద్ధ నారాయణ

ఎక్సైజ్ డ్యూటీ, అమ్మిన వసువులకే వర్తిస్తుంది. శాంతినివాసాలైన సినిమాలు టిక్కెట్ల్‌గా విక్రయవస్తువులు కావు ఫలో కోరు!!

శ్రీ సి. సీతారామ్

అనేక చిత్రాలు విడుదల కానున్న ఈ పెళ్ళిపందిడిలో ఎక్సైజ్ డ్యూటీవార్త అశనిపాతం వంటిది. వ్యభిచారిణులు ఢిల్లీలో నిరసన ప్రదర్శనలు జరిపి తమ కోర్కెలు నెరవేర్చుకొన్నారు. జనతా పుచ్చుకొనిపోదాం ఢిల్లీకి. పదండిముందుకు. ★

సాధారణ సంస్థ అసాధారణ చిత్రం


"నిత్యకళ్యాణం పచ్చతోరణం"



సనాతనుడుగా సి. ఎస్. ఆర్.

రవుశ్రీ వారి చిత్రం మూడు అక్షింతలతో పనులు ప్రారంభించి, విరామానికి పది అక్షింతలను పుంజుకొని. కష్టకాల ఘటంలో తొమ్మిదికి తగ్గింది. ఆ ఘటంలో సుడిగుండం సంభావనలకంటే సంఘటనలు. వడి వడిగా మార్పులు అవసరం. ఇది ఒక్క విషం తగ్గినందువల్ల తొమ్మిది అక్షింతలతో శుభారంభం ముగిసింది. అయినప్పటికీ సినిమాలు వినోదప్రధానమూ ప్రయోజన రహితమూ అనే భావం పెరుగుతున్న ఈ ద్వితీయ ప్రణాళికాంత కాలంలో సినిమా సందేశమివ్వగలదని అటు దేశానికీ, సాధారణ తారాగణంతో అసాధారణచిత్రం తీసు

(60 వ-పేజీ చూడండి)



చలం.

"జగన్నాటకం"

రఘుపతి కొత్తసంస్థ. ఎస్. ఆర్. పినిశెట్టి దర్శకత్వానికి కొత్త. తారాగణం మాత్రం పాత హేమాహేమీలు-'ఫస్ట్ బెంచర్స్' లే. ఈ కొత్త సంస్థ, ఈ కొత్త దర్శకుడు సామాన్య తారాగణంతో తెలుగు చిత్ర రంగానికి ఒక అపూర్వ సందేశం వినిపించారు. గుణం కులాన్ని బట్టీ, సంస్కృతి జన్మని బట్టీ రావనీ, సంస్కార పరిమళం కలుగజేయడానికి వ్యక్తి పెరిగిన పరిసరాలూ, పెంపకపు విధానాలూ కారణమనే నగ్నసత్యాన్ని తన సందేశంగా వినిపించే చిత్రమే "నిత్యకళ్యాణం పచ్చతోరణం". మానవుని మానవతా, కులమును గూడా జయించినప్పుడు ప్రపంచం నిత్య కళ్యాణం పచ్చతోరణమై భాసించగలదని చాటి చెప్పిన చిత్రం కూడా ఇదే.

ఒక సనాతనుడు ఫలానావారి బిడ్డ అని తెలియకుండా ఒక హరిజన పాపను పెంచి పెద్దచేస్తాడు. బాలుని పెంపకం ఆయన ఆచారాల ననుసరించే జరుగుతుంది. తన స్వంత కుమారుడు ఆయన వ్యసనాల చేత పేదవానిగా విరక్తుడుగా పెంచబడతాడు. ఆయన చివరకు ఆతడే తన పుత్రుడని తెలుసుకొని జన్మలో ఏముంది, జాతిలో ఏముంది జీవించే పద్ధతే జన్మకూ, జాతికీ కొత్తదని గ్రహిస్తాడు. ఇదీ కథ.



కృష్ణకుమారి.

మనతారలూ - స్టూడియోలూ

ఈ వారం చిత్రజగత్తులో ఉరుములూ, మెరుపులూ మహా వినిపించినవి; చాలా కనిపించినవి. ప్రశ్నలు మూటకట్టుకుపోయిన రచయిత పైనే ప్రశ్నల మూటలు వేశారు!

గ్లిసరీన్ పూసి కన్నీరు తెప్పించే నటి నటా?

జీవిత పులోతులను లోక, పైపైన స్పృశించి కృత్రిమపు జీవితం చూపే చిత్రాలు చిత్రాలా?

కుందేటికి ముప్పయి కాళ్ళు లేవూ? మా నటుడు పట్టిన కుందేటి కాళ్ళు ఇవిగో, లెక్కపెట్టండి, లెక్కలిచ్చా!

ఈ ప్రశ్నల, సమాధానాల చిత్రోదంతం...

గుణ సుందరీ.... గ్లిసరీనూ........

“సుబహ్ కా తారా” తార, అప్పుడు కాంతారామ్ సతి జయశ్రీ ఏనటి అయినా ఒకే ఒక దర్శకుని చిత్రాలలోనే నటించాలనీ, దర్శకులు వేరయితే నటనరీతులూ వేరై తారలు తబ్బిబ్బు అవుతారని ఒక గోష్ఠిలో చెప్పారు. ఆ అభిప్రాయం వెలిబుచ్చి కొద్ది కాలానికే ఆ నటీమణి వేరొక దర్శకమణి చిత్రంలో నటించడం జరిగింది కూడా. ఇద్దరు దర్శకుల రీతులలో ఎవరిది విశిష్టం చెప్పాన్న అని ఆదిలో ఆమె బుగ్గపై వేలు వేసుకొని ఆలోచించ నారంభించారు.

దర్శకులు వేరైనందున జయశ్రీని ఆలోచన వరిస్తే కాలం వేరైనందున శ్రీమతి జూనియర్ శ్రీరంజనిని ఆలోచన చుట్టుముట్టింది. దాదాపు పుష్కరం క్రితం ఒక రకం పాత్ర, తిరిగి ఇప్పుడు కొత్తరీతిలో దాదాపు అదేరకం భూమిక నిర్వహించిన ఈ అసమాన శోకశాంతిపాత్రధారిణి వాటిలో ఏది ఉత్తమంగా భరించానా, ధరించానా, వరించానా అన్న ఆలోచనలో సతమతమైనారు.

నాడు “గుణసుందరి కథ”లో “గిడిగిడి” దైవాధీనంతోటి, నేడు “మహాకవి కాళిదాసు”లో (విక్రి) కౌశికుడుతోటి మారుపడిన చెరలు చూసే గుండె తరుక్కుపోతున్నది. గుణసుందరిగా బాగా నటించారా? విద్యాధరి (కాళుని వరించిన రాజకన్య)గా బాగా నటించారా? అని ప్రశ్నించగానే ప్రేక్షకులను శోకసముద్రంలో ముంచగల శక్తికల శ్రీరంజని యోచనా సముద్రంలో 'పడి'నారు కొంతసేపటికి నిర్ణయ తీరానికి చేరి “మొదటిపాత్ర (గుణసుందరి) మొదటిసారి నాకు పేరు తెస్తే రెండవపాత్ర ఆ పేరును సంపాదిస్తుందనుకొంటాను” అని జవాబిచ్చారు.

రెండవపాత్ర మరింత గంభీరమైనది. చూడదగ్గది. వృక్షం విత్తుకు ఎంత ఋణపడి వున్నదో కాళిదాసుతో సహా అన్ని చిత్రాలలో తననటనకు గుణసుందరి నటన అంత ఋణపడి వున్నదని సాంఘిక, చారిత్రక, పౌరాణిక, జానపద చిత్రాలలో బాష్ప ప్రధాన భూమికలు మిన్నగా వహించిన శ్రీమతి శ్రీరంజని చెప్పారు. తను [illegible]

సుందరి'తో శాశ్వతరూపం సృష్టించిన దర్శకబ్రహ్మ [illegible] అభిప్రాయం ఆమెలో వున్నట్లు నాకు తోచింది.

స్కూలు దశలో స్టేజి ఎక్కి, 22 సంవత్సరాల క్రితం అక్కగారు శ్రీమతి (సీనియర్) మంగళగిరి శ్రీరంజని తోపాటు “మార్కండేయ”తో వెండితెరకు పరిచయమైన జూనియర్ శ్రీరంజని, “కాళిదాసు”లో తన నటనపై సరియైన తీర్పరులు విమర్శకులూ, ప్రేక్షకులేనని అభిప్రాయ పడుతున్నారు.

“సర్వే, ఈ అభిప్రాయాలు మార్పి

సారణీవారి “కాళిదాసు”లో మహాకవి తనను మరచినందున కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న రాకుమారిగా శ్రీరంజని.



తర్వాత (చిత్రం విడుదల లేని తర్వాత) ఎలాగో వసవి. మొత్తం కాళిదాసులో ఏ భాగంలో అద్వితీయంగా నటించారనుకొంటున్నారు?" అని ప్రశ్నించాను. ఆ ఘట్టం అంత గొప్పది కాబోలు. ఆ వేళం అప్పుడు లేక. "మహాకవి (కాళిదాసు) విద్యాధరిని మరచిపోయి నప్పుడు ఆ వ్యధను ఎంత చక్కగా ప్రదర్శించాననుకొన్నారు?" అని ఇట్టే చెప్పి, చెమ్మగిలిన కళ్ళకు చేతులు అడ్డం పెట్టుకొన్నారు. ఇంతలోనే ఆత్మే చాలుక కొరక్కొని... "అయినా ఏది గొప్పదో నిర్ణయించవలసింది విమర్శకులూ, ప్రేక్షకులూ.. అని ఇందాక నేను చెప్పాను" అన్నారు!

'పోనిలెండి. మీరు చెప్పిన ఘట్టంలో కంటనీరు వచ్చిందా' అని వేరే అడగను మెందుదూ! అంతకుముందు సీనులో గ్లిసరిన్ కోసం వెతికారా?"

"అప్పుడు కాగుకనా ఇంకెప్పుడూ నావృత్తికు గ్లిసరీన్ ఉపయోగించే దుస్థితి రాలేదు అన్నారు గర్వంగా.

"కన్నీటికోసం గ్లిసరీన్ ఉపయోగించే నటీనటా?" అన్నట్లున్నవి అప్పటి ఆమె ముఖకవళికలు.

పదిహేనేళ్ళ క్రితం శ్రీ చిత్రపు నారాయణమూర్తిగారి 'భీష్మ'లో మొదటిసారి వయోజనపాత్ర ధరించిన జనరంజనిని సాంఘిక పాత్రాభినయం సులభమా? సాంఘికేతర పాత్రాభినయం సులభమా? అని అడిగాను

"సీత, కవికి ఇటువంటి పాత్రలకు ఏనాడో రూపకల్పన జరిగివున్నది. అందులో నా కళ ప్రత్యేకత చూపేందుకు అవకాశం తక్కువ. నిత్యజీవిత (సాంఘిక) పాత్రలో విలీనమై ఒప్పించడమే నా కళకు అగ్ని పరీక్ష" అని అన్నారు గృహమే సర్వస్వమూ స్వర్గధామమూ అని భావిస్తున్న బంగారుతల్లి గృహిణి శ్రీరంజని.

కొత్తదర్శకుడూ... నూతన ఘనమూ...

ఎస్. డి. లాల్ అనగానే కవరాయి రావర్తింపారనీ, తొలిచిత్రమనగానే ("సహస్ర శిరచ్ఛేద అపూర్వచింతామణి") దర్శకత్వంలో ఆయన అ, ఆ లు ప్రారంభించారని భావించి ఆ 29 ఏళ్ల యువకుడు బసచేసిన హోటలు గదిలో అడుగుపెట్టాను.

"పిల్లకాకికేమి తెలుసు ఉండేలు దెబ్బ" అని అనుకుంటూ హైదరాబాద్ నుంచి హాలీవుడ్ వరకు వ్యాపించిన చిత్రసీమపై ప్రశ్నల వర్షం కురిపించాను. లోతులు లేని ఒకొక్క చిత్రాన్ని ఆయన ఖండించిన రీతి చూస్తే ఈ విజయవాడవాసి నిజంగా సహస్ర (చిత్ర) శిరచ్ఛేదకుడే అనిపించింది. ఆయన మద్రాసులో ఒక్క పెద్ద గ్రహణశాఖలో తప్ప తక్కిన చలనచిత్ర శాఖలన్నింటిలోను 11 సంవత్సరాలకు పైగా సహాయకునిగా పనిచేశారు. ఇప్పుడే తొలిసారి "అపూర్వ చింతామణి"కి దర్శకత్వబాధ్యత వహించే అవకాశం వచ్చింది. శ్రీ లాల్ కు జీవితపు విలువలు నిరూపించే చిత్రాలంటే అమితమైన ఇష్టం. నిత్య జీవిత సత్యాలు నిరూపించే చిత్రాలు, మానవత, కారుణ్యం ప్రబోధించే ఇతివృత్తాలు ఆలోచనలు రేకెత్తించే దృశ్యకావ్యాలు వీరిని పరవశుణ్ణి చేస్తవి.



"సహస్ర శిరచ్ఛేద అపూర్వచింతామణి"లో దేవిక.

ఏడాది ముందు అడ్వాన్సు బుకింగ్

"టెన్ కమాండ్ మెంట్స్" కంటె "టెన్నింతలు" గొప్పగా వుందని పేరు బడ మెట్రో గోల్డ్విన్ వారి "బెన్ హర్" ఆంగ్లచిత్రం విదేశాలలో ఒక్కొక్క మహానగరంలో ఎన్ని వారాలు ప్రదర్శింపబడుతుందని కాక ఎన్ని నెలలు ఎన్ని సంవత్సరాలు ఆడుతుందీ అని లెక్క కడుతున్నారు లండన్లో ఎంపైర్ థియేటర్లో 1? వారాల నుంచి 'బెనహర్' విజయభేరి మోగిస్తున్నది 1960 వ సంవత్సరాంతం వరకు అడ్వాన్సు బుకింగ్కు థియేటర్ యజమానులు ఏర్పాటుచేశారు

శ్రీ చిత్తజల్లు పుల్లయ్యగారితో కలసి ఈయన ఒకసారి పశ్చిమ బెంగాల్ వెళ్ళారు. ఆ సమయంలోనే సత్యజిత్ రాయ్ "జల్సాఘర్" షూటింగ్, కాబూలీవాలా "కర్త". "ధర్త" శ్రీ తపన్ సిన్హా "క్షుదిత్ పాషాణ్" (రాతిగుండె) షూటింగ్ చూసే అవకాశం ఆయనకు కలిగింది. ఆ అనుభవం ఈయన సినిమా జీవితంలో మార్పు తెచ్చింది.

"సత్యజిత్ రాయ్ తీసిన ఒకొక్క చిత్రం పది పన్నెండుసార్లు చూస్తా" నన్నారు సి. పుల్లయ్య, ప్రసాద్, ఆదుర్తి, జంపనగార్లకు సహాయకునిగా పనిచేసిన శ్రీ లాల్.

"మీ ఓపికకు ఓ ఆస్కార్ యివ్వవచ్చు! కష్టాలు మంచి సులాసాకు సినిమాకు వచ్చే నావికి రయ్ చిత్రాలు రాయిగానే వుంటవేమో" అని ఆయన రియాక్షన్

(తిరువాయి ప్రక్కపేజీలో)

నిత్యకళ్యాణం

(57-వ పేజీ తరువాయి)

కష్టమని ఇటు సినిమా అభిమానులకూ చాటి చెప్పిన రచయితలు వారికి, ముఖ్యంగా శ్రీ పినిశెట్టిని ప్రశంసించవలసి ఉంటుంది.

ఈ చిత్రంలో ప్రత్యేకించి చెప్పదగిన అంశాలు:

కథ: చాలా చిక్కనైనది ఒక్క కథతో అనేక పాత్రలు కలపడం ఒక విశేషత. ఉదాహరణ: చాంది సుంగు సీతా, ప్రకాశం యింటినుంచి రాముడు తెచ్చుకున్న సైకిలు.

సంభాషణలు: కవి చాతుర్యంవల్ల కథ వచ్చే కాలానికి రాబోవు వచ్చే కాలానికీ రెండు మూడు మాటలే లింకులైనవి.

నటన: రంగడు (సనాతనుని అసలు కుమారుడు) పాత్రలో కే ఎంతో సానుభూతి వుండనుకుంటే అంతకు వింతలు సానుభూతి వచ్చేటట్లుగా చలం నటించారు. సి.ఎస్.ఆర్. నిర్వహించిన (సనాతనుని) పాత్రలో రెండు అంశాలు వున్నవి. మొదటిది సనాతన 'ధర్మ' అహంకారం. రెండవది లేక లేక కలిగినబిడ్డపై విశేష ప్రేమ. సి. ఎస్. ఆర్. రెండవ అంశాన్ని మొదటి అంశంకంటె సహజంగా, మిన్నగా ప్రదర్శించారు. ఈమధ్య వచ్చిన చిత్రాలలో గొప్ప నటనకు చెప్పదగిన పాత్రలలో ఇది ఒకటి. సుమ్మడి హేమలత, నల్లరామమూర్తి పూర్తి సంతృప్తి కల్గించారు. తక్కినవారు ఎట్టి అసంతృప్తి కలిగించలేదు.

సన్నివేశాలు: రంగడు రాముని (సనాతనుకుడు తెలియక పెంచిన హరిజనుడు) గ్లాసులో ఎక్కించుకొని లాగడం, కొడుకుని లెంపలపై కాంత (సనాతనుని భార్య) కొట్టడం, చాటుగ అన్నం పెట్టడం, చిట్టచివరి ఘట్టంలో కళ్ళుపోయిన రంగడిని శేషాద్రి (సనాతనుడు) గ్రహించడం ఎన్నటికి మరువలేము. ఆరంభంలో కాంత భర్త యింటినుంచి వెళ్ళిపోవడము, సోమయాజికి (రమణారెడ్డి) సనిశెట్టి ప్రేమకలాపం, సోమయాజి శేషాద్రి యింటినుంచి వెళ్ళిపోయినా (కథకోసం) అతని భార్య (సూర్యకాంతం) శేషాద్రి యింటిలోనే గుంపంలా పాటకుని వుండడం అనాసనికంగా వున్నవి.

నిగిలినవి: ఛాయాగ్రహణ దర్శకుడు శ్రీ ప్రసాద్ తీసిన క్లోజప్‌లు

ఈ చిత్రానికి శ్రీ పెండ్యాల సంగీత దర్శకుడు, శ్రీ ఆరుద్ర పాటలు వ్రాశారు. కూర్పు మార్తాండ్, కళ టి.వి.యస్. కృష్ణ, నృత్య దర్శకుడు వేణుగోపాల్.

నిరాశా నిస్పృహలకు ఆలవాలమైన ప్రస్తుతము నిత్యకళ్యాణం పచ్చతోరణం చెయ్యగలవని ఆపేక్షగల చిత్రాల వంటిదే ★



సాంబవారి 'కాళిదాసు'లో నాగేశ్వరరావు (కాళునిగా)

మధురగాన సుధాలోక ద్వారం నరసింగరావు

ప్రఖ్యాత వాయులీన విద్వాంసులు ఆచార్య ద్వారం నరసింగరావు మొన్న గురువారం పదవ తేదీ విజయనగరంలో కన్నుమూశారు. ఆయన వయస్సు 52.

రాగంలో లాలన, స్వరంలో లహరి, ప్రస్తారంలో సంగతి, గమనంలో వేగం శ్రోతృజన ప్రాణవాయులీనం — గాన సుధా దానం — ఇవే శ్రీ నరసింగరావు గారు ద్వారం నాయుడు గారి తర్వాత విజయనగరం మహారాజా కళాశాలకు ప్రిన్సిపాల్ గా ఉంటున్నారు. 'గాన కళానిధి' అనేబిరుదు ఆయనకు తత్పర్యంగా మిగిలింది.

శ్రీ నరసింగరావుగారు వాయులీనం కోసం పుట్టారో, వాయులీనం మన దేశానికి ఆయన్ను మోసే వచ్చిందో చెప్పగలవాళ్ళు లేకపోయినా ఆయన ఎక్కడుంటే అక్కడే సవికరంజనిపని. ఆయన వాయులీన మంజుల స్వాంతరం గాలే స్వరార్ణవం. ఇక మానసపాత్రులై శ్రోతలు ఈ స్వరార్ణవంలో మునిగి తేలి సుధాలోకద్వారం ప్రవేశించగానే ఆయన ఇంటిపేరు సార్థకమని గ్రహించేవారు!

శ్రోతలనుబట్టి శ్రుతి-శ్రుతినిబట్టిగతి-గతినిబట్టి సంగతి వాటితో స్థాయి, స్థాయిలో హాయి — ఇదే శ్రీ నరసింగ రావు ఇంద్రజాలం. అందుకే సామాన్యముగా మహావిద్వాంసులు అనేకను సప్తస్వరాలు అధిగమించి ఒకటి ఎనిమిదవ స్వరమెటు సృష్టికెళ్ళిన 'ఎనిమిదవ స్వర సింగరావు' అనికూడా ప్రశంసించారు.

అదే స్థాయిలో అలాపనలా గడచిపోయింది రావుగారి జీవితం!

దులంతి వెంకటస్వామి నాయుడుగారికి అన్నకొడుకూ, శిష్యుల్లో చిన్నకొడుకూ అయి ఆంధ్రుల సంగీతం అంతర్జాతీయ హృదయద్వారాల కొనిపోతున్న సమయంలో ఆయన మృతి— హృదయవిదారకమైన అపశ్రుతి—ఇక మిగిలింది ఒక్కటే—మధురస్మృతి.

తారలూ -

(ప్రక్క పేజీ తరువాయి)

కోసం ఒచ్చుకున్నారు 'పథేర్ పాంచాలి" "అపరాజిత", "హామ్‌లెగ్", "దో ఘా జమీన్", "భాభి" వంటి చిత్రాలు పొందిన జనాదరణ గమనించి కూడా.

లాల్ ఉడుకురక్తం పొంగి "మీ వంటి బొంబాయి భక్తులు వుంటే మా వంటి బెంగాల్ భక్తులూ ప్రేక్షకులలో వున్న సంగతి మరువకండి" అని వాడిమాటలు వాడారు.

"అపరాజితలో పాత్రలనేత ఏడ్పించకుండా క్రమంగా వేగించుకు త్రిప్పి మార్గదృశ్యం తీశారు రాయ్" అన్నారు.

"చీసర్ బై ది డజన్" ఆంగ్ల చిత్రంలో పిలలు దిగాలుగా మెట్లపై కూర్చుని తండ్రి మరణించినట్లు సూచించడం ఇంతకంటె గొప్పగా లేదా?" అని ఎదురు ప్రశ్న వేశాను.

రెండూ గొప్పవే. ఆలోచన ప్రేరేపించే

ఘట్టాలంటే ఆంగ్లేయులు బాగా ఇష్టపడుతున్నారు.

అమెరికనుల విశ్వాసాన్ని కృత్రిమంగా నిరూపించే చిత్రాలు కాక అమెరికా మధ్య తరగతి ప్రజల మనస్తత్వం ప్రతిబింబించే ఎలియా కజాన్ చిత్రాలు తనకెంతో ఇష్టమన్నారు.

మానవత నిరూపించిన 'గ్రేప్స్ ఆఫ్ రాత్', "ది మూంటెన్" (ఎడ్వర్డ్ డిమిత్రీ తీసినవి). "ది గ్రేటెస్ట్ షో ఆన్ ఎర్త్" (డిమిలీ) వంటి చిత్రాలు గొప్పవి కావా అంటే తన అభిరుచిబట్టి ఆ చిత్రాలు మెచ్చలేకపోతున్నారు.

శ్రీ లాల్ నవలలు నాటకాలు కూడా రచించారు. హాలీవుడ్ గురించి గంటల కొద్ది కథ చెప్పగలంత సమాచారం ఆయన మెదడులో బంధింపబడి వుంది

జీవితాన్ని జీవితంగా నిరూపించగల చిత్రం తాను నిర్మించే మంచి రోజులు ముందుగా వస్తున్నవని, ముంచుకు వస్తున్నవని భావిస్తున్న నూతనయాత్రపసల ఆశావాది "అపూర్వ చింతామణి" దర్శకులు శ్రీ ఎస్. డి. లాల్.

రామారావు కళ్ళముందు...

ఎంత పని, ఎంత పని....

తాను పట్టిన పుండీకి ముప్పయి కోట్లని నిరూపించగల తెలుగు చిత్ర ప్రముఖులలో అగ్రగణ్యులలోను నందమూరి తారక రామారావు ఒకరు.

గ్లామరు లేకుండా, స్త్రీ పాత్రకు ప్రాధాన్యం లేకుండా ఉత్తమ చిత్రం తీయవచ్చని నిరూపించారు. "తోడు దొంగలు" తీసి తీసినంతటికి 30 కాళ్ళు లెక్క పెట్టుకోండి అంటున్నారు. నటునికి రాముడు, రావణుడు అనే భేదం లేదు. ఏ పాత్ర అయినా మేలుగా, మరింత మేలుగా నటించగలగాలన్నారు. భూకైలాస్‌లో రావణునిగా మేలుగా నటించిన రామారావు "సీతారామ కళ్యాణం"లో మరోక ప్రవృత్తికి ప్రాధాన్యమిస్తూ లంకేశ్వరునిగా మరింత మేలు నటిస్తున్నారు.

సాంకేతిక విలువలకు ప్రాధాన్యమిచ్చే కొద్ది మందిలోనూ రామారావు ఒకరు. "చిలుక్క పకటేచుక్క" సెట్లు తరఅప్పు, ఛాయాగ్రహణం ఎంత గొప్పగా వున్నవి.

మొన్న 'సీతాకళ్యాణం'లో ఒక అద్భుతమైన "షాట్" తీశారు.

ఫ్రేమ్‌లో ముందు, ఒక ప్రక్కగా ప్రొఫైల్‌లో రావణుడు వుంటారు. ఆయన కళ్ళముందే, ఫ్రేమ్‌లో వెనుక ఎడమ ప్రక్కగా రాక్షసులు మునిపుంగవుల యజ్ఞక్రతువులను భగ్నపరచి ఘోరవిధ్వంసం జరుపుతారు. దాదాపు 30 మంది "ఋషిపుంగవులు", "రాక్షసులు" ఆ ఘట్టంలో పాల్గొన్నారు. గదాధారియై, కిరీటధారియై, కన్నులు మిరుమిట్లు గొలిపే వస్త్రాభూషణములు అలంకరించుకొని ఉగ్రుడై వున్న ఆ రావణుని చూస్తే గుండె గుభేలుమనక మానదు. ఈ చిత్రానికి శ్రీ రవి ఛాయాగ్రహణ దర్శకుడు. రాముని పాత్రకు శ్రీ హరనాథ్‌ను బుక్ చేశారు.

"సీతాకళ్యాణం"లో ప్రతి ఫ్రేమూ నేత్రపర్వంగా వుండే రీతిని చిత్రీకరిస్తున్నారు. పైన పేర్కొన్న విధ్వంసకాండ తెరపై అరనిమిషం కూడా వుండదు అయినా దక్కటి కోసం ఎన్నుకొని ఆ అరనిమిషానికి ఎంత శ్రమ, ఎంత కృషి, ఎంత వ్యయం ఎన్ని వివరాలపై ఎంత జాగ్రత్త తీసుకొన్నారో చూస్తే శ్రీ రామారావు దీక్ష అద్భుతమని బుజావు కొక మానదు. రామారావు, వేషంలో రావణుడు కావచ్చు కాని సెట్‌లో ఆయన దశావతారాలెత్తి చిత్రనిర్మాణంలోని ప్రతి ఒక్క నలుసంత లోప "అసురుని" సంహరించి వేస్తారు. నందమూరి నిద్రెస్కిన నటుడే కాదు. ఇద్దరు ఫస్ట్‌క్లాస్ తారకుని చెప్పిచ్చిన తార[illegible] మా.

—బొమ్మకంటి సుబ్బారావు



బి. ఏ. ఎస్. వారి "రాణీరత్నప్రభ"లో రేలంగి, రామారావు.

ఆస్కార్ అవార్డు చిత్రం

1959లో ఉత్తమ నటుడు శ్రీ డేవిడ్ నివెన్ ఆస్కార్ బహుమతిపొందిన చిత్రం "సపరేట్ టేబుల్స్" (Separate Tables) గతవారం మద్రాసులో ప్రదర్శింపబడింది.

స్వభావాలు భిన్నమైనందున విడాకులిచ్చుకొన్న దంపతులు (బర్ట్ లంకాస్టర్, రీటా హేవర్త్), తల్లి నిర్బంధాలవల్ల బి..కాలం వారి వరణం ఆశించుకొన్న వనిత (డెబోరా కెర్), "మేజర్" అని చెప్పుకొంటూ జీవితాన్ని ఎదుర్కొనే ధైర్యం లేక అబద్ధాలు అల్లుకొంటూపోయే కౌమారదశ దాటనున్న వ్యక్తి (డేవిడ్ నివెన్) (ఇంగ్లండు)లో బ్యూరిగార్డ్ హోటలులో బస చేస్తారు. భోజనకాలలో విడివిడి బల్లల ముందు కూర్చొని ఏకాంతంలో క్రుంగిపోతారు. హోటలు యజమానురాలు (హిల్లర్) వీరిని ఏకంచేస్తుంది. డెల్బర్ట్‌మాన్ దర్శకుడు. రాటిగన్ నాటకాలు రెండు కలిపి ఈ చిత్రం తీశారు. కేవలం నాటక ధోరణిలోనే సినిమావుంది! నివెన్ ఆస్కార్ బహుమతిపొందేటంత గొప్పగా నటించలేదు. ఛాయాగ్రహణం అద్భుతంగా వుంది. ★

పెదదారి

(37-వ పేజీ తరువాయి)

ప్రయాణం చేశాడు. వాళ్ళ కర్మరీత్యా చేసు కోవడానికి సిద్ధపడాడు. ఆ ముసలిది అంగు ళ్ల అతన్ని యింటికి రానిచ్చింది. అయినా వీరి సమావేశాలు రహస్యంగా జరుగుతూ ఉండేవి.

ఉన్న డబ్బు అయిపోయి ఊరిమీద బయలుదేరాడు పైగా కాళ్ళరి ఏదో స్కో కాటలు కావాలందికూడాను. ఈ ద్యోగ ప్రయత్నాలు చాలా చేశాడు. కాని ఫలించ లేదు.

ఏం చేయటం? కడుపు అంది చేసున్నా నని; జేబు అంది డబ్బు లేదని; కాళ్ళు నూనల్లు కాదన్నాయి. మిత్రులు మొం కనుపించ కున్నారు. అప్పులు అగుపించనన్నారు.

కాసం కాకతీరి, కడుపుకాక ఎక్కు వైంది.

భగవంతుడు యీ నాటి జానెడు పొట్ట ఎందుకు పెట్టాలి.

"ఏయ్!...కూలీ!"

"సార్!"

* * *

నిద్రపట్టక ఆ పక్క నుంచి ఇటు పొర్లాడు. తగ్గించి ఉంచిన బెడ్ లైట్ క్రింద క్రీనీడలు కదులుతున్నాయి.

ఆ తరువాత ఏదో ఉద్యోగం సంపా దించక పోలేదు.

ఏమయితేనేం? ఇన్ని రోజుల సేవ ఖాళీ పస్తారా! అది కాస్తా తీసి పారవేసే ఉంటాడు. అసలు వద్దనుకుంటూనే యీ ఊళ్ళకు వచ్చాడు. అదే బుద్ధి తక్కువైంది. మళ్ళీ కాలు వెనక్కు లేకపోతున్నాడు. ఈ బంధుత్వాలు ఈ ప్రేమలు, ఈ హింస— తను భరించలేడు.

అవసరించుడు ఈ విధంగా తెల్లవారింది.

కాలాయిచ్చర స్నానానికి బయలు దేరాడు కానీకమున అక్కడే వుంది. తలంటి నీళ్లు పోసుకుందేమో సంకెలజుట్టు వీపంతా అమావాస్య నిశిలా అంతంలేనట్టు అలుముకుంది. వయస్సు వల్ల సంకెలుతీరిన శరీరం పొంకంగా నవనవలాడుతూంది. ఒక్క మాటలో, పండిన బంగినపల్లి మామిడిపండులా ఉంది.

సత్యం అన్నాడు. "నేను స్నానంచేయా లనుకుంటున్నాను..." ఆమె మాట్లాడలేదు. పానీ కదల్లేదు.

"వినపట్టం లేదేమో!..."

"విన పడకేం? శుభ్రంగా వినపిస్తోంది. అనకోవటమేగా—అనుకోండి"

అబ్బ! మహా కోంటెది:—'అమ్మా, నన్ను కొత్త స్నానం చేయనిస్తారా!'

"ఇష్టం, దానికేం. మీరు గోదాలమీదికి పోయినప్పుడు గోజా స్నానం చేసేవారా— అంటే. ఛ్ఛ! చేరారూ! ఏదో!!..."

వెళ్ళిం.

కాని చెప్పుదెబ్బ కొట్టినట్లుగా లేదుమరి!

* * *

"సత్యం! నీకో మాట చెప్పాలనే యీ నిర్జన ప్రదేశానికి తీసుకొచ్చాను. ఒహుశా మనం మాట్లాడుకోవటం యిది ఆఖరు సారి కావచ్చు..." నిర్మలంగా ప్రవహి స్తున్న గోదావరికేసి చూస్తూ తండ్రి పలుకు తున్నాడు. ఇసుకలో పిచ్చిగీతలు గీస్తూ తలవంచుకుని కూర్చున్నాడు కొడుకు. ఇంత వయస్సువాడు కూడా తండ్రిముందు పిల్లి అయ్యాడు. తనకు తెలుసు—తండ్రి ఎంత లోకువయిచ్చినా, స్వాతంత్ర్యమిచ్చినా, ఎంత గంభీరుడో, తెలుసు. తండ్రి అంటే ఉన్న భయం ఇంకా పోలేదు, పోదుకూడా ను. ఒకసారి ఏదో తప్పుచేసినందుకు చండ ప్రచండ మార్తాండుడై, అదర బాదేశాడు. ఇంటికి రానివ్వలేదు. యాడు రోజులు ఊళ్ళో తిరగాల్సివచ్చింది. అమ్మ విపరీతంగా పోరు పెట్టబట్టి కడకు రానిచ్చాడు, తను ఫస్టులో ఇంటరు ప్యాసవుతే, ఊరంతా గొప్పగా చాటించివేశాడు. రెండూ ఆయ నలో విపరీతమే. ఇప్పుడాయన ఏమన్నా తను వినవలసిందే. తప్పిచెప్పే సామర్థ్యం అతనికి లేదు. ఆ విషయం అతనికి తెలుసు. గాలి వెలుతురు రాని ఉక్కపెట్టెలో బంధించినట్టుగా అల్లాడిపోతున్నాడు. ఇలా ఏకాంతంగా తండ్రిముందు ఎదురుగా ఉండాల్సివస్తుందని అతను ఊహించలేదు. ఈ క్షణాలు యుగాలు.

"వెళ్ళిపోతున్నావటగా! మీ అమ్మ చెప్పింది' అన్నాడు తండ్రి. అతను 'అవును' అనలేకపోయాడు. 'కాదు' అనలేకపోయాడు.

"మంచిది వెళ్ళు కాని నువ్వు తిరిగిరా వనుకుంటాను అవునుకదూ?..." తండ్రి సూటిగా కళ్లల్లోకి చూశాడు, తను తల దించాడు.

"అంపరూ నువ్వేమైనావో అని ఆదుర్దా పడ్డారు, చాలామంది నవ్వి దిచ్చిపోయి ఉంటావన్నారు. మేమూ అంతే అనుకు న్నాము. పత్రిక పేపర్లలో 'ఎవరో అనా మకుడైన యువకుని మరణం' అంటూ పడింది. మరో పేపర్లో ఇలాంటిదే ఇంకొకటి పడింది. ఇంకో పడాయి. చాలామంది బాగా చదివేవాళ్ళకు మతిభ్రమణ పెచ్చి, పిచ్చిగా తిరిగి ఎక్కడో తప్పిపోతారన్నారు, కాని అలా కాదు చూడు?..."

బాణాల్లా ఉన్నాయి తండ్రిమాటలు.

"అలా కాని సీకరించి అంతే తెలుసురా! 'పోనీలే, పాపం, తిరిగివచ్చాడు'—అనుకున్నా రంతాను. నీ కాళ్ళరుకుంపరి, నిబొంబాయి ప్రణయవిహారం నాకు మీ అమ్మకు మాత్రమే తెలుసు. నీ ఉత్తరం అందిన తరువాత 'మా వాడు ఉత్తరం వ్రాశాడు. బ్రతికేవున్నాడు. త్వరలో రాబోతున్నాడు' అని మేం ఎక్కడి కీ చెప్పలేదు. ఎందుకూ చెప్పుకోవటం? కాని ఆ విషయం వాళ్లు కొన్నాళ్లకు పసి గట్టవచ్చునుకో. అయినా అంత వ్యవధి, అవ కాశం ఉండదుగా!—"

దూరాన పలుకుతూ ఆ సైకతంలో పకాట మజా చేస్తున్నారు.

అటు మాల విద్యార్థులు పుస్తకాలతో వస్తున్నారు.

పచ్చ, పోయే వాళ్ల నడకలతో నలిగి ఇసుక పరపర మంటూంది.

చిరు కెరటాలను కౌగలించుకుంటున్నాయి, అరుణకిరణాలు.

గడలతో తెడితో దరిజేరుతున్నాయి పడవలు.

వల్లెలు చేపల వలలు లాగుతున్నారు. వేసిన పెద్దవలను దరిచేరుస్తూ అటో నావ, ఇటో నావ సుడి తిరుగుతున్నాయి.

సగంవరకు గోదావరిలో తడికెలా పాతి మధ్య మధ్య బుటలు పెట్టారు. చేపలు యీ తడికెలోంచి దారిలేక పోయి పోయి, బుట్టల్లోంచి పోబోతాయి. కాని యిరుక్కుపోతాయి.

ఎత్తైన రాళ్ళమీద కూర్చుని గాలాలతోను, దారానికి కట్టిన చాలా గాలాల నడిగోదావరిలోకి అల్లంత దూరంగా విసరటంతోను మత్స్యాలను ముత్యాల్లాగా ఏరుతున్నారు.

ఎండిన యిసుకలోని బట్టలు దులుపుకొని చాకళ్లు మూటలు కట్టుకుంటున్నారు.

లాంచీలవద్ద సంభారాల ఎగుమతీ, దిగుమతి కొద.

“పద, వెళ్లరా!” అన్నాడు తండ్రి. ఉలిక్కిపడ్డాడు సత్యం.

“వెళ్ళు. చదువుంది. బలముంది. లెక్కలిప్పించాను. నా కర్తవ్యం నలుగురిలో ‘సెభాష్’ అనేంత దీర్చుకున్నాను. కొన్నాళ్ళు జీవితంలో కొంత నీకు ఖర్చుపెట్టాను. అవునురా, జీవితమే కొంతమరి పైస. పైస దాచి, పస్తులుండి చదివించాను. నేను సంపాదించింది కూడా నన్ను సరిగా తిననివ్వలేదు. బహుశా యిన్ని అప్పులకు లోనయ్యేవాడిని కాదేమో! మీ యమ్మలో ‘నాకు నచ్చింది చేస్తా’ ‘నా యిష్టం’ అన్నావు. అలానే నేను అనుకుంటే యింత వాడవు కావు. అలా అని నిన్ను బానిస సంకెళ్ళలో యిరికించను.

‘ఏమిటీ యీ సంఘం’ మన్నావు. యావనోద్రేకంలో, నీక్కనుపించదు. అక్కర్లేదు. కాని నాక్కావాలి. ఇంకా నాకు కొందరు పిల్ల లున్నారుగా. వాళ్ళకు పెండ్లిండ్లు, పేరంటాలు—నీకూ కావాలి, కాని యిప్పుడు కాదు. నీవు ఆ కోమ్మరు సుందరితో నలుగురు పిల్లల్ని కన్నప్పుడు. ‘పుడతారా’, అనుకోకు. జీవితమంటే పిల్లల్ని కనటమే. ‘ఛీ! వెధవపిల్లలు’—అని ఎవడన్నా అన్నాడో వాడు బుద్ధిలేని వెధవ. వాళ్ళులేని జీవితం పాడి. మన తుణి కోరికల తాత్పర్యం అదే. అసలు భార్యాభర్తల బంధం అదే. స్త్రీ భర్తతో ఎందుకుంటుందో తెలుసా? మాతృత్వం కోరి. ఇంకా అంత మెట్టుకు నువు చేరుకోలేదు. ఇహ ఆపైన ఏం చెప్పినా నీ కర్థంకాదు. కాని అక్కడా సంఘముంది.

“ఒక్కడవేతనే ఆశ్చర్యపోయాం, సమేతంగా రాలేదేమని. దివించమన్నావు కాని, నే నిప్పుడున్న స్థానంలోంచి ఆ పని చేయలేను. సలహామాత్రం యిస్తున్నాను. కొత్త ముందుబడుగులు ఆలోచించుకో! ‘ఆఁ’ అనగానే నమ్మి, తన శరీరాన్ని నీ కర్పితం చేసిన ఆ ఆడది ఎలాంటిదో, ఆమె పూర్వపరాలేమిటో, ఇత్యాదులు కొన్ని ఉంటాయి. అవి విచారించి ఓ నిర్ణయానికి రా. నా సలహా ఏమిటంటే నీకిష్టమయితే, ఓ గుళ్ళో పెళ్లో దండ వేసేయి.”

చాలాసేపు మౌనంగా గడచిపోయింది. నిజంగా సత్యానికి ఆమెని వదయాలేం తెలీవు. తండ్రి వేదాంతం తన కెక్కడా అంతు చిక్కడం లేదు.

“సంఘంలో మార్పు రావటం చాలా అవసరంరా! తొందరగా మారిపోతే చాలా మంచిది. నా ఆడపిల్లలకు తొందరగా పెళ్ళిళ్ళయినా చేయగలుగుతాను. వెధవని యీ కులాల, మతాలవల్ల నలిగిపోతున్నారనుకో. మీలాంటివాళ్ళు సంఘోద్ధరణ చేయటం ఉత్తమమే. నాయకులు నాయకులుగా ఆహ్వానిస్తారు, ఆశీర్వదిస్తారు—కాని గృహస్థులుగా కాదుసుమా. కాని మీలాంటి వాళ్ళు చేసిన మార్పు నాకేమి కనపడలేదు. హేతువాదులై దూరంగా ఉండిపోతున్నారు. ఉపన్యాసాలు దంచేయవచ్చుగాని, నిజానికి ఒరిగిందేమీ కనపట్టంలేదు. ప్రభుత్వమే, ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా, పురాతన రాజుల పరిపాలనలా వర్ణ సముదాయ శక్తి కొలది చేస్తునే ఉంది. సీటపంపిణీనుండి యీ విషయం స్పష్టంగా కనపటంలేదూ? కాగా పోగా జరిగిందేమిటంటే, కులకలహాలు జాగ్రత్తిగా ప్రబలుతున్నాయి.

“ఓ గమ్మత్తు విషయం చెప్పేదా? ఈ హరిజనులలో మాదిగ, మాల రెండు తెగలున్నాయి. వాళ్ళ కుండ వీళ్ళు ముట్టుకుంటే, ఆ కుండ బ్రద్దలు కొడతారు. అంత వ్యత్యాసం వాళ్ళు పాటిస్తారు. ఆనాడు క్రైస్తవమతానికి, యీనాటి వెనుకబడిన జాతుల్లా, ప్రాముఖ్యముండేది. వాళ్ళూ వీళ్ళూ హరీ! అంటూ ప్రాగినా, క్రైస్తవులయినా. ఆ వ్యత్యాసం అలా పాటిస్తూనే, ‘చర్చి’ కూడా వాళ్ళకు వేర్వేరుగా ఉండేది. ఇంకా అంతే.

“కాబట్టి ఎంతో మార్పు రావాలి. ఇది చాలా చాలా అవసరం. అనాదినుండి వేళ్లు పాతుకుపోయింది. చాలా కృషి జరగాలి. గొడ్డలిపెట్టులా, యీ హద్దుల్ని ప్రభుత్వం బ్రద్దలుకొట్టాలి. వ్యక్తిగత కృషి కాదు, మహా విప్లవం రావాలి. బలాత్కారం కావాలి...” ఉద్రేకంతో అతడు గుప్పిటిలోని యిసుకను పిండుతున్నాడు. “సంఘం మారాలిరా! ఆ ప్రగతి నాహ్వానిస్తూ, అలా దీవిస్తున్నాను. కాని అంతవరకు నేనో సంఘజీవిని. సంఘం తప్పనిసరి నాకు. కాబట్టి వెళ్ళు. వెళ్ళుగాని తిరిగిరాకుండా వెళ్ళు. తండ్రిగా, ఓ సంఘ సభ్యుడిగా నిన్నధిక్షేపిస్తున్నాను... శాసిస్తున్నాను. తిరిగి నాయింట్లో నీకాలు పడరాదు. సంఘ దృష్టిలో కుళ్ళిన పండువి.

“వెళ్ళు...యివ్వాళే వెళ్ళు...” ఇసుకలో యిసుకపోసి, క్రిందపడ్డ ఉత్తరీయం చేత్తో పుచ్చుకుని దులిపి మీదవేసుకొని, తలవంచుకుని, తిరిగిచూడకుండా వెళ్ళాడు తండ్రి.

* * *

నిద్రపోక, కథకోసం కలవరించే తమ్ముడికి కథ చెబుతోంది కమల. ఎడముఖం పెడముఖం పెట్టుకొని తల్లి-కొడుకులు అరుగుమీద కూర్చున్నారు. ఏవో పట్టరాని ఆవేదన ఆమె హృదయంలో బడబాగ్నిలా రగులుతున్నట్లు కనుపిస్తున్నది.

కమల కథ:—“సరే, ఆ రాజుగారి పెద్ద కుమారుడు తలిదండ్రుల మాటలు త్రోసి పుచ్చి మళ్ళీ దేశాలమీదికి బయలుదేరబోయాడు.”

“ఎందుకక్కా!...”

“అదా రాజకుమారికే తెలియదు.”

“వెళ్ళాడా, మరి.”

“వెళ్ళబోయాడు, మరి ఆ రాకుమారు డెలాంటివాడురా?”

“చెడ్డవాడు, కదక్కా!...”

“అవునురా. నువ్వే తండ్రివైతే ఏం చేస్తావురా బాబూ!”

“ఏం చేస్తాను అంటే...మరి... తంతాను...”

చప్పున లేచాడు సత్యం:—‘తేల్చుకుంటాను.”

“ఆగు” గద్దించింది తల్లి. “తెల్లవారి వెళ్ళేవాడివి. ఎవరి గురించి నువ్వేమీ తేల్చుకోనక్కరలేదు. అంతా యిలానే చెప్పుకుంటారు. కాని వాళ్ళు ముఖంమీద అనలేరు. ఈ అమ్మాయి కథగా చెబుతోంది. మేం రేపటినుండి వినాలి. భరించుకోవాలి. మాకివి తప్పవాయెరా!...”

“మన గురించి వీళ్ళకెందుకూ—అని.”

“అందరి గురించి అందరికీ కావాలి. కథలెలా పుడతాయి, నవ్వుకోటానికి ఏదో, ఎవరిదో ఉండాలిగా.”


“నన్నంటే నేను పడను తెలుసా?...”

“కాని వాళ్ళూ అంతేనని తెలుసుకో! ఉన్నవారు కాకపోయినా ఉన్నతి కలవారు. కలిమి గలవారు కాకపోయినా చెలిమి కలవారు.”

కమల కథ:—“ఆ అమ్మాయి తండ్రి మంచివాడు. అయితే ఆ అమ్మాయిని ఆ రాకుమారుడేదో అనేశాడు. తండ్రి విన్నాడు. అంతే. చితకా, మతకా...ఏం చెప్పాలి.. కొట్టి.. కొట్టి...”

“హేయ్!!...మంచిపని చేశాడు...”

ఆంధ్రపత్రిక గళ్ళనుడికట్టు 21



ఆ ధా రా లు

అడ్డం

1 కడియం ఒక ఆభరణం
3 కళ్ళల దానికి మాస్తే చెదురపడుతుంది.
5 ఇదికలదన కోపం,కల్ల కొలిం ఒకసారి
6 పితమ్మ గౌర
8. వేసు పెడితే సాహంచేసినట్లే
10. ఇంగ్లీషులో మొదటిది.
11. మాతను పూజించిన పిదప ఇతని పూజ విధాయకం.
13. చిరాన గల బాలిక
15. కష్టాలు పడటాలు.
16 ఇది తప్పితే మాలుకడుచ్చు.
18 వల నిజవా
20 శ్రీ కృష్ణ జన్మస్థానం
22 ఎవరూ పసితనంలో అందంగా ఉంటేది
23 తల్లో పూలు ముడువు అంటే మొదటి రెండక్షరాలు పత్యయాలు వస్తాయి.

నిలువు

1. పిలక చిక్కుపడి పుల్లావు అయింది.
2 పంచమి విధి కలో వగ పడుతుంది.
3 లకంగములో కొత్త తీసుకొండి
4 తామర పువ్వు.
5 ముగుల పెట్టేముందు ముగుదలు చల్లేది.
7. శ్లోకం దూకితే పొరపాట్లు అవుతాయి.
9. కొరియండలా ధ్వనించు నది
10. ఒకోకొక ఫలము చేత.
12. గంటటంతల్లి ఒక్కొ తిరిగివచ్చు.
14 ఇక్కడ తిన్నగా పడుతుంది.
15. పమూహము రాసుకు వేది
17 వికృతమైన రాక్షసి.
18 అంతులేని కాలయముడు
19 తలక్రిందులైన రూపాయి.
21 గదరంగంలో బాలుగోవిందు.

20-వ నుడికట్టుకు జవాబులు

■	1అం	ద	2రు	■	3అ	ర	4క	■
■	ది	■	చి	■	మ్ము	■	స	■
5లో	య	■	■	■	■	■	6టు	7అ
పా	■	8పూ	9చి	■	10పో	రు	■	పా
ము	■	■	రు	■	గా	■	■	ర్థ
11ద్ర	12ని	■	13త	14మా	లం	■	15సా	ము
■	16సి	17ర	■	గా	■	18బా	కో	■
19రు	■	20వి	నా	య	కు	డు	■	21స
22తా	ర	క	■	■	■	23గ	మ్మ	త్తు

పెడదారి

"ఇహ పడుకో..."

"తరువాత ఏం జరిగింది నరే!..."

"తరువాతనా!...తర్వాత...అంత వరకే జరిగింది. తరువాత యింకా జరగాలి. జరిగిం తరువాత చెబుతాలే!......"

* * *

ఆ తరువాత కథ కావాలి కదూ మీకు. ఆపైన కథ కమల చెప్పదు. నేను చెబుతాను:

మర్నాటు పిల్లలకు పాఠాలు చెప్పి, ఆ పంతులుగారు:—"కమలా! త్వరగా అన్నం పెట్టు. బడి టైం అయిపోయింది హెడ్ మాష్టరు మంచివాడు కాడు తెలుసా?..." అన్నాడు.

"ఏది తెలుసుకునేదీ? ఇంతకు మీరు బడి కేనా వెళ్ళేది లేక దేశాల మీదికా?..."

"వాట్ లవ్వా!"

"చూడండి! భగవానుని లీలలు రోజూ వింటూంటాం. కాని వింటున్న కొలది అందంగా ఉంటాయి. నాకు మీరు భగవా—"

"అఁ..."

"అన్నం వదలండి. పిల్లాడు చూస్తున్నాడు"

"ఏంటీ మా సేకే?"

"మీకొంత కొడుతేండి."

అన్నం పెట్టి ఎదురుగా కూర్చున్న భార్యతో అంటున్నాడు: "చూడు. నీ కాలకం అన్నాడు చూచి సంసారం చేస్తావనుకోలేదు"

"ఓహో! ఔరా! ఏమాకథ..."

"ఏడిశావ్!..."

"వినుండి. తెలీకమునుపే తను—మరి నేనే మనుకొని ఉండాలి."

"ఇదిగో. మళ్ళీ ఆమాట అంటే నిజంగా దేశాలమీదికి మళ్ళీ పోతాను తెలుసా?..."

"తెలుసు... తెలుసు...పొండి! మళ్ళీ తిరిగి వస్తారు. మీ దక్కడ కెళతారు నాసామి. మహా అయితే అలా కొండా వెళ్ళి రాగలరు!..."

"కోపం తెప్పించావంటే నిజంగా—"

"ఆగండి. పిల్లాడు వింటున్నాడు..."

"ఏం వింటే?.."

తండ్రి కథలు వింటే, పోలికలు రావచ్చుగా!..."

★

మునగచెట్టు
(27-వ పేజీ తరువాయి)

మునగచెట్టంటే? ఒక్క వేటు. ధైర్యమే ఉండాలి.

పొరుగింట మునగచెట్టు లేదు. రాజయ్య కళ్ళు నలుముకున్నాడు. చూసేను.

మొగట ఆశ్చర్యం. ఆనక పరమానందం కలిగేయి.

"మదవచ్చు మునగచెట్టు కూలిందహోవ్" అంటూ ఇంట్లోకి పరిగెత్తిపోయి గుమ్మంలో జారిపడ్డాడు.

"అయ్యో! నా మగడో" నంటూ భార్య తమ్మ ఇంట్లోనుంచి వస్తూ గుండె బాదు కుంది.

రాజయ్య దెబ్బమాను కాళ్ళు కొలు రుద్దించేదు. "దెబ్బేకిందేమోనే..." అని లేచేడు...మునగచెట్టు పడిపోయిందన్న సంతోషంలో అతగాడి కది అంతగా బాధించలేదు.

అయితే గాలివాన తగ్గి, కొత్త తూరుపు దిక్కున వెలుతురు విరిగేసరికి, కనకమ్మ యింట గాలివాన చెలరేగింది

"నీ పుసుకే నంటే", "నీ పాపిష్టి కళ్ళే...సిక్షేపంలాంటి మునగచెట్టుని పొట్టన పెట్టుకున్నా"యని మెటికలు విరుచుకుని, గుండెలు బాదుకునీ యింటిల్లిపాదీ పోట్లాడుకున్నారు.

ఎన్నాళ్ళు పోట్లాడుకుంటారు?
మునగచెట్టు మరి బ్రతకదు.

తిట్టిపోయా తిట్టిపోయా పిల్లి తీర్చిందన్నట్లు—గాలివాన కథ ముగించింది.

మునగచెట్టు పడిపోయినందుకు, కనకమ్మ సంగతి అటుంచి, రాజయ్య, పార్వతీ వంశకులతో పాటు యింకెవరైనా సంతసించిరా వాళ్లంటే ఆ కన్య కనకమ్మ మాత్రమే! ★

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd, by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street Madras-1 Editor S. Sambhu Prasad


అత్యంత సొగసు
మీరు "'హేజ్‌లైన్' స్నో" వాడుతుంటే అత్యుష్ణ
ప్రాంతపు ఎండ, గాలి లేక వర్షము మీ సొగసును
కళంక పర్చజాలవు. చర్మ సౌందర్యమును
కలిగించుటకు దివ్యమైన "'హేజ్‌లైన్' స్నో"
మీ చర్మమును మృదువుగాను సొగసుగాను వుంచును.
ఇది చోర-నిరోధక ప్యాకింగుతో వచ్చుచున్నది
For the Skin
"HAZELINE" SNOW
"'HAZELINE' SNOW"
"'హేజ్‌లైన్' స్నో"
ట్రేడ్ మార్కు
బరోస్ వెల్కమ్ ఉత్పత్తి

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.

మార్చి 25 వ తేదీ విడుదల



మోడరన్ థియేటర్స్ వారి

సహస్ర శిరచ్ఛేద

అపూర్వచింతామణి

సంగీతం. కె.వి.మహాదేవన్.. *రచన* ఆత్రేయ

దర్శకత్వం. **S.D.లాల్.** *సూపర్‌విజన్.* **T.R.సుందరం**

STUDIO ... PRASADS